

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment - హైదరాబాద్ మంగళవారం - 8-7-1986 - సంపుటం: 73 - సంచిక 95 - పుటలు: 8 - వెల: 70 పైసలు - ★ HYDERABAD EDITION

వెనకబడ్డతరగతుల్లో ముస్లిమ్లు చేర్చండి: కాపు, తెలగ, బలిజ కులాల డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
విజయవాడ, జూలై 7

రాష్ట్రంలోని అయా ప్రాంతాలలో తెలగ, బలిజ, కాపు వర్గాలు ఉపకులాలు కలిగి ఉన్నాయి. ఈ కులాలన్నీ వెనుకబడిన తరగతులుగా ప్రకటించబడితే 120 లక్షల మంది ఉద్యమించగలరని రాష్ట్ర కార్యాచరణ సంఘం ప్రతినిధులు హెచ్చరించింది

ఆంధ్రప్రదేశ్ తెలగ, బలిజ, కాపు కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ మిర్యాల వెంకటరావు సోమవారం ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ అయాప్రాంతాలలో అయాపేర్లతో పిలువబడుతున్న ఈ కులస్థులు సంఖ్య 170 లక్షలవరకూ వున్నదని అన్నారు

తూర్పుగోదావరి, తూర్పుకాపు పేర్లతో పిలువబడుతున్న 50 లక్షలమంది వెనుకబడిన తరగతులుగా పరిగణించబడుతున్నారని మిగిలిన 120 లక్షలమంది కూడా ఆర్థికంగా విద్యావిషయకంగా, రాజకీయంగా వెనుకబడివున్నారని 1961లో శ్రీ పి. అంజయ్య ముఖ్యమంత్రిగా వుండగా గుర్తించి ఈ కులాలను కూడా వెనుకబడినతరగతులుగా ప్రకటించడం జరిగిందని ఆయన అన్నారు

అయితే హైకోర్టు తీర్పు వల్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల శ్రీ పి. అంజయ్య ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆ సదుపాయం లేకుండా చేయబడిందని శ్రీ వెంకటరావు చెప్పాడు

ఈ కులస్థులలో 90 శాతం పరిస్థితి అధ్వాన్నంగా వుందనీ 1982లో విజయవాడలో ఒక బ్రహ్మాండమైన సభ జరిపి ఈ కులస్థులను వెనుకబడిన తరగతులలో చేర్చాలని విలువు యిచ్చామనీ శ్రీ విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఈ విషయమై ఒక మంత్రి వర్గ ఉప సంఘం నియమించబడిందనీ అయితే అంతలో ప్రభుత్వం మారిపోయిందనీ శ్రీ వెంకటరావు వివరించారు.

ఆ తర్వాత శ్రీఎన్ టి రామారావును కలుసుకొని తమడిమాండ్‌ను తెలియచేయగా మురళీధరరావు కమిషన్ నివేదిక చేపట్టినప్పుడు ఈ విషయంలో పరిశీలించ గలమని హామీ యిచ్చారని 88లో సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి ప్రతిభాభారతి ఈ కులాల విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని అసెంబ్లీలో చెప్పారని ఆయన అన్నారు

తర్వాత ముఖ్యమంత్రి అయిన శ్రీ నాదెండ్ల భాస్కర రావు కూడా తమకు హామీయిచ్చారని, శ్రీ రామారావు తిరిగి ముఖ్యమంత్రి అయిన తర్వాత తమ సంఘానికి లేఖ వ్రాసారనీ, ఇంత జరిగిన మీదట యిప్పుడు మురళీధరరావుకమీషన్ నివేదిక ఆమోదించే సందర్భంగా తమ కులాల ప్రస్తావనే లేక పోవటం ఆశ్చర్యంగా వుందనీ "ఇందుకు తమ కులస్థులంతా ఒక్కుమ్మడిగా నిరసన తెలియచేస్తున్నారని ఆయన అన్నారు

ఈ కులాల వారుతమపై ఏళ్ల ఎత్తుగా జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు చేయటానికి సిద్ధంగా వున్నారనీ ఎలాంటి త్యాగాలకైనా వెనుకాడలేరని ఆయన అన్నారు

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా అప్పుడే హైదరాబాద్‌లో ఆందోళన ప్రారంభమైందని, కాపు కులస్థులు తమ భవిష్యత్తు నిర్ణయించుకునే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు

రాష్ట్రంలో అన్నీ కులాల వారిగానే జరుగుతున్నాయనీ, అందువల్ల తమ కులాన్ని కూడ వెనుక బడిన తరగతులలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

అలాకాక ఆర్థికంగా వెనుకబడిన తనాన్ని ప్రాతిపదికగా తీసుకుంటామంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు

విజయవాడలో సత్యనారాయణపురం రైలుస్టేషన్ సమీపాన తెలగ మహాజన సంఘం కొనుగోలు చేసిన స్థలం తమ సంఘానికి తక్షణం అందేట్లు చూడాలని లేకపోతే అందుకుకూడ ఆందోళన చేయవలసి వస్తుందనీ ఆయన హెచ్చరించారు

విజయవాడ సంఘం అధ్యక్షుడు శ్రీ కోట మాల్యాద్రి, ప్రధాన కార్యదర్శి శ్రీ వెలివెల రామప్రసాద్ ఇతర నాయకులు ఈ పత్రికాగోష్ఠికి హాజరైనారు.

బాబు జగ్‌జీవన్‌రాం కుమార్తె శ్రీమతి మీరా కుమార్ (ఎం. పి.)ను ఓదారుస్తున్న రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్

"బాబూజీ అమర్‌రహే"

దాంద్వా, జూలై 7

మాజీ ఉపప్రధాని శ్రీ జగ్‌జీవన్ రామ్ భౌతిక కాయానికి పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో సోమవారం సాయంత్రం ఆయన స్వగ్రామం దాంద్వాలో అంత్యక్రియలు జరిగాయి. కూతురు శ్రీమతి మీరా (యం పి) కుమారుడైన శ్రీ అశోక్ కుమార్ చితికి నిప్పంటించారు

ప్రత్యేక విమాన దళ విమానం ద్వారా పాట్నాకు చేరుకున్న జగ్‌జీవన్ భౌతిక కాయాన్ని ఆయన స్వగ్రామమైన దాంద్వాకు తరలించడానికి 'ఆరా స్టేషన్ వరకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేశారు

ఈ రైలులో శ్రీ రామ్ కుటుంబ సభ్యులతో పాటూ కేంద్ర మంత్రులు శ్రీ పి. వి. నరసింహ రావు శ్రీమతి కృష్ణసాహి, శ్రీ సీతారామ్ కేసరి, శ్రీమతి సర్దోష్ బాజపే మాజీమంత్రి బలిరాం భగత్, ఎ. ఐ. సి సి ప్రధాన కార్యదర్శులు శ్రీ భగవతీఝా ఆజాద్ శ్రీ ఎ కె ఆంటోనీ, అఖిల భారత సేవా దళ చీఫ్ శ్రీ తారిక్ అన్వర్‌లు కూడా ఆ రైలులో వెళ్లారు.

ఆరా నుంచి మూడుకిలోమీటర్ల దూరంలో ఉన్న దాంద్వాకు శ్రీజగ్‌జీవన్ భౌతికకాయాన్ని పూర్తి రేంపుగా తీసుకెళ్ళారు. రోడ్డుకిరువైపుల పూలు తీసిన జనం బరువెక్కిన హృదయాలతో తమ ప్రియతమ నాయకునికి శ్రద్ధాంజలి ఘటించారు

రాష్ట్రపతి, ప్రధాని పుష్ప గుచ్ఛాలను అయన భౌతికకాయంపైఉంచారు బీహార్ రెజిమెంట్‌కుచెందిన 8 మంది మేజర్లు వాహకులుగా వ్యవహరించి శ్రీరామ్‌భౌతిక కాయాన్ని శ్మశానందాకా మోసుకెళ్ళారు

చితికి నిప్పంటించడానికి ముందు సైనిక బ్యాండ్ విషాద సంగీతం అలపిస్తుండగా, జగ్‌జీవన్ గౌరవార్థం సైనికులు తమ తుపాకులను తిరిగి త్రిప్పి అయనకు నివాళులర్పిస్తుండగా గాలిలోకి తుపాకులు పేలాయి. ఆ వెనువెంటనే అయన చితికి నిప్పంటించారు 'బాబూజీ అమర్ రహే' నినాదాలు మిన్నంటుతుండగా అయన అంతిమాల్లో కలిసిపోయారు

తొలుత రాష్ట్రపతి ప్రధానమంత్రి ప్రత్యేక విమానాల్లో విడివిడిగా పాట్నాకు వచ్చారు అక్కడికి చేరిన కొద్ది సేపటికి రాజీవ్ గాంధీ మొదటగా ఒక హెలికాప్టర్‌ద్వారా దాంద్వాకు చేరడంకోగా ఆ తర్వాత రాష్ట్రపతి వచ్చారు

రాష్ట్రపతి, ప్రధానుల్లిద్దరూ సోమవారం సాయంత్రం పాట్నానుంచి తిరిగి ఢిల్లీకి బయల్దేరి వెళ్ళారు

బీహార్ గవర్నర్ శ్రీ వెంకటసుబ్బయ్య ముఖ్యమంత్రి శ్రీ దూబే, ఉపాధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌కూడా అంత్యక్రియల కు హాజరైనారు. అంతకుముందుపాట్నాలోనిపి సి సి కార్యాలయం భవనంలోనుంచిన శ్రీజగ్‌జీవన్ రామ్ భౌతికకాయాన్ని జనం సందర్శించి తమ శ్రద్ధాంజలి ఘటించారు లక్షలో వారామంది రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల

(6 వ పేజీ చూడుడు)

వెనుకబడినవర్గాల నాయకుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు జూలై 7

వెనుకబడిన తరగతుల వారికి 44 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ముఖ్యమంత్రి ప్రకటించడం, వెనుకబడిన తరగతుల్లో విభేదాలు సృష్టించడానికి రాజకీయ దురుద్దేశ్యంతో చేసిన చర్య అని రాష్ట్రంలోని వివిధ వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు ఆరోపించారు

త్రియుతులు కొండా లక్ష్మణ్ బాపూజీ కె వి శేషయ్య, యం. మాణిక్‌రావు, టి బాలగౌడ్ (యం.పి) యస్. సత్యనారాయణ కె లక్ష్మీనారాయణయాదవ్ బి ఎస్ ఎస్ స్వామి ప్రభృతులు నేడు సంయుక్తంగా పత్రికా విలేఖరులు సమావేశంలో మాట్లాడుతూ పై ఆరోపణచేశారు

అయితే రిజర్వేషన్లను పెంచడంపట్ల వారు హర్షం వ్యక్తంచేశారు ముఖ్యమంత్రి శ్రీ రామారావు చేసిన ప్రకటన గందరగోళంగా ఉన్నదనీ ఇంతవరకూ ఉత్తర్వులు జారీ చేయలేదని వారన్నారు.

జూలై 12, 13 తేదీల్లో తిరుపతిలో జరిగే వెనుకబడిన తరగతుల మహాసభకు హాజరు కావద్దని తన మంత్రులను ముఖ్యమంత్రి ఆదేశించారని కూడా వారు ఆరోపించారు

ముఖ్యమంత్రి ప్రకటన వల్ల వెనుకబడిన తరగతుల్లో విభేదాలు ఎలావస్తాయో వివరించగలరా ? అన్నప్రశ్నకు కొండా లక్ష్మణ్ బాపూజీసమాధానమిస్తూ 'వెనుకబడిన తరగతుల నాయకులమ ఈ విషయమై చర్చించకుండా హడావుడిగా ప్రకటించడంలో అర్థమేమిటి ?" అని అన్నారు

తిరుపతిలో జరగనున్న సమావేశానికి తెలుగుదేశం పార్టీతో సహా అన్ని పార్టీల్లోని వెనుకబడిన తరగతుల నాయకులను ఆహ్వానించామని శ్రీ బాబూజీ చెప్పారు మంత్రివర్గసమావేశంజరిగిరెండురోజులైనా అవక ముందే మళ్ళీ అత్యవసరంగా మంత్రి వర్గం సమావేశమై ఆదరాబాదరా ఎందుకు నిర్ణయం ప్రకటించాల్సి వచ్చిందని ఆయన అన్నారు. తిరుపతి సభను దెబ్బతీయడానికి కాకపోతే మరెందుకు అని శ్రీ బాబూజీ ప్రశ్నించారు. పైగా కమీషన్ నివేదికను అంగీకరిస్తున్న విషయం ముందే తెలుగుదేశం కార్యకర్తలకు తెలిసారని కూడా ఆయన అన్నారు.

చెడువుల్లో చేపలుపట్టే హక్కును హరించడం గీతకార్మికులపై ఆగ్రహించే వైఖరికి విరుద్ధంగా తాము రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడతామని వారు చెప్పారు.

విజయవాడ సంఘం అధ్యక్షుడు శ్రీ కోట మాల్యాద్రి, ప్రధాన కార్యదర్శి శ్రీ వెలివెల రామప్రసాద్ ఇతర నాయకులు ఈ పత్రికాగోష్ఠికి హాజరైనారు.

కంప్యూటర్ ఎలక్ట్రానిక్ కోర్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 7:

రాష్ట్రంలోని ప్రయివేటు జూనియర్, డిగ్రీ కళాశాలల్లోనూ, పి జి కేంద్రాల్లోనూ కంప్యూటర్, ఎలక్ట్రానిక్ కోర్సులకు అనుమతిస్తామని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు చెప్పారు,

మైక్రోప్రొసెస్సర్ సాధనాల మొదటి అధ్యయన శిబిరానికి మంత్రి ప్రారంభోత్సవంచేస్తూ పై విషయాన్ని వెల్లడించారు

విశ్వవిద్యాలయాల్లోను, డిగ్రీ కళాశాలల్లోను ఎలక్ట్రానిక్, కంప్యూటర్ కోర్సులను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్లరూపాయలు కేటాయించినట్లు మంత్రిచెప్పారు

ప్రవేటు కళాశాలలు కంప్యూటర్ కోర్సులను ప్రారంభించడానికి ముందుకు వస్తే ప్రభుత్వం అనుమతివివ్వగలదని ఆయన అన్నారు విద్యాసంస్థల్లో అదనపు విద్యావిషయాలను, పద్ధతులను ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రి ఎక్కువ ఆసక్తి కనబడుతున్నారని మంత్రి చెప్పారు, నగరంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో ఏర్పాటయిన ఈ సభలో ఇనిఐఎల్ మేనేజింగ్‌డైరెక్టర్ శ్రీ ప్రభాకర్ ప్రధానోపన్యాసం చేశారు ఇఎస్ సిఐ గౌరవడైరెక్టర్ ప్రొఫెసర్ పి.ఎన్ మూర్తి అధ్యక్షత వహించారు, సభాప్రారంభానికిముందు బాబూజగ్‌జీవన్ రాం మృతికి సంతాపసూచకంగా రెండు నిషామిలు మౌనం పాటించారు

దేశాయ్‌తో బర్నాలా ముఖాముఖి: సహకరించజాలనని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 7:

పంజాబ్‌ను ఎంజాబ్‌కు దత్తం చేస్తున్నదృష్ట్యా హర్యానాకు ఐదలాయింపవలసిన ఎంజాబ్ ప్రాంతాలను నిర్ధారించడానికి కేంద్రప్రభుత్వంచే నియమించబడిన జస్టిస్ డి ఎ దేశాయ్ కమీషన్‌ముందు తనవాదాన్ని వినిపించటానికి ఎంజాబ్ ప్రభుత్వం తన అశక్తత వ్యక్తం చేసింది

ముఖ్యమంత్రి శ్రీ సుర్జిత్ సింగ్ బర్నాలా జస్టిస్ దేశాయ్‌ని స్వయంగా కలుసుకొని ఎంజాబ్ ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియజేశారు

దేశాయ్ కమీషన్ నియామకాన్ని ఎంజాబ్ ప్రభుత్వం ఇదివరకే తిరస్కరించిందనీ అందువల్ల తాముకమీషన్‌తో సహకరించటం సాధ్యంకాదనీ శ్రీ బర్నాలా జస్టిస్ దేశాయ్‌కి తెలియచేశారు

జస్టిస్ దేశాయ్ గత బుధవారంనాడు ఎంజాబ్ హర్యానా ముఖ్యమంత్రులకు తమను సోమవారంనాడు కలుసుకోవలసిందిగా కోరుతూ లేఖలు పంపారు

ఆ లేఖలలో కోరిన మేరకు ఎంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ బర్నాలా, హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ జస్టిస్ దేశాయ్‌ని సోమవారంనాడు విడివిడిగా కలుసుకున్నారు

శ్రీ బన్సీలాల్ ప్రాదేశిక సమస్యపై హర్యానా వాదాన్ని జస్టిస్ దేశాయ్‌కి వివరించారు

వెంకటరామయ్య కమీషన్ నివేదిక ప్రాతిపదికపై ప్రాంతాల బదలాయింపు విషయంలో ఉభయ రాష్ట్రాలూ ఒక రాజకీయ పరిష్కారానికి రాలేక పోవటంతో కేంద్రప్రభుత్వంజస్టిస్ దేశాయ్ కమీషన్‌ను నియమించింది.

వెంకటరామయ్య కమీషన్ సిఫారుసులను హర్యానా ప్రభుత్వం యిదివరకే ఆమోదించింది,

6గురు టెర్రరిస్టుల అరెస్ట్

పాటియాల, జూలై 7:

పాటియాల జిల్లాలోని రెండు ప్రాంతాలలో పోలీసులు ఆదివారం రాత్రి జరిపిన దాడులలో పాకిస్తాన్‌లో శిక్షణపొందిన కాకలు తీరిన ఆరుగురు టెర్రరిస్టులను పట్టుకోవడం జరిగింది,

సీనియర్ పోలీసుసూపరింటెండెంట్ శ్రీగౌర్ ఇక్బాల్‌సింగ్ భుల్లార్ ఈ విషయం పత్రికలవారికి తెలియజేశారు

జేలా గ్రామం సమీపాన జరిపిన ఒక దాడిలో ముగ్గురు టెర్రరిస్టులు అరెస్టు చేయబడ్డారు వారు దొంగిలించిన ఒక కారుస్వాధీనం పట్టుబడింది

వీరి నుంచి ఒక 3 2బోర్ రివాల్వర్, 12 బోర్ పిస్టళ్ళు 16 తూటాలు కూడా స్వాధీనం చేసుకోబడ్డాయి

పట్టుబడిన ముగ్గురిలో ఒకరు గుర్ మోహన్‌సింగ్, ఇతడికి 9హత్య దోపిడీ పనులతో సంబంధం వుంది ఇతడిని పట్టుకున్న వారికి 10వేల బహుమానం యిస్తామని కూడ ప్రకటించారు మూడేళ్ళనుంచియితడికోసంగాలిస్తున్నారు

పట్టుబడిన మిగిలిన యిద్దరూ కూడ వివిధ టెర్రరిస్ట్ చర్యలతో తమకుగల సంబంధాలను అంగీకరించారు

పాకిస్తాన్‌లోని పైసలాబాద్ జైలులో తాము 14 నెలపాటు శిక్షణపొందినట్లు కేవలం 20 రోజుల క్రితమే భారతదేశం తిరిగివచ్చామని వారు పోలీసులు ప్రశ్నించిన మీదట అంగీకరించారు.

ఆత్యాధునిక ఆయుధాల వినియోగం బాంబుల తయారీ, విధ్వంసక చర్యలలో ఆనుసరించదగు పద్ధతులు మున్నగు వానిలో తమకు పాకిస్తాన్‌లో శిక్షణ యివ్వబడిందని వారు వెల్లడించారు.

దళాలా రోడ్డుపై స్కూటర్‌పైవెళ్తున్న ముగ్గురిని సివిల్‌డ్రెస్స్ పోలీసులు అడ్డగించి ప్రశ్నించటానికి పూనుకోగా వారు కాకలు తీరిన టెర్రరిస్టులని తేలిందని శ్రీ భుల్లర్ వెల్లడించారు

గత జూలై ఒకటిన ప్రభుత్వ పారిశ్రామిక కేంద్రం కాషియర్‌ను తాము దోచుకున్నామని వారు అంగీకరించారు, దోచుకున్నమొత్తం రు. 66 800 కాగా పోలీసులు అందులో రు 50 వేలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు

దర్శన్ సింగ్ అనే వ్యక్తి గతవంద త్సరం ప్రభుత్వ పారిశ్రామిక కేంద్రంలో సీనియర్ ఆపరేటర్‌గా చేరి ఆ తరువాత మిగిలిన యిద్దరిని కలుపుకొని ఒక ముఠాను తయారు చేశాడని శ్రీ భుల్లర్ వెల్లడించారు మార్చిలో ఒక రిజైర్డ్ ఇంజనీర్ నుంచి తాము రూ 27 వేలు దోచుకున్నట్లుకూడ ఈ ముఠాఅంగీకరించింది

కార్మిక నాయకులకు లంచం ఇవ్వచూపిన ఇద్దరి అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 7:

హైదరాబాదు సమీపంలో ఒక కర్మాగారంలో కార్మికులు సమ్మె చేయకుండా ఉండేందుకు తెలుగునాడు ట్రేడ్ యూనియన్ నాయకులిద్దరికి ఆ కర్మాగార యాజమాన్యం రు 20వేల లంచం ఇవ్వబోగా, ఆ నాయకులు వారిని పోలీసులకు పట్టించారు

తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు సోమవారం పత్రికల వారితో మాట్లాడుతూ గండిపేట సమీపం లోని స్వీడ్‌గేర్ కంపెనీ కార్మికులు తమ కోర్కెల సాధనకై నాలుగురోజుల క్రితం యజమాన్యానికి ఎమ్మే నోటీసు ఇచ్చినట్లు చెప్పారు

యజమాన్యం ప్రతినిధులు టి ఎన్ టి యు, సి నాయకులు శ్రీయుతులు శ్రీహరి భాస్కర్‌లను హైదరాబాదు రైల్వే స్టేషన్‌కు రమ్మని పిలిచి ప్లాట్‌ఫారంపై ఈ ఉదయం రు 20వేలు లంచం ఇవ్వజూపారని ఆయన తెలిపారు

యాజమాన్యంఉద్దేశ్యాన్ని గ్రహించిన కార్మిక నాయకులు అంతకు ముందే రైల్వే పోలీసులను అప్రమత్తం చేయడంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగి లంచం ఇవ్వజూపిన యాజమాన్యం ప్రతినిధులను అరెస్టుచేసినట్లు శ్రీనాయుడు చెప్పారు.

తెలుగు విద్యార్థి రాజకీయ శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తు ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఈ ఇద్దరు కార్మికనాయకుల నిజాయితీని ప్రశంసించారు

ఏడాదిలో బీబీనగర్-నడికుడి లైను పూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
విజయవాడ జూలై 7:

బీబీనగర్-నడికుడి రైలుమార్గం ఒక ఏడాదిలో పూర్తికాగలదని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఏ కె శ్రీనివాసన్ వెల్లడించారు

ఈమార్గం నిర్మాణంఇప్పటికి మిర్యాలగూడెం వరకు పూర్తికాగా ఈ ఏడాది రు 5కోట్లు కేటాయించారని కృష్ణానదిపై వంతెనతోసహా మొత్తం మార్గం మరో ఏడాదికాలంలో పూర్తవుతుందని ఆయన చెప్పారు

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో ఎ సి స్లీపర్‌కోచ్ త్వరలో ప్రవేశపెడుతున్నామని, దానితో విజయవాడ కోటాకూడ పెరిగగలదని ఆయన చెప్పారు

హైదరాబాదులో సర్క్యులర్ రైలు మార్గం ప్రవేశపెట్టేందుకు సర్వే జరుగుతున్నదని, జగ్గయ్యపేట-మోటుమర్రి రైలు మార్గనిర్మాణం ఈ ఆర్థిక ఎనిమిదేళ్ళలో పూర్తికాగలదని ఆయన అన్నారు

తివారి సవరణ

న్యూఢిల్లీ జూలై 7:

ఇటీవల తాను ఆంధ్రప్రదేశ్ పర్యటనలో చేసిన కొన్ని వ్యాఖ్యలపై అనవసరమైన వివాదం సృష్టించారని ప్రభుత్వ సంస్థల కేంద్రమంత్రి శ్రీ కె కె తివారీ చెప్పారు

ఆంధ్ర ప్రదేశ్‌ని, ఎవరికి తెలియని ప్రాంతమని తాను అనలేదని ఆంధ్రప్రదేశ్‌లో ఎవరికీ తెలియని శ్రీ ఎన్ టి. రామారావు హఠాత్తుగా వచ్చి రాజకీయేతర అంశాలు లేవదీసి అధికారం లాక్కున్నారని మాత్రమే తాను అన్నానని అయన సోమవారం ఇక్కడ జారీచేసిన ఒక ప్రకటనలో వివరించారు

ఆంధ్రప్రదేశ్ అనామక ప్రాంతమని నేను ఎన్నడు అభివర్ణించలేదు స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రప్రదేశ్ ముందువరలో వున్నదని నేను అన్ని సందర్భాలలో చెప్పాను అని శ్రీ తివారి చెప్పారు హైదరాబాదులో తాను అన్న మాటలను ఇలా ఆధే పనిగా వక్రీకరించడం తనకు బాధ కలిగిస్తున్నదని కేంద్ర మంత్రి అన్నారు

6 నెలలు చదువు, 6 నెలలు సమాజ సేవ: విద్యార్థులకు ఎన్. టి. ఆర్. కొత్తపథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 7:

ప్రస్తుతం అమలులోగల బ్రిటిష్‌దానిన విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో విద్యార్థులు భాగస్వాములుకావాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు పిలుపు ఇచ్చారు,

కళాశాలస్థాయిలో ఏడాదికి అరు నెలలే విద్యాబోధన ఉండాలనీ, మిగతా సమయంలో విద్యార్థులు జాతినిర్మాణ కార్యక్రమాలలో భాగస్వాములుగావాలని ఆయన సూచించారు

అంతేగాక కళాశాలస్థాయిలో రోజంతా విద్యాబోధన చేసేబదులు అర్ధరోజు మాత్రమే విద్యాబోధన జరిపి మిగతా సమయంలో విద్యార్థులు కష్టపడి ధనార్జనచేసే విధానం ఉంటే బాగుంటుందని ముఖ్యమంత్రి సూచిస్తు దీనినిగూర్చి ఆలోచించవలసిందిగా విద్యార్థులను కోరారు

గండిపేటలోని తెలుగువిజయ ప్రాంగణంలో తెలుగువిద్యార్థి ఆధ్వర్యంలో నాలుగు రోజులు జరిగే రాజకీయ శిక్షణా శిబిరాన్ని శ్రీ రామారావు సోమవారం ప్రారంభిస్తూ ప్రస్తుతం విద్యా విధానం బానిసలను ఉద్యోగిస్తులను తయారు చేసేదిగా ఉన్నదని అంటూ విద్య విజ్ఞానాత్మకం కావాలనీ, అది విద్యార్థులలో స్వతంత్ర భావన స్వశక్తి కలిగించి తల్లిదండ్రుల అస్తులపై ఆధారపడకుండా ఉండాలన్నదే తమ ఆశయమని అన్నారు

'విద్యార్థులపై ఎన్నో ఆశలు పెట్టుకొన్నాను విద్యార్థులు ఉద్యోగులు కావాలని, తద్వారా బానిసలు కావాలని నేను భావిస్తే కోరుకోను నా తమ్ముళ్లు ఉద్యోగం కోసమే తదవాలని నేను కోరుకోను పనికిరాని విద్యను ఏవిధంగా అరికట్టాలి సమాజాభివృద్ధికి పనికివచ్చే జాతీయ విద్యావిధానాన్ని గూర్చి మీరు ఆలోచించాలి విద్య విజ్ఞానాత్మకం కావాలి, రాష్ట్ర భవిష్యత్‌ను తీర్చి దిద్దబోయేవాడు విజ్ఞానంతో దీప కళికను వెలిగించి అంధకారంలో ఉన్న సమాజానికి దారి చూపవలసిన వాడు మీరు' అని శ్రీ రామారావు విద్యార్థుల నుద్దేశించి అన్నారు,

గతంలో విద్యార్థులు సమ్మెలు చేస్తే ఇప్పుడు ఉపాధ్యాయులు సమ్మెలు చేస్తున్నారని ముఖ్యమంత్రి పేర్కొంటూ, పవిత్రదేవాలయాలైన విద్యా సంస్థలలో ఇలాంటి అశాంతి వాతావరణం రావడానికి కారణం విద్యార్థులే చెప్పాలని అయన అన్నారు ఉపాధ్యాయుల సమ్మెల గూర్చి వ్యాఖ్యానించి తన స్థాయిని దిగజార్చుకోనని ఆయన అన్నారు,

విద్యార్థులు విజ్ఞానవంతులై దేశసేవ చేసే ఆదర్శవంతమైన పౌరులుగా రూపొందాలనీ, వారు ఉద్యోగాలను ఆశించకుండా స్వేచ్ఛగా స్వశక్తిపై జీవించాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు,

గతంలో రాజకీయ పార్టీలు సమాజాన్ని విస్మరించి, స్వార్థం దగాకోరు

(6వ పేజీ చూడుడు)

నువు పార్టీ కార్యకర్తవా ? లేక కర్రకర్తవా ?

తెనాలియాత్రికులు 14 మంది మృతి

ఇండోర్, జూలై 7:

ఇక్కడికు 55 కి మీ దూరంలో ఒక బూరిస్టు బస్సు తల్లక్రిందులై 14 మంది మరణించారు 44 మంది గాయపడ్డారు వారిలో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు.

వీరు జూన్ 1వ తేదీన తెనాలి నుండి బయలుదేరారు పూరి, గయ, కలకత్తా, నేపాల్ కాఠ్మండీ అగ్రాలు సందర్శించి బొంబాయి వెడుతూండగా యీ దుర్ఘటన జరిగింది

ఈ యాత్రికులలో నరసారావుపేట, గుంటూరు, బందరువారుకూడా వున్నారు.

మృతులు పేర్లు: శ్రీమతి విజయలక్ష్మి (శ్రీ కృష్ణమూర్తి భార్య-నరసారావుపేట) శ్రీమతి సుజాత (శ్రీ ఎం ఎల్ నారాయణ భార్య-తెనాలి) శ్రీ ఎం యల్ నారాయణ (తెనాలి). శ్రీమతి వీరలక్ష్మి (శ్రీ కిషన్‌రావు భార్య-నరసారావుపేట) శ్రీమతి అన్నపూర్ణ (శ్రీ హనుమంతరావు భార్య-నరసరావుపేట) శ్రీమతి రామమ్మ -నరసారావుపేట) శ్రీ సుబ్బారావు (శ్రీ కాటమ్మ కుమారుడు - తెనాలి) శ్రీమతి పుణ్యవతి (శ్రీ రంగారావు భార్య-మున్నవల్లి) శ్రీమతి కాశ్వరమ్మ (శ్రీ వెంకటేశ్వరరావు భార్య-బందరు) శ్రీమతి కోటమ్మ (శ్రీ కోటేశ్వరరావు భార్య-నరసారావుపేట) శ్రీమతి పుష్పవతి (శ్రీ నిష్పయ్య భార్య-తెనాలి) శ్రీమతి కృష్ణ (భర్త పేరు తెలియదు 25 సంవత్సరాలు, గుంటూరు) శ్రీమతి ప్రేమ (శ్రీరామభార్య-బందరు)

ఎమర్జెన్సీ స్థలాన్ని ఇండోర్ కలెక్టర్ ఎస్ పి సందర్శించారు గాయపడిన వారికి స్థానిక సంస్థలు సహాయం అందిస్తున్నాయి తీవ్రంగా గాయపడిన వారిని మేహాస్పిటల్‌లో చేర్చారు స్వల్పంగా గాయపడిన వారిని ఇండోర్ బొంబాయి జాతీయ రహదారిలోని మన్సూర్ అనే ఎత్తులో చేర్చారు.

జపాన్ ఎన్నికలలో ప్రతిపక్షాల చిత్తు

టోక్యో, జూలై 7:

జపాన్ పార్లమెంటు 'డైట్' ఉభయ సభల ఎన్నికలలో అధికారంలోని లిబరల్ డెమొక్రటిక్ పార్టీ ప్రతిపక్షాలను చిత్తుచేయటమే కాక యుద్ధానంతర చరిత్రలోనే ఘన విజయానికి ఉరకలు వేస్తోంది

దిగువ సభలో 512 స్థానాలలో ప్రకటించిన 494 స్థానాలకు ఎల్ డి పి. 294 స్థానాలు పొందింది, 300లకు పైగా స్థానాలు పొందటానికి సిద్ధంగా వుంది. ఎనుబులైన కేబినెట్ మంత్రులందరూ తిరిగి ఎన్నికయ్యారు

ఈ విజయంవల్ల శ్రీ నకసోనే అక్టోబర్ వరకూ అధికారంలో కొనసాగవచ్చు. లేదా మరోకసారి పూర్తి పదవీకాలాన్ని పొందవచ్చునని పరిశీలకులభావనం.

భూసేకరణ ప్రకటన

Rc.H 1-2876/86, తేది 19-6-86

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో విర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, చేజర్ల మండలం, వావిలేరు గ్రామంలోవున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి యింటి విశేషనముల నిమిత్తం అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరువారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38 వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894. భూసేకరణ చట్టంలోని 4 వ విభాగపు (1) వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు యివ్వడమైనది నెల్లూరు జిల్లా కలెక్టరు వారు చట్టంలోని 4 వ విభాగపు (2) వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు చేజర్ల మండల రెవిన్యూ అధికారికి, ఆయన నిమ్నందికి, పనివారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు

ఆ చట్టంలోని 3 వ విభాగపు (సి) ఉప విభాగం క్రింద నెల్లూరు జిల్లా కలెక్టరువారు చేజర్ల మండల రెవిన్యూ అధికారిని ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17 వ విభాగపు (4) వ ఉప విభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే తగ్య తీసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించవారని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా నెల్లూరు మండలము: చేజర్ల గ్రామము: వావిలేరు

సర్వే నెం	భూమియొక్క వివరము	అనుభవదారులు	భూమి విస్తీర్ణం ఎ. సెంట్లు	సాగుభూమి లేక బీడు
396	మెట్ట	చల్లా సుబ్బయ్య	0-77	సాగుభూమి
		చల్లా లక్ష్మీదేవమ్మ	0-77	,,
		మదమంచి వెంకటయ్య	0-09	,,
		మదమంచి రమణయ్య	0-10	,,
		మదమంచి వెంకటయ్య	0-09	,,
		మదమంచి నాగయ్య	0-10	,,
			1-92	

[సం] జస్వంత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నమూనా - 2 ఏ

జిల్లా కలెక్టర్ నిజామాబాదు ప్రొసీడింగ్స్

నెం 41/884/86 తేది 18-6-86

ఈ క్రింది షెడ్యూలులో విర్దిష్టపరిచిన నిజామాబాదు జిల్లా, కామారెడ్డి మండలము, కామారెడ్డి గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము హౌసింగ్ బోర్డు కామారెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 1923 లో 38 వ చట్టము ద్వారా సవరించిన విధముగా ఉండే 1894 భూ సేకరణ చట్టములోని 4 వ విభాగపు (1) వ ఉప విభాగములోని నిబంధనల మేరకు ఆ విషయము గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుక నిమిత్తము ఇందుమూలముగా నోటీసు జారీచేయడమయినది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టం లోని 4 వ విభాగపు (2) వ ఉప విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను వినియోగించేందుకు కామారెడ్డి గారికి ఆయన నిమ్నందికి, పనివారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా పేరు: నిజామాబాదు మండలంపేరు: కామారెడ్డి గ్రామంపేరు: కామారెడ్డి

భూమి దానం	సర్వే నెం.	రకం	పనికిరానిది పనికివచ్చేది	భూమిఆక్రమ దారుని పేరు
బహిరంగ	693	10-15	పనికి వచ్చేది	బాబాఅజహర్ అలి తండ్రియూసుఫ్అలీ
	697	8-11		పట్టాదారు బాబా అజహర్అలి తండ్రియూసుఫ్అలీ వి. జనార్దన్‌రావు తండ్రి వెంకన్న ఆక్రమణదారు: 1 ఎషీరొద్దీన్ 2 బాబఅజహర్అలీ 3 జనార్దన్‌రావు తండ్రి వెంకన్న
	694	4-07		బాబాఅజహర్ అలీ తండ్రియూసుఫు అలీ 2 లాలిశెట్టి రాములు తండ్రి అంతయ్య 3 మామిండ్ల హన్మయ్య తండ్రి పెద్ద రాజయ్య 4 మర్కిం నారాయణ తండ్రి రాజవీరయ్య 5 మామిండ్ల రామాంజయ్య తండ్రి నాగయ్య 6 మొగిలిపల్లి శంకరయ్య తండ్రి భూమయ్య 7. మామిండ్ల నడిపి అంజయ్య తండ్రి అంజయ్య
	695	4-31		1 మర్కినారాయణ తండ్రిరాజావీరయ్య 2 గజాబాద్ ప్రకాశ తండ్రి వీరయ్య 3 గరివల్లిశేజేస్కుడ్ తండ్రి శంకరయ్య 4 బాబాయాసీన్ అలీ తండ్రియూసుఫు అలీ 5. గరివల్లి అలయ్య తండ్రి రామకిష్టయ్య 6 కొక్కొండ బాల్ రాజన్న తాజె రాములు 7 కొక్కొండ భరతమ్మ తాజె సిద్దిరాములు 8 కొక్కొండ స్వరూపరాణి తాజె భూమ్‌రావు 9 కొక్కొండ రవీందర్ తండ్రి సిద్దిరాములు 10. మెసకాలి బాల్‌రాజన్న తాజె శివరాము
	27-24			

(సం) జిల్లా కలెక్టరు
నిజామాబాదు

తెలుగు పరిహారం CIPR No. 2517/Ad 1/C2/86

మహిళలకు పారిశ్రామిక వాడగా కూకట్‌పల్లి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 7

ఇష్టమొచ్చిన పారిశ్రామిక సంస్థలను మహిళలే ఏర్పాటు చేసికోవటానికి వీలుగా కూకట్‌పల్లిని ఒక పారిశ్రామిక వాడగా రూపొందించటానికి కేంద్రం ఒక ఎత్తకాన్ని రూపొందించింది

ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ టెక్నికల్ కన్సల్టెన్సీ ఆర్గనైజేషన్ ("ఎపిక్కో") ఐ డి బి ఐ, మరియు ఎ పి ఐ డి సి ల సహకారం తీసికొని త్వరలోనే 27గురు మహిళలకు ఆదివారాలపాటు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది

"ఎపిక్కో" చైర్మన్ శ్రీ కె వి కె రాజు, మేనేజింగ్ డైరెక్టర్ (శ్రీ మల్లికార్జునరావు ఎత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పై విషయాన్ని తెలిపారు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలలో కొందరు పరిశ్రమలు స్థాపించటానికి ముందుకొచ్చే సూచనలున్నాయని కూడా వారు తెలిపారు ఈ పారిశ్రామిక వాడలో కెమికల్ మరియు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలతో బాటు మరి ఇరవైరెండు రకాల యూనిట్లు నెలకొల్పేందుకు అవకాశముందని వారు చెప్పారు

వార్తాపత్రికల ఉద్యోగుల సమస్యలపై త్రైపాక్షిక సంఘం

హైదరాబాద్, జూలై 7:

వార్తాపత్రికలలో పనిచేసే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి త్రైపాక్షిక సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఈసంఘానికి చైర్మన్‌గా లేబర్ కమీషనరు, కార్యదర్శి నిర్వాహకునిగా అకౌంట్ లేబర్ కమీషనరు వుంటారు

ఈ సంఘంలో పత్రికాసంస్థల ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సభ్యులుగా వుంటారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

5-ఎ నమూనా

Govt Memo No. 954/P2/86T R&B(Ports)

డిపార్టుమెంటు తేది, 6-5-86

ఈ క్రింది షెడ్యూలులో విర్దిష్టపరిచిన సుమారు 1-08 ఎకరాలు విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పోస్టల్ మరియు టెలిగ్రాఫ్ స్టాఫ్ క్వార్టర్స్ మరియు కార్యాలయపు భవనము నిర్మాణముకొరకై అవసరమైనదని భూసేకరణ చట్టములోని సె. 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు రాజస్వమండలాధికారి కామారెడ్డిగారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీచేయవలసిందిగా ఆదేశింపడమయిందని ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు ఆ చట్టంలోని 6 విభాగం క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు ఆ చట్టంలోని 17వ విభాగపు (1)(2)వ ఉప విభాగం క్రింద ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఆ చట్టంలోని 9వ విభాగపు (1)వ ఉప విభాగంలో తెలియ చేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు మగిసిన మీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును రాజస్వమండలాధికారి కామారెడ్డి గారి కార్యాలయములో ఉంచడమయినది. దానిని కార్యాలయ పని వేళలో ఏ సమయంలో నైనా తనిఖీ చేసుకోవచ్చు

షెడ్యూలు

జిల్లా: నిజామాబాదు మండలము: కామారెడ్డి గ్రామము: కామారెడ్డి

భూమి విదానము	సర్వే నెం	రకం	పనికిరానిది/ పనికివచ్చేది	భూమి ఆక్రమదారుని పేరు
కుమ్మి	815/3	1-08	పనికివచ్చేది	1 మందగొల బద్దె బాలయ్య 2 ,, బద్దె నాగయ్య 3 ,, బద్దె సర్వయ్య 4 ,, బద్దె రాజయ్య 5. ,, బద్దె రాములు 6. ,, బద్దె అంజయ్య 7. ,, బద్దె శంకరయ్య

(సం) కె. సుబ్బారావు
అసిస్టెంటు సెక్రటరి టూ గవర్నమెంటు

తెలుగు పరిహారం CIPR No. 2145/Adv11/C2/86

Rc No. S4/174/86 తేది: 21-6-86

భూసేకరణల చట్టంలోని సెక్షన్ 6 ముసాయిదా డిక్లరేషన్

భూసేకరణల చట్టము సెక్షను 6 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విధంగా తెలియజేస్తున్న దిగువ చెప్పబడిన కంచి సముద్రము గ్రామములోని 1.20 ఎకరములు గల భూమి ప్రజోపయోగ కార్యాలకు అనగా బయ్యన్నపల్లి గ్రామంలో బుండ్లులేని పేదలకు ఇంటిస్థలములు మంజూరు చేయుటకు అవసరమైన భూములుగా భున్నవి మరియు అది చట్టము సెక్షను 3.7 ల క్రింద మండల రెవెన్యూ అధికారి లేపాక్షిగారిని భూసేకరణ అధికారిగానియామకం జరిగింది ఆయన పదచు చట్టముక్రింద కలెక్టరువిధులను నిర్వహిస్తూ అదేచట్టము సెక్షను 17 లోని ఉప సెక్షను 1 క్రింద పదచు భూమి సేకరణకు అధికారము కలిగివలసి పదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌చే ఆదేశజరిగినాడు మరియు చట్టములోని సెక్షను (9) 1 వ ప్రకారము ఈ నోటీసు ప్రకటించబడిన 15 రోజుల తదుపాత పదచు భూమిని స్వాధీనపరచుటకు వలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఆదేశిస్తున్నారు పదచు భూమికి సంబంధించిన ప్లాను మండల రెవెన్యూ అధికారి, లేపాక్షి కార్యాలయములోవున్నది. ఆఫీసువేళలలో ఎప్పుడైనా పరిశీలించుకొన వచ్చును.

షెడ్యూలు

జిల్లా: అనంతపురం గ్రామము: కంచి సముద్రము మండలం: లేపాక్షి

భూసేకరణ నల్లపుభూమి లేక మెట్ట భూమి ఇనాములేక పోరాంబోకు సీరియల్ నెం. లేక సర్వేనెం.	పట్టా నెంబరు పట్టాదారుని పేరు	భూక్తదారుని పేరు	సేకరించ వలసిన స్థలము మహబూబుగా	సాగుభూమి లేక బంజరు
సర్వాధికారి ఖుష్కి	111-4ఎ	బి రామిరెడ్డి తండ్రి బి అదినారాయణరెడ్డి	0-67	సాగు భూమి
	111-5ఎ	గోపాలప్పగారి గంగప్ప తండ్రి	0-34	,,
	112-4ఎ	గంగప్ప	0-19	,,
			1-20	

(సం) ఐ. పి. సుబ్బారావు,
జిల్లా కలెక్టరు

'పచ్చతోరణం' ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూలై 7:

రాష్ట్ర గవర్నర్ కుముద్‌బెన్‌జోషి రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం అవరణలో ఒక మొక్కను నాటడం ద్వారా విశ్వవిద్యాలయం చేపట్టిన "పచ్చతోరణం" పథకాన్ని ప్రారంభించారు,

గవర్నర్ పరివారానికు ఉపకరించే ఉపవనాన్ని, పండ్లతోటను విద్యార్థుల మొక్కల విభాగాన్ని కూడా ప్రారంభించారు.

వైస్ చాన్సిలర్ డాక్టర్ ఓ. అప్పారావు అధికారులు సిబ్బంది విద్యార్థులు కలిపికట్టుగా విశ్వవిద్యాలయం అవరణలో రెండువేలకు పైగా మొక్కలు నాటారు

గోవాలో అధికార భాషగా కొంకణి

పానాజి, జూలై 7.

గోవా, దయ్యా డామన్ లకు కొంకణిని అధికార భాషగా ప్రకటించబోతున్నారు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ రాణే కొద్ది రోజులక్రితం ఢిల్లీ వెళ్ళి ఇందుకు కాంగ్రెస్ (ఐ) కేంద్ర నాయకుల అమోదం పొంది వచ్చారు కొంకణికి దేవనాగరి లిపిని వినియోగిస్తారు

అయితే రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో వున్న మరాఠీ గుజరాతీ భాషా ప్రజల కోసం అయా ప్రాంతాలలో ఈ రెండు భాషలను కూడా పాలనా వ్యవస్థలో వాడతారు

షెడ్యూల్ కులాల జాబితాలో నాయీ బ్రాహ్మణుల చేర్పాలని విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 7

నాయిబ్రాహ్మణ కులస్థులను షెడ్యూలు జాబితాలో చేర్చాలని రాష్ట్ర నాయిబ్రాహ్మణ సభ ఉపాధ్యక్షులు శ్రీ కంది సూర్యనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రాష్ట్రంలో మొత్తం 80 లక్షల మంది నాయిబ్రాహ్మణ కులస్థులు ఉన్నారని వీరికి గ్రామాలలో ఇప్పటికి తగినంత గౌరవం లభించటం లేదని రజకులను షెడ్యూలు జాబితాలో చేర్పించిన ప్రభుత్వం నాయిబ్రాహ్మణులను చేర్చకపోవడం విచారకరమని ఆయన అన్నారు దేవాలయంలోని మంగళ వాయిద్య కళాకారులుగా నాయిబ్రాహ్మణ కులస్థులను నియమించాలని గ్రామీణ ప్రాంతాలలో నివసించే నాయిబ్రాహ్మణులకు ఇండ్ల స్థలాలు, బ్యాంకు ద్వారా రుణాలు అందజేయాలని, వారి పిల్లలకు విద్య, హాస్టలు వసతి సౌకర్యం కల్పించటంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు పట్టణ ప్రాంతాలలో క్షౌరశాలలు పెట్టుకునేందుకు ప్రభుత్వపరంగా ఎటువంటి అడ్డంకులు లేకుండా క్షౌరశాలలు దుకాణాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని, ఇటీవల కొన్ని సినిమాలలో నాయిబ్రాహ్మణులను అవమానించే విధంగా చిత్రీకరించడం, అవమానించటంపట్ల శ్రీ సూర్యనారాయణ నిరసన వ్యక్తం చేశారు, తరతరాలనుండి నాయిబ్రాహ్మణ కులస్థుల్లో వైద్యవృత్తి అనాదిగా చేస్తున్నారని, వీరు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవచేయటంలో పేరుపొందారని, వీరికి వైద్యం చేసుకునేటందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని అయన కోరారు పెనుకబడిన వర్గాలకై రిజర్వేషన్‌లు అమలుజరిపే ముఖ్యధర్ కమిషన్ వెంటనే అమలు జరిపి, హరిజనులకు గిరిజనులకు సైతం ఉరికర్మ నిర్వహించేది నాయిబ్రాహ్మణ కులస్థులే కనుక వారిని షెడ్యూలు జాబితాలో చేర్చవలసిన అవసరం ఎంతైన ఉన్నదని శ్రీ సూర్యనారాయణ ప్రభుత్వాన్ని అర్థించారు (కం)

టి. టి. సి సప్లిమెంటరీ

హైదరాబాద్, జూలై 7,

టి టి సి సప్లిమెంటరీ ఎగ్జామ్‌లు వచ్చే సెప్టెంబరు చివరివారంలో జరుగుతాయి. గత ఏడాది ఈ ఎగ్జామ్‌లలో ఉత్తీర్ణులు కాని వారు ఈ ఎగ్జామ్‌కు అర్హులు. టి టి సి ప్రవేశ ఎగ్జామ్‌లు కూడా అప్పుడే జరుగుతాయి దరఖాస్తులు ఈనెల 15లోగా చేరాలి ఆ తరవాత ఎంపికైతే రు 5 అపరాధ రుసుంతో 22వ తేదీ వరకు తీసుకోవచ్చు

ఉత్తీర్ణులు కాని వారి దరఖాస్తులు మార్కులు మెమోతో జత పరచవలసి వివరాలకు అయా కళాశాలల ప్రిన్సిపాలులను సంప్రదించవచ్చు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారం-5ఎ

Govt. Memo No 2161 LAR-1/85

తేది 25-2-86

ఈ క్రింది షెడ్యూలులో విర్దిష్టపరచిన సుమారు 4-09 ఎకరాల విస్తీర్ణం గల భూమి ప్రజాహితకార్యాలకు అంటే ZL of 7L of DBM16 KM 0 00 నుండి 1.050 నిమిత్తం అవసరమై ఉందని భూసేకరణ చట్టంలోని సె 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక ఉపకలెక్టరు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, భూసేకరణ విభాగం హుజూరాబాదును నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీచేయవలసిందిగా ఆదేశింపబడినదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు ఆ చట్టంలోని 6 వవిభాగం క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు (1) (2) వ ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 9 వ విభాగపు (1)వ ఉపవిభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేదీనుండి 15 రోజులు మగిసిన తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును ప్రత్యేక ఉపకలెక్టరు భూసేకరణ విభాగము, హుజూరాబాదు కార్యాలయములో ఉంచడమైనది దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా: కరీంనగర్ మండలము: జమ్మికుంట గ్రామము: కాచపల్లి

భూమి యొక్క వివరము మాగాణి/ మెట్ట తరి, కుమ్మి	సర్వే నెంబరు	పట్టాదారు/అనుభవదారు	విస్తీర్ణం	సాగుభూమి లేక/బంజరు భూమా
1	2	3	4	5
కుమ్మి	219	1 శ్రీరాంరెడ్డి	0.24	సాగుభూమి
పట్టా కుమ్మి	220	1 తిరుపతిరెడ్డి, గంజిలక్ష్మారెడ్డి వి. గోపాల్, అయిన శంకరయ్య, గింది రామస్వామి, వ చంద్రారెడ్డి	0-18	సాగు భూమి
,, ,,	217	1 పెద్ది నర్సింహారెడ్డి చిన్న నర్సింహారెడ్డి 1. చంద్రారెడ్డి బొద్దికిన్న చేరాలు, 1. చిన్ననర్సింహారెడ్డి 1 నారాయణరెడ్డి, 1 మహేందర్‌రెడ్డి మొతులపత్తయ్య, మర్రిపల్లిపోచయ్య మంగల పోచయ్య మంగలరామయ్య ధ్యాపాల లక్ష్మయ్య, మంటమల్లయ్య	0-11	
,, ,,	278	1 తిరుపతిరెడ్డి, బార్ల లింగయ్య కర్రెసాయిలు, S/o బార్లకొమరయ్య రామయ్య, ఒదేలు, గట్టయ్య ఉమ్మనేనిగోపాలు, ముత్తంబంద్రయ్య వ సింగయ్య ముత్తం దుర్గయ్య వ. రాజమల్లు, డి. గురులింగు, వ. చిన్నసామ్మయ్య, వెంకటకొమరయ్య, వ వీరం. మామిడి గట్టయ్య, మామిడి స్వామి	0-27	,,
,, ,,	276	మాదరుల ఒదేలు కొమరయ్య గంజి గోపాల్, లింగయ్య, కమలమ్మ భర్త లింగయ్య, రాయమమ్మయ్య, వ రాయలింగు, వీరమల్లు, రామస్వామి, అరెల్ల నల్లరామయ్య అయిలయ్య	0-33	,,
,, ,,	269	బార్లకొమరయ్య ఎక్కఅశయ్య, అరెల్ల రాంచంద్రం, కంచెర్ల చేరాలు, వ ఆగయ్య, కంచర్ల లింగయ్య ఎక్క రాజయ్య	0-04	,,
,, ,,	270	మేరులరాజయ్య, చెర్నకొమురయ్య, లింగయ్య, పోచమ్మ, భర్త రామయ్య మారెల్ల మల్లయ్య, వ కొమరయ్య, గట్టయ్య, బాలమల్లిపోచాలు, వ చంద్రు కంచెర్ల మల్లయ్య, ఒదేలు, అరెల్ల రాయమల్లు, వ; మల్లయ్య, బార్ల చిన్నరాజయ్య, తాల్లపల్లి రాయమల్లు వ చంద్రయ్య	0-24	,,
,, ,,	296	మోతురి బాలకొమరయ్య, రాజేశం వ మల్లయ్య, చిన్నరాజయ్య, మద్దయ్య, శంకరి అరెల్లకనకయ్య అరెల్ల మైసరాములు రాజయ్య, లింగయ్య	0-11	,,
,, ,,	216	1 పెద్దనర్సింహారెడ్డి, నారాయణరెడ్డి 1. చిన్ననర్సింహారెడ్డి జగన్నాథరెడ్డి, వెంకట్‌రెడ్డి, వ నర్సింహారెడ్డి 1 పుల్లారెడ్డి, వ. నారాయణరెడ్డి. 1, రఘోత్తమరెడ్డి, మర్రిపల్లిపోచయ్య, చీరగుంట బాలయ్య మంచి వీరం. మేతుల పర్వయ్య, ఉమ్మనేనిమల్లయ్య వ కొమరయ్య, ఉమ్మనేని గోపాల్	0-13	,,
,, ,,	297	తమకురాజయ్య, రాజిరెడ్డి, రాజయ్య, మల్లయ్య, కలారిరామయ్య శ్రీనివాస్‌రెడ్డి, బమకుల చంద్రయ్య 1 సంజీవరెడ్డి, వ. మల్లారెడ్డి, 1. అనంతరెడ్డి, వ రాజిరెడ్డి	0-07	,,
		మొత్తము	4-09 ఎకరాలు	

స్పెషల్ డిప్యూటి కలెక్టరు
యల్ ఎ యూనిట్ హుజూరాబాదు

తెలుగు పరిహారం CIPR No. 2151/Ad.1/C2/86

రైళ్ళ రాకపోకలు

హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

		రాక		పోక
మద్రాస్ బార్మెర్ ఎక్స్‌ప్రెస్	సా.	6-30	ఉ.	20-20
తిరుపతి ఎక్స్‌ప్రెస్	ఉ.	7-15	రా.	8-35
సింగపూర్ ఎక్స్‌ప్రెస్	సా.	3-00	ఉ.	8-15
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ.	4-15	ఉ.	8-45
కాకతీయ ఫాస్ట్ పాసింజర్	సా.	5-45	ఉ.	9-45
రాయలసీమ ఎక్స్‌ప్రెస్	సా.	6-00	ఉ.	8-35
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా.	7-00	ఉ.	7-45
నిజాముద్దీన్ (ఢిల్లీ) ఎక్స్‌ప్రెస్	రా.	8-40	ఉ.	6-35
కొండవీటి ఎక్స్‌ప్రెస్	రా.	8-45	ఉ.	6-15
కాజీపేట పాసింజర్	ఉ.	7-50	రా.	11-30
రాయచూర్ పాసింజర్	ఉ.	7-00	ఉ.	9-10
పూనె పాసింజర్	సా.	2-15	రా.	11-00
వర్గల్‌సికింద్రాబాద్ పాసింజర్	రా.	9-30	ఉ.	1100.

సికిందరాబాద్ (బ్రాడ్‌గేజ్)

మద్రాస్ బార్మెర్ ఎక్స్‌ప్రెస్	సా.	7-05	ఉ.	9-35
తిరుపతి ఎక్స్‌ప్రెస్	ఉ.	7-50	రా.	7-45
ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7-15	మ.	8-00
కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ.	6-15	రా.	9-20
కొయంబత్తూర్ ఎక్స్‌ప్రెస్	మ.	12-45	సా.	8-10
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ.	2-30	మ.	1-35
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	సా.	4-50	ఉ.	7-50
మినార్ ఎక్స్‌ప్రెస్	సా.	8-45	ఉ.	12-05
కాకతీయ ఫాస్ట్ పాసింజర్	సా.	6-15	ఉ.	9-00
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా.	7-35	ఉ.	6-50
కరిసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా.	8-30	ఉ.	6-25
నిజాముద్దీన్ (ఢిల్లీ) ఎక్స్‌ప్రెస్	రా.	9-20	ఉ.	5-40
వర్గల్‌సికింద్రాబాద్ ఫాస్ట్ పాసింజర్	ఉ.	8-30	రా.	6-40
లింగంపల్లి షటిల్	ఉ.	6-20	సా.	5-20
కాజీపేట పాసింజర్	ఉ.	9-20	రా.	9-50
కర్నూల్ పాసింజర్	సా.	8-50	ఉ.	11-15

గమనిక:

1. ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ బారమునకు వారమునకు మూడుసార్లు సికింద్రాబాద్ నుండి ఆది, మంగళ, బుధ, శుక్ర వారములలో బయలుదేరును. ఢిల్లీ నుండి వచ్చు ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌నకు ఆది, మంగళ, గురు, శుక్రవారములలో వస్తుంది.

2. బెంగళూరు-న్యూఢిల్లీల మధ్య కర్నాటక ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్ ద్వారా ప్రయాణించును. బెంగళూరు నుం/ న్యూఢిల్లీ పోవు ఎక్స్‌ప్రెస్‌లు ప్రతి సోమ, గురు వారములలో సికింద్రాబాద్‌నకు ఉ. 6.40 గంటలకు చేరి ఉ. 7.15 గం.లకు బయలుదేరును న్యూఢిల్లీ నుండి బెంగళూరు పోవు ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌నకు ప్రతి సోమ, గురువారములలో రా. 11.45 నకు చేరి, రా. 11.55 గం.లకు బయలుదేరును

3. మద్రాస్ బార్మెర్ ఎక్స్‌ప్రెస్ వారమునకు మూడుసార్లు హైదరాబాద్‌నుండి సోమ, బుధ, శుక్రవారములలో బయలుదేరును, మద్రాసునుండి సోమ, బుధ, శుక్రవారములలో వస్తుంది.

సికిందరాబాద్ (మీటర్ గేజ్)

గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	9-00	ఉ.	6-20
వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	సా.	4-00	ఉ.	9-50
అజంతా ఎక్స్‌ప్రెస్	సా.	6-40	ఉ.	10-30
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్	రా.	7-40	ఉ	7-30
మన్మాడ్ పాసింజర్	ఉ.	5-50	రా.	10-40
నిజామాబాద్ పాసింజర్	మ.	12-40	ఉ.	9-45
అజ్మీర్ పోస్ట్ పాసింజర్	మ.	4-35	మ.	1-10
మన్మాడ్ పోస్ట్ పాసింజర్	రా.	10-05	ఉ.	5-35
తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	సా.	6-00	ఉ.	10-55

కాచిగూడ (మీటర్ గేజ్)

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ.	4-23	ఉ.	9-25
అజంతా ఎక్స్‌ప్రెస్	సా.	6-00	ఉ.	11-10
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్	రా.	7-00	ఉ.	8-10
ద్రోణాచలం పాసింజర్	ఉ.	6-10	రా.	9-00
మహబూబ్‌నగర్ పాసింజర్	ఉ.	9-15	సా.	5-45
అజ్మీర్ పోస్ట్ పాసింజర్	మ.	3-50	మ.	1-55
కర్నూల్‌టౌన్ పాసింజర్	సా.	5-30	మ.	1-10
మన్మాడ్ పోస్ట్ పాసింజర్	రా.	9-25	ఉ.	6-20
తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	సా.	6.15	ఉ.	10-32
గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	9-25	ఉ.	5-35

గమనిక:- (1) కాచిగూడ - అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ వారమునకు ఆరుసార్లు పోస్టు సర్వీసు సోమ, మంగళ గురు, శుక్ర, శనివారములలో కాచిగూడ నుండి బయలుదేరును. ప్రతి సోమ, మంగళ, గురు, శుక్ర, శనివారములలో కాచిగూడ చేరును.

బాలల మాసపత్రిక "బాలరంజని" తప్పక చదవండి

డా॥ బి. ఆర్. అంబేద్కర్ కాలేజి
1-8-1 చిక్కడపల్లి, హైదరాబాద్-500044
అడ్మిషన్లు
విద్యార్థినులకు ఇంటర్మీడియట్ మొదటి సం. నందు ఈ దిగువ గ్రూపులలో ప్రవేశము లభించును.
1. ఎం.పి.సి. తెలుగు & ఇంగ్లీష్ మీడియం
2. బై.పి.సి. -డిటో-
3. సి.ఇ.సి. -డిటో-
డా॥ బి. ఆర్. అంబేద్కర్ హైస్కూల్‌నందు కూడా VIII, IX & X తరగతులకు బాలికలు & బాలురకు అడ్మిషన్లు కలవు. సం॥ ప్రిన్సిపాల్

ఇటీవల వితంతువును ఆదర్శ వివాహం చేసుకొన్న శ్రీ అశోక్ రెడ్డి, వధువు శ్రీమతి కమల రాష్ట్ర బి. జె. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ, శాసన సభ్యులు శ్రీ ఎ. నరేంద్ర (బిజెపి), కార్పొరేషన్‌లో బి.జె.పి. పక్షం నాయకులు శ్రీ కె. ముత్యాలు, పాలిబండ కార్పొరేటర్ శ్రీ సుఖ్‌దేవ్ ఆర్య, వధూవరులను ఆశీర్వదించారు.

సైనిక రిక్రూట్‌మెంటు

హైదరాబాద్, జూలై 7:
వరంగల్ జిల్లాలో, సైన్యంలోకి చేరేందుకు, అభ్యర్థులను 1986 జూలై 13 నుండి 16 వరకు సికింద్రాబాద్‌కు చెందిన రిక్రూట్‌మెంట్ వారు, రిక్రూట్ చేస్తారు. ఈ రిక్రూట్‌మెంట్‌కు హాజరయ్యే అభ్యర్థులు, వైద్యపరీక్ష, తదుపరి లెక్కలు పంక్తులలో ఉత్తీర్ణులవ్వాలి. ఈ పరీక్షలలో నెగ్గినవారు, తమ స్వస్థలము నుండి తాము ఉద్యోగంలో చేరవలసిన ప్రదేశానికి ఉచితంగా రైల్వే ప్రయాణ సదుపాయాలు పొందగల్గుతారు. ఈ రిక్రూట్‌మెంటులో చేరేందుకు అభ్యర్థులు 16 నుండి 23 సంవత్సరాల మధ్య వుండాలి, కనీసం మెట్రిక్యులేషన్, లేక దానికి సమానమైన పరీక్ష ప్యాసయి వుండాలి. ఈ రిక్రూట్‌మెంట్‌లో జేరే ఆసక్తి గల అభ్యర్థుల, పాస్‌పోర్టు సైజుగల తమ రెండు ఫోటోలను, జీరాక్స్ తీసిన తమ, విద్యా వయోపరిమితి సర్టిఫికేటులను రెక్రూట్‌మెంటుకు వచ్చేటప్పుడు తీసుకు రావలసి వుంటుంది.

సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు

బళ్ళారి, జూలై 7:
గత రెండు మాసాలలో మరియమ్మన హళ్ళి ప్రాథమిక కేంద్రాల ద్వారా మరియమ్మనహళ్ళి కంప్లి గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలద్వారా 220 సంతాన నిరోధక శస్త్రచికిత్సలు జరిగాయి. హన్పేట తాలుక కుటుంబయోజన సమితి కార్యదర్శి శ్రీ జి. గురులింగయ్య తెలియజేశారు.

సంతాన నిరోధక చికిత్సలు చేయించుకొన్న వారికి ప్రత్యుత్సాహం కలిగించిన వసతులలోపాటు తాలూకా అభివృద్ధి మండలి వారి నుంచి విశేషప్రోత్సాహకంగా 25 రు॥ లను ఇవ్వడం జరిగింది.

సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం

బళ్ళారి జిల్లాలో 52, 434 సన్నకారు కుటుంబాలు, 51, 557 అతిసన్నకారు కుటుంబాలు, 4, 12, 746 కైతుకూలి కార్మికులుగా గుర్తించి సమగ్ర గ్రామీణ పథకం ద్వారా 85-86 సం॥లో 36 వివిధకార్యాలను చేపట్టి 641 పనులను పూర్తి చేయడం జరిగింది. వీటికి గాను 260, 527లక్షలు వ్యయంఅయింది, 'నిరంతర ఉద్యోగభరోసా' పథకం ద్వారా జిల్లాలో 378 ప్రజోపయోగ్యమైన పనులు చేపట్టి 95 పనులను 87. 164 లక్షల వ్యయంతో పూర్తి అయ్యాయి. తదుపరి పరిహార కార్యక్రమమై దు 64. 916 లక్షలు వ్యయం

ఉద్యోగ రిజిస్ట్రేషన్ నిబంధనలు

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ లో పేర్లను నమోదు చేసుకొనే అభ్యర్థులు 12 సం॥ నుండి కర్నాటకలో నివసిస్తున్నట్లు భృవీకరపత్రాన్ని సమర్పించక పోయినా కనీసం 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు కర్నాటక బార్డర్‌లో చదివిన సర్టిఫికెట్‌నైన సమర్పించి పేర్లను నమోదు చేసుకోనే వీలున్నదని బళ్ళారి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ అవర్దర్శ అధికారి శ్రీ వాసుదేవుడు తెలియజేశారు.

బళ్ళారిజిల్లాఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ 1986 మే మాసంలో 6 అభ్యర్థులకు ఉద్యోగవకాశం కల్పించింది. ఈ మాసంలో 42మహిళలు 32 పరిశిష్ట జాతి, పరిశిష్ట వర్గంవారు 2 వికలాంగులలో కలిసి 217 అభ్యర్థులు ఉద్యోగావకాశంకై తమ పేర్లను నమోదు చేసుకోగా వీరి సంఖ్య మే మాసం అద్యంతానికి 13, 088 అయినది.

చక్కెర వితరణ

బళ్ళారి జిల్లాధికారి 86 జూన్ మాసంలో సార్వజనికుల వితరణార్థం న్యాయతర అంగడుల ద్వారా 5100 క్వింటాల్ చక్కెరను విడుదల చేశాడు.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ
డైరెక్టరేట్ ఆఫ్ పర్చేజ్ & స్టోర్స్
సెంట్రల్ స్టోర్స్ యూనిట్
(ఎంఏ పి పి)
కల్పాకం, చెంగల్‌పట్టు జిల్లా, తమిళనాడు-603102
టెండరు నెం. DPS: SU: MAPP: 2 (8)/3/86 మద్రాస్ అటామిక్ పవర్ స్టేషన్ మరియు ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ వద్దగల డి ఏ ఎస్ స్టోర్స్‌యూనిట్‌లందు లభించు ఈ క్రింది స్క్రాప్/పనికి చేయని అయిటములను మా టెండరులోని నియమనిబంధనల ప్రకారం అమ్ముటకు తేది. 7-8-86 సా. 2 గంటల వరకు డైరెక్టర్, పర్చేజ్ & స్టోర్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ వారిచే టెండర్లు కోరబడుతున్నవి. సదరు టెండర్లు అదేరోజు తెరువబడును.
1) స్టీల్ స్క్రాప్: స్ట్రక్చరల్ స్క్రాప్, హెవీ మెల్టింగ్ స్క్రాప్ లైట్ మెల్టింగ్ స్క్రాప్, రీరోలింగ్ స్క్రాప్ వగైరా - సుమారు బరువు - 375 మె. టన్నులు.
2) నాన్ ఫెర్రస్ స్క్రాప్- రాగి అల్యూమినియం, ఇత్తడి, స్టెయిన్‌లెస్ స్టీలు, లెడ్ వగైరా - సుమారు బరువు 26 మె. టన్నులు.
3) పని చేయని సామగ్రి
4) చిల్లర అయిటములు: పని చేయని ఆటో విడి భాగాల స్క్రాప్, వాహనముల బ్యాటరీలు. వాహనముల పైట్లు మరియు ట్యూబులు వుపయోగించిన టాన్, ఖాళీ కంటెయినర్లు, హోమ్‌ఫ్రైజెస్, బిల్లులు వగైరా. టెండరు డాక్యుమెంట్లకు మా ప్రాతమూలకమైన అభ్యర్థన పెట్టుటకు, రు. 10/-+(అమ్మకంపన్ను తిరిగి ఇవ్వబడదు) చెల్లించి అకౌంట్స్ ఆఫీసర్, మద్రాస్ అటామిక్ పవర్ ప్రాజెక్టు, కల్పాకం, చెంగల్‌పట్టు జిల్లా తమిళనాడు-603102 వారి నుండి ఏ పనిరోజునైనా తేది. 10-7-86 నుండి 6-8-86 వరకు పొందవచ్చును ఏ కారణం తెలియజేయకనే హెచ్చు టెండరును లేదా ఏదేని టెండరును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు డైరెక్టర్, పర్చేజ్ & స్టోర్స్‌వారికి అధికారం గలదు.
Davp 645 (123)/86

రాజధాని సర్కార్ దప్తర్లలో తెలుగు టైప్ రైటర్లపై గుంపుట్

హైదరాబాద్, జూలై 7:
ప్రస్తుతం అమలులో వున్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంపీ కార్యాలయానికైనా ఒక తెలుగు టైపురైటరుసరఫరా చేసినపుడు దాని బదులు ఒక ఇంగ్లీషు టైపురైటరును ఉపసంహరించవలసి వుంది. సుమారు 5 సంవత్సరముల క్రితం ఇచ్చిన ఈ ఉత్తర్వుల ఆచరణలో అమలు జరగడం లేదు. రాష్ట్రం మొత్తంలో 9386 తెలుగు టైపురైటర్లు వివిధ కార్యాలయాలకు సరఫరా చేయగా సుమారు ఇంతవరకు 126 ఇంగ్లీషు టైపురైటర్లు మాత్రమే ముద్రణశాఖకు వాపసు అయినవి. ఈ పరిస్థితిని గమనించి 13-5-1985వ తేదీన సచివాలయంలో ముఖ్యమంత్రిగారి కార్యాలయంలో అధికార భాషా సంఘం అధ్యక్షుల సమక్షాన జరిగిన ఉన్నతాధికార సమావేశంలో కార్యాలయాలలోని ఇంగ్లీషు టైపురైటర్ల ఉపసంహరణ కార్యక్రమం కట్టుదిట్టంగా అమలుజరపాలని నిర్ణయం తీసుకున్నారు.

ప్రస్తుత అధికార భాషా సంఘం అధ్యక్షులు డా. కొత్తపల్లి వీరభద్రరావు కొన్ని నగర కార్యాలయాలు, జిల్లా కార్యాలయాలు, సందర్శించిన మీదట 27-5-1986 న మరొక ఉన్నతాధికార సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. జిల్లా కార్యాలయాలలో తెలుగు వినియోగం 70 నుంచి 80 శాతం వరకు సంతృప్తికరంగా ఉండగా రాజధాని నగరంలోని రాష్ట్రస్థాయి కార్యాలయాలలో పరిస్థితి చాలా అసంతృప్తికరంగా వున్నది. ఈ కార్యాలయాలలోని ఉద్యోగులు తెలుగులో ముసాయిదాలను పెట్టకపోవటంవలన, అధికారులు ఆ విషయమై శ్రద్ధ వహించకపోవడం వలన, ముందే తక్కువగా సరఫరా అయిన కొద్దిపాటి టైపురైటర్లకు కూడా పని ఉండటంలేదు. దానితో తెలుగు టైపురైటింగులో శిక్షణ పొందిన టైపిస్టులు నిరాశాజ్ఞానం కూడా క్షీణించి, పరిస్థితితిరిగి మొదటికి వచ్చే అవకాశం ఏర్పడింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణ సదుపాయాలను కూడా ఉపయోగించుకోవటం లేదు. ఈ పరిస్థితులన్నీ సమీక్షించి పైన తెలిపిన ఉన్నతాధికార సమావేశం చేసిన సిఫారసులను ప్రభుత్వం ఆమోదించి ఈ క్రింది విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నారు. ఈ ఉత్తర్వులు ప్రస్తుతానికి రాజధాని నగరంలోని రాష్ట్రస్థాయి కార్యాలయాలకు వర్తిస్తాయి.

అ. రాజధానిలోని సచివాలయ శాఖలలో అన్ని శాఖాధిపతుల కార్యాలయాలలో తెలుగు. ఇంగ్లీషు టైపురైటర్ల మధ్య నిష్పత్తి సరిసమానంగా అంటే 1:1గా ఉండాలి. ఒక కార్యాలయంలో టైపురైటర్ల పేరిన సంఖ్యలో ఉంటే తెలుగు టైపురైటరే ఒకటి ఎక్కువ ఉండాలి.

ఆ. 31-7-1986 తేదీలోగా ఈ కార్యాలయాలలో పై నిష్పత్తిని అమలు పరచాలి. తమవద్ద అదనంగా వున్న ఇంగ్లీషు టైపురైటర్లను చెంచలగూడలో ప్రభుత్వ ముద్రణాలయానికి వాపసు చేసి సమ నిష్పత్తి ప్రకారం కావలసిన తెలుగు టైపురైటర్లను తెప్పించుకోవాలి. ఈ సమ నిష్పత్తి విషయం ముద్రణ శాఖ డైరెక్టరుకు కూడా తెలిపే విధంగా ప్రతి కార్యాలయం అనుబంధంలో చూపించిన టైపురైటర్ల స్టేటుమెంటును తయారుచేసి ఉంచుకోవాలి.

ఇ. ప్రభుత్వం ప్రస్తుతం అనుమతించిన నిష్పత్తిని మించి లేదా ఏదైన ప్రత్యేక కారణాల వల్ల ఇంగ్లీషు టైపురైటరు కావలసిన కార్యాలయం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి ఈ ఉత్తర్వు నుంచి మినహాయింపు పొందాలి ఈ మినహాయింపుకు ముఖ్య మంత్రి అజ్ఞలు కావాలి, ఇట్లా మినహాయింపు పొందిన ఘట్టాలలో కూడా ప్రభుత్వ ముద్రణాలయం తమకు వాపసు అయిన ఇంగ్లీషు టైపురైటర్లనే సరఫరా చేయాలి.

ఈ ఏ కార్యాలయం అయినా జూలై నెలాఖరుకు ఈ ఉత్తర్వులు అమలు చేయని పక్షంలో ఆ కార్యాలయ అధిపతిపైన క్రమశిక్షణ చర్య తీసుకోవడం విషయం ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఈ ఉత్తర్వులు అమలు జరగని కార్యాలయాలలో ప్రభుత్వమే ఆగస్టు మాసంలో వాహనాలను, అవసరమైన అధికార్లను సిద్ధంచేసి పంపించి అదనంగా వున్న ఇంగ్లీషు టైపు రైటర్లను వాపసు తీసుకుంటాడు.

పై 2వ పేరాలోని ఉత్తర్వులు పూర్తిగా అమలుచేయని లేదా పాక్షికంగా మాత్రమే అమలు చేసిన కార్యాలయాల వివరాలతో ప్రభుత్వ /ముద్రణ శాఖ డైరెక్టరు ప్రభుత్వానికి 1986 ఆగస్టు 5వ తేదీలోగా నివేదిక అందచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశాడు.

అప్లికేషన్ పారాలకు బాంకులో ఫీజుల చెల్లింపు: జంటనగరాల విద్యార్థులఅవస్థలు

హైదరాబాదు, జూలై 7
జంటనగరాలలోని జూనియర్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశదరఖాస్తులు పొందేందుకై ఫీజులు కట్టడానికి వచ్చే వేలాది మంది విద్యార్థులతో స్టేట్‌బ్యాంకు ఆఫ్ హైదరాబాదు గన్‌పౌండ్రీశాఖ ప్రాంగణం వినరీతమయిన రద్దీగా తయారయ్యింది. గత పదిరోజులుగా ప్రతిరోజు ఉదయం పదిన్నరగంటల నుండి మధ్యాహ్నం రెండుగంటలవరకూ ఇక్కడ పెద్దక్యూ తయారవుతోంది.

కళాశాల దరఖాస్తుపారాలు రిజిస్ట్రేషన్ ఫీజులు ఇంటర్మీడియట్‌పరీక్షల్లో తప్పిన వారి ఫీజులు రీకౌంటింగ్ రిజాల్యూషన్ తదితర ఫీజులు ఇక్కడే చెల్లించాల్సి రావడంతో విద్యార్థులు సతమతమవుతున్నారు. ఫీజులు చలానా రూపంలో చెల్లిస్తేనే సంబంధిత కళాశాలల దరఖాస్తు పారాలు లభ్యమవుతాయి. జంటనగరాల్లోని చాలా కళాశాలలు గన్‌పౌండ్రీశాఖలోనే ఫీజు చెల్లించాలని నిర్దేశించడంతో చాలా మంది విద్యార్థులు బ్యాంకులకు గురవుతున్నారు. దరఖాస్తుపారాలు రిజిస్ట్రేషన్ కొరకు చెల్లించాల్సింది ఒకటినుండి మూడురూపాయల వరకూ ఉంటుంది. అయితే ఇంత చిన్న మొత్తం చెల్లించడానికి నగరంలోని, శుదూర ప్రాంతం నుండి శనివారం 5నుండి 6రూపాయల వరకూ బస్సుపెట్టుకొని రావాల్సి వస్తున్నదని కొందరు విద్యార్థులు బాధపడుతున్నారు.

నగరంలో ఇన్ని శాఖలుండగా గన్‌పౌండ్రీ శాఖలోనే చెల్లించాలనే నిబంధన ఎందుకు పెట్టారని కొందరు ప్రశ్నిస్తున్నారు. పోస్టల్‌ఆర్డర్ రూపంలో చెల్లించే అవకాశం కల్పిస్తే బాగుంటుంది కదా, కళాశాలలోనే నగదు చెల్లించడం ద్వారానే దరఖాస్తులు ఇవ్వవచ్చు కదా అని మరికొందరంటున్నారు.

విద్యార్థుల బాధ ఇలా ఉండగా బ్యాంకు ప్రాంగణంలో చలానా పారాలు అమ్మే వారి పని మాత్రం మజాగా ఉంది, రోజూ వేలాదిమంది విద్యార్థులు వస్తూండటంతో ఒక్కొక్క అమ్మకం దాదా రోజుకు 50 నుండి వందరూపాయల దాకా వ్యాపారం చేసుకు కోగల్గుతున్నారు. వీరిలో ఎక్కువ మంది నిరుద్యోగులే. కాబట్టి లిఖితంగానైనా ఉపాధి దొరికినందుకు వారు చాలా సంతోషంతో ఉన్నారు.

విద్యార్థులకు తోడుగా ట్రాన్స్‌పోర్టు లైసెన్సులు పొందేందుకై ఫీజులు కట్టడానికి వచ్చేవారి సంఖ్య కూడా అధికంగా ఉండటంతో క్యూ చేతాయిలు తయారై అనిర్దిష్ట రోడ్డుపై వరకూ సాగుతోంది. దాంతో ట్రాఫిక్ పోలీసులకు పెద్ద తలనొప్పిగా తయారయ్యింది. వీరిని అదుపు చేయడానికి కొంతమంది పోలీసులను ప్రత్యేకంగా అక్కడ నియమించాడు.

ఇదిలా ఉండగా కొంతమంది దుండగులు ఫీజు కట్టేందుకు కమీషన్ పుచ్చుకొని క్యూలో అక్రమంగా తొరబడి చలానాలు కడుతున్నారు.

వారానికి 6 రోజుల పని

హైదరాబాదు, జూలై 7:
లోకాయుక్త, ఉపలోకాయుక్త అసిస్టెంటులో యీనెల 7 నుండి వారానికి ఆరు రోజుల పనిని తిరిగి ప్రవేశ పెట్టాడు. అన్ని ఆదివారాలు, రెండవ శనివారాలు శలవు దినాలు, కార్యాలయాలు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 వరకు పని చేస్తాయి. మధ్యాహ్నం 1.30 నుండి 2 వరకు భోజన విరామం.

హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హుడా) ఆఫీసులు యీనెల 4 నుండి వారానికి 6 రోజుల పని ప్రారంభించాయి. "హుడా" ఆఫీసులు ప్రతిరోజు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 వరకు పనిచేస్తున్నాయి. భోజన విరామం మధ్యాహ్నం 1 నుండి 1.30 వరకు ఆదివారాలు, రెండవ శనివారాలు శలవుదినాలు.

రాష్ట్రంలోని పదార్డినేట్ కోర్టులు, హైకోర్టు రిజిస్ట్రీ ఆఫీసులు జూలై 25 నుండి వారానికి 6 రోజుల పనిని ప్రారంభిస్తాయని హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ రిజిస్ట్రారు ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషను ఆఫీసులు 4వ తేదీ నుండి వారానికి 6 రోజుల పని ప్రారంభించాయి. ఈ కార్యాలయాలు ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు పనిచేస్తాయి. భోజన విరామం మధ్యాహ్నం 1 నుండి 2 వరకు వుంటుంది. ఆదివారాలు, రెండవ శనివారాలు సెలవుదినాలు.

పోలీసులపై కాల్పులు; ఎస్. ఐ. కి గాయాలు

కర్నూలు, జూలై 7:
ఒకగుంపువిచక్షణారహితంగా కాల్పులు జరపడంతో గాయపడిన పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌ను మొన్న ఆస్పత్రిలో చేర్చారు.

కొలిమిగుండ్ల వద్ద జనాలను ఎక్కించుకొని వెడుతున్న ఒక లారీని - పోలీసు బృందం అటకాయించి తనిఖీ జరిపిన సందర్భంలో ఈ సంఘటన జరిగింది. లారీలో కొందరి వద్ద లైసెన్సు లేని తుపాకులు ఉన్నాయి. వారిని అరెస్టు చేయడానికి పోలీసులు ప్రయత్నించినప్పుడు వారు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు.

బాగారెడ్డి సంతాపం

హైదరాబాదు, జూలై 7:
అగ్రశ్రేణి నాయకుడు, సుదీర్ఘమైన పార్లమెంటు సభ్యత చరిత్రకల శ్రీ జగజీవన్‌రామ్ మృతిపట్ల రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు శ్రీ బాగారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

శ్రీ రామ్ అనేక మంత్రిత్వ శాఖలు నిర్వహించారని, రక్షణమంత్రిగా రక్షణ దళాలను పునర్వ్యవస్థీకరించారని శ్రీబాగారెడ్డి నివాళులర్పించారు. అయన మృతి వల్ల దేశం, ముఖ్యంగా బలహీనవర్గాలకు తీవ్రనష్టం వాటిల్లిందని శ్రీ రెడ్డి అన్నారు.

మాజీమంత్రి శ్రీ కాంరాపు కూడా తన సంతాప సందేశంలో శ్రీజగజీవనరాం బలహీన వర్గాలు, దళితుల కోసంపోరాడిన వ్యక్తిఅని ప్రశంసించారు. అయనమృతి దేశానికి పూడ్చరానిలోటు అని శ్రీ కాంరావు అన్నారు.

త్రివేంద్రంకు ప్రత్యేక రైళ్ళు

హైదరాబాదు, జూలై 7:
హైదరాబాదు-త్రివేంద్రంమధ్య రెండు హాలిడే స్పెషల్ రైళ్ళను దక్షిణ మధ్య రైల్వేనడుపుతుంది. హైదరాబాదులో యీ నెల 7,14 తేదీలలో(సోమవారాలు) రాత్రి 9.25కు యీరైళ్ళు కదలవలసి వుంటాయి. తిరుగుప్రయాణంలోయీరైళ్ళు త్రివేంద్రం నుండి 9.15 తేదీలలో (బుధవారాలు) బయలుదేరతాయి. దక్షిణమధ్య రైల్వేలో యీరైళ్ళు 'వికారాబాద్' కాందూరు, రాయదుర్గ, అదోని, గుంతకల్లు, గుత్తి, అనంతపురం, ధర్మవరం స్టేషన్లలో ఆగుతాయి.

సంఘాలు-ఎన్నికలు

అనంతపురం, జూలై 7:
విశ్వహిందూ పరిషత్, అనంతపురం జిల్లాశాఖ కార్యవర్గ సభ్యులు.
గౌరవాధ్యక్షుడు: శ్రీ జి. ఆర్. విశ్వమూర్తి కార్యాధ్యక్షుడు: శ్రీ కె రామప్రసాద్ ఉపాధ్యక్షులు: శ్రీ డి. రామిరెడ్డి, శ్రీ జి. శేషగిరి రావు, సహాయ కార్యదర్శులు శ్రీ కె. నరహయ్య, శ్రీ ఆర్. వి. శంకర్, శ్రీ డి. వెంకటేశ్వర్లు, లక్ష్మీ శ్యామల, కోశాధికారి: శ్రీ డి. నారాయణ. (వి)

బాలల "బాలరంజని" మాసపత్రిక తప్పక చదవండి

డా॥ బి. ఆర్. అంబేద్కర్ కాలేజి
1-8-1 చిక్కడపల్లి, హైదరాబాద్-500044
అడ్మిషన్లు
విద్యార్థినులకు ఇంటర్మీడియట్ మొదటి సం. నందు ఈ దిగువ గ్రూపులలో ప్రవేశము లభించును.
1. ఎం.పి.సి. తెలుగు & ఇంగ్లీష్ మీడియం
2. బై.పి.సి. -డిటో-
3. సి.ఇ.సి. -డిటో-
డా॥ బి. ఆర్. అంబేద్కర్ హైస్కూల్‌నందు కూడా VIII, IX & X తరగతులకు బాలికలు & బాలురకు అడ్మిషన్లు కలవు. సం॥ ప్రిన్సిపాల్

స్వాతంత్ర్య సమర యోధుని విజ్ఞాపన

హైదరాబాద్, జూలై 7:
పూర్వ విశాంధ్ర రాష్ట్రంలో భారత స్వాతంత్ర్య సమర యోధుడుగా పేరు తెచ్చుకొన్న శ్రీ జీలకర పెంటయ్య ఇటీవల న్యూఢిల్లీ నాగపూర్ పట్టణాలు సందర్శించి ముఖ్య సమస్యలను గూర్చి చర్చించి వచ్చారు. నాగపూర్‌లో ఆయన శ్రీ॥ ఎన్. జి. రంగాను కలుసుకొన్నారు. 1935 నుండి ఆయన సమర యోధుడుగా ఉన్నారు. ఇటీవల ఆయన ఢిల్లీలోని లోక్ నాయక్ భవన్‌లోని ప్రీడం ఫైటర్స్ కార్యాలయానికివెళ్లి దరఖాస్తు పెట్టారు. శ్రీపెంటయ్య కాగితాలుఆ ఆఫీసువారు అవురంగాబాద్ పంపారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. రాష్ట్ర స్వా. స. యో. సంఘం ఈ విషయంలో చొరవ తీసుకోవాలని శ్రీ పెంటయ్య కోరుతున్నారు.

ఎద్దుదొంగ అరెస్టు

కింగసమల, జూలై 7:
కాడిపత్రి రెవెన్యూ మండలంలోని పెద్దపాలూరు గ్రామంలో దొంగిలించిన ఎద్దును అమ్మకున్న నారాయణ అనే వ్యక్తిని ముచ్చకోట పనివస్పెక్టరు శ్రీ జవహర్‌భాషా అరెస్టు చేశారు. బత్తలాపల్లి వెంకటరంగప్ప గ్రామానికి చెందిన నారాయణ తన స్వగ్రామంలో దొంగిలించితెచ్చాడని, నిందితున్ని రిమాండు పంపామని శ్రీ భాషా తెలిపారు. (కం)

నూనె గింజలు, పప్పుధాన్యాల వంటలకు ఖరీఫ్‌లో ప్రాధాన్యం

అనంతపురం, జూలై 7
నూనెగింజలు, పప్పుధాన్యాల వంటలకు ప్రాధాన్యం మిస్తూ సాధారణ పద్ధతిలో సాధించాలని అనంతపురం జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఖరీఫ్ వర్క్‌షాప్, శిక్షణా కార్యక్రమం ప్రారంభిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీ బి.వి. సుబ్బారావు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా 63 మండలాలలోని రెండేసి గ్రామాలలో మెట్ట వ్యవసాయంలో అధిక దిగుబడి సాధించాలని చెప్పారు.

భూగర్భ జలాలను ఒక పద్ధతి ప్రకారం వినియోగించుకుని మంచి పంటలను సాధించే వ్యూహం రూపొందించుకొనవలసిన అవసరం వుందని అయన చెప్పారు. ప్రస్తుతం లభిస్తున్న భూగర్భ జలాలలో 24 శాతం మాత్రమే వినియోగిస్తున్నారు.

పేదశాస్త్ర విత్తనాల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం రు.125లక్షల సబ్సిడీ యిచ్చిందని అయన తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి పేదశనగ విత్తనాలు సేకరించే చర్యలు చేపట్టినట్లు కలెక్టరు చెప్పారు.

ఖరీఫ్ కార్యక్రమంలో మెట్ట సేద్యానికి ప్రాధాన్యం యివ్వాలని రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రధాన శాస్త్రజ్ఞుడు డా॥ కె. వెంకటరాజు అన్నారు. పరిశోధన పరిశాలను వ్యవసాయ భూములలో అమలుచేయవలసిన బాధ్యత వ్యవసాయ విస్తరణ సిబ్బందిపై వుందని శ్రీ రాజు అన్నారు. ఎరువుల వాడకం, అనావృష్టిని తట్టుకునే రకాలను గూర్చి రైతులకు యీ సిబ్బంది తెలియజెప్పాలని డా. రాజు కోరారు.

ఉప రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, జూలై 7:
బాబూజీ నిష్క్రమణతో దేశం సాహసోపేతమైన ఒక స్వాతంత్ర్య సమర యోధుని, ఒక మంచిపరిపాలనా దక్షుడిని, ప్రఖ్యాత రాజకీయ నాయకుడిని కోల్పోయిందని ఉపరాష్ట్రపతి శ్రీ అర్. వెంకట్రామన్ అన్నారు.

జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్, మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ హిదాయతుల్లా, కేంద్ర మంత్రులు శ్రీ వి.పి. సింగ్, శ్రీ పి. వి. నరసింహారావు, బి.జె.పి. నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి, కాంగ్రెస్ (ఎస్) ప్రధాన కార్యదర్శి శ్రీ కె. పి. ఉన్నికృష్ణన్, లోక్‌దళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్‌విలాస్ పాస్వాన్, మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ వి. అమర్ సింగ్ చౌదరి ప్రభృతులు శ్రీ జగ్జీవన్‌రామ నివాళులర్పించారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
నమూనా 2-ఎ
జిల్లా కలెక్టరు నిజామాబాదు, ప్రొసీడింగ్సు సంఖ్య నెం. A1/14169/85-1. తేది: 20-5-86
ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నిజామాబాదు జిల్లా, ఎల్లారెడ్డి మండలం యెల్లారెడ్డి గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు యిండ్ల నిర్మాణము గురించి అవసరమైయుందని, భూసేకరణ చట్టంలోని సె. 7 విభాగములోనిది కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు రాజ్యస్వమండలాధికారిగారి కామారెడ్డిగారినినియమిస్తూ ఆ భూమిని సేకరించేనిమిత్తం ఉత్తర్వు జారీచేయవలసినదిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు ఆ చట్టంలోని 6 వ విభాగము క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17 వ విభాగము (4)వ విభాగం క్రింద ఈ విషయంలో పర్యవసానం తీసుకోవాల్సిన అవసరం వున్నదృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.
షెడ్యూలు
జిల్లా: నిజామాబాదు మండలము: యెల్లారెడ్డి గ్రామము: యెల్లారెడ్డి
భూమి విదానము | సర్వే నం. | రకం | పనికిరానిది/పనికివచ్చేది | భూమి ఆక్రమదారుని పేరు
కుష్కి | 14 | 8-26 | పనికివచ్చేది | 1. ఆకుల బాల్ కిష్టయ్య తండ్రి బాల్ లింగయ్య
2. ఆకుల కిష్టయ్య తండ్రి బాల్ లింగయ్య
3. ఆకుల సత్యనారాయణ తండ్రి రాములు
మొత్తము 8-26
(సం) జిల్లా కలెక్టర్ నిజామాబాదు
తెలుగు సమాచారం CIPR No. 2146/Ad 1/C 2/86

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
నమూనా 2-ఎ
జిల్లా కలెక్టరు నిజామాబాదు ప్రొసీడింగ్ నెం. A1/14169/85-2.
తేది: 20-5-86
ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నిజామాబాదు జిల్లా, కామారెడ్డి మండలము కామారెడ్డి గ్రామములో ఉన్నభూమి ప్రజాహిత కార్యాలకు అంటే ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు యిండ్ల నిర్మాణము గురించి అవసరమైయుందని, భూసేకరణ చట్టంలోని సె. 7 విభాగములోనిది కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు రాజ్యస్వమండలాధికారిగారి కామారెడ్డిగారినినియమిస్తూ ఆ భూమిని సేకరించేనిమిత్తం ఉత్తర్వు జారీచేయవలసినదిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు ఆ చట్టంలోని 6 వ విభాగము క్రింద

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనఱయనకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయనామ సం. ఆషాఢ మాస కు. పాడ్యమి: మంగళవారం

1986వ సం. జూలై 8; మంగళవారం కు. పాడ్యమి: ప. 12-09, పునర్వసు: ప. 10-32, వర్జ్యం: సా. 7-13 మొదలు 8-57 వరకు.

1986 వ సం. జూలై 9; బుధవారం కు. విదియ: ప. 1-32, పుష్యమి: ప. 12-35, వర్జ్యం: రా. 2-17 మొదలు 4-00 వరకు.

శ్రీ క్షయనామ సం. ఆషాఢ మాస కు పాడ్యమి 8-7-1986 మంగళవారం

కాన్సర్ నిపుణులనే బలిగొన్న కాన్సర్

కాన్సర్ నివారణలో జన్యు చికిత్స అత్యంత ప్రాముఖ్యాన్ని సంతరించుకొంటున్న ఈ తరుణంలో- జన్యువులలో మార్పులు తెచ్చి కాన్సర్‌ను ఎలా నిరోధించవచ్చు- అన్న అంశాన్ని కూలంకషంగా పరిశోధిస్తున్న పాశ్చర్ సంస్థ జన్యుశాస్త్ర నిపుణులు అనుకోని విధంగా కాన్సర్ వాత పడడం ఎందరినో ఆశ్చర్యంలోనూ ఆందోళనలోనూ ముంచి వేస్తోంది. ఎటువంటి కాన్సర్ సోకిందో పారిస్ అధికారులు వెల్లడించడం లేదు కాని ముగ్గురు పరిశోధకులలో ఇద్దరు మరణించినట్లూ మరొకరి పరిస్థితి అపాయకరంగా ఉన్నట్లూ వార్తలు మాత్రం అందుతున్నాయి. ఈ పరిశోధకులు 35-50 సంవత్సరాల మధ్య వయస్సు వారు.

కాన్సర్‌ని నిరోధించడానికి రేడియో ధార్మిక శక్తిగల పదార్థాలతో జన్యుచికిత్స జరుపుతూ కాన్సర్ అవిర్భావానికి మూలాలు అన్వేషిస్తూ ఆ పరిశీలనలోనే కాన్సర్ రాచానికి బలికావడం శాస్త్రజ్ఞుల దురదృష్టమే అయినా ఈ అంశం మరిన్ని సందేహాలకు తావిస్తోంది. కాన్సర్ మూలమేమిటో ఇంకవరకూ సరిగా అర్థం కావడం లేదు. రసాయనికాలవల్ల కాని, ఉష్ణవికిరణాలవల్లకాని, రేడియో ధార్మిక ప్రసారం వల్లకాని, వైరస్‌ల వల్లకాని ఈకాన్సర్ రావచ్చును. కాన్సర్ నిపుణులకు అనుకోకుండా కాన్సర్ సోకడానికి అతిప్రమాదకరమైన రేడియోధార్మిక కిరణాలను ప్రసారం చేసే భాస్వరము-33, గంధకము-35 కారణమై ఉండవచ్చునని ఊహించడంలో తప్పులేదు కాని, పాశ్చర్ సంస్థలోని వైజ్ఞానిక వేత్తలకు ఈ పాటి చిన్న విషయం కూడా తెలిసిఉండదని అనుకోవడానికి అస్కారంలేదు. పాశ్చర్ నిపుణులు అన్ని జాగ్రత్తలూ తీసుకొన్నట్లూ ఆ సంస్థలోని ప్రామాణిక పరిశీలకులు సార్వత్రిక ప్రమాణాలలోనే కూడి ఉన్నట్లూ స్పష్టంగా తెలిసివస్తోంది. ఇది వాస్తవమే అయితే పాశ్చర్ కాన్సర్ నిపుణులకు ఎందుకు వ్యాధి సోకినట్లు? రేడియోధార్మిక ప్రసారం వల్లేకాక యితరత్రాకూడా కాన్సర్ సోకడానికి అవకాశముందా! అనే ప్రశ్నలు ఉదయిస్తాయి.

పాశ్చర్ సంస్థలో కాన్సర్ నిపుణులే కాన్సర్‌కు బలికావడంపై దారితీసిన పరిస్థితులను సర్వంకషంగా పరిశీలించి ఒక నివేదికను రూపొందించడానికి పాశ్చర్ సంస్థలోనే పనిచేస్తున్న ప్రొఫెసర్ జాన్ వెర్నార్డ్ నాయకత్వంలో ఒక సలహా మండలి ఏర్పడింది. కాన్సర్ పూర్వాపరాలనుగురించిచదర్చించటంఅంతశేలక కాదనీ, కాన్సర్ గురించి మనకున్న అవగాహన బాల స్వల్పమనీ, కేవలం ఇరవై సంవత్సరాలనుంచే కాన్సర్‌ను గురించి అలోచన మొదలైందనీ జీన్ వెర్నార్డ్ ప్రకటిస్తూ నివేదిక సమగ్రంగా తయారు కావడానికి ఎక్కువ కాలం పట్టవచ్చని అన్నారు.

కొన్ని సంవత్సరాల క్రితం ఆర్సేనిక్ ప్రయోగశాలలో జన్యువుల గురించి పరిశోధించిన వారికి పెదరులో కణతులు ఏర్పడినట్లు 1970-1980 మధ్యకాలంనాటి పత్రికా ప్రకటనలు, ప్రభుత్వ ప్రకటనలూ తెలుపుతున్నాయి. బహుశా ఇప్పుడు పాశ్చర్ సంస్థలోని పరిశోధకులకు జలుబు ఇటు వంటి కణతులే ఏర్పడి ఉండవచ్చు! జన్యువులను రేడియోధార్మిక కిరణ ప్రసారానికి గురిచేసి మార్పులు కలుగ జేసే టప్పుడే అనుకోకుండా శాస్త్రజ్ఞులు సైతం ఆ విపరిణామానికి గురవుతున్నట్లు తోస్తుంది, అదే కాన్సర్‌గా వివరిస్తోందని అనిపిస్తుంది. అయితే తచ్చితంగా ఏ మాటా చెప్పడానికి వీలు లేదు.

జన్యుశాస్త్ర పరిశోధకులకు ఎన్ని రకాల జాగ్రత్తలు అవసరమో అన్నీ సమకూడాలి. ఏ ఒక్కటి లోపమైనా వారి ప్రాణాలే బలిఇవ్వవలసివస్తుంది. వీరికి ఉద్యోగ పరంగా మిగతా వారికి లేని కొన్ని రాయితీలను కల్పించడం ఎంతైనా అవసరం. శాస్త్రజ్ఞుల మరణం విషాదాన్ని కలిగించినా ప్రతి మరణం ఒక అద్భుతవిజయానికి తప్పక దారి చూపుతుంది.

డా॥ గుమ్మనూరు రమేష్‌బాబు

(గత సంచిక తరువాయి)

38 అయ్యో! ఎంతపని జరిగింది. ఈ సంగతి జయకు తెలుసునా? అంది ఆదుర్దాగా సైదేహి.

"చిన్నక్కకు తెలిస్తే కొంపలంటుకుంటాయి. ముందు మాక్కాస్త కాఫీలు" అన్నాడు బట్టలు మార్చుకుంటున్న రామకృష్ణ.

"అసలు ఎలాపడ్డావు?" అంది ఆసుమానంగా లలిత.

"మళ్ళీ పడి చూపించమన్నావా ఏమిటీ?" అన్నాడు నవ్వుతూ దార్యతో.

పెద్దమ్మ సాయంతో ఎలాగో స్నానం ముగించింది.

చీటికి మాటికి కాఫీ కావాలా? టేబుల్ వేసుకుంటాడా? నెప్పులు తగ్గాయా? అని ఆప్యాయంగా అడుగుతున్న ఆ అభిమానానికి తట్టుకోలేకపోతోంది సైదేహి మనసు.

తను తీసుకున్న నిర్ణయాలన్నీ ఒక్కపెట్టున ఎగిరిపోయినట్లయినాయి.

కొడుకుని తెచ్చి చూపించాడు రామకృష్ణ.

"అచ్చం నీమాదిరిగానే వున్నాడు" అంది.

ఒరేయి బాబు సతీష్! మీ నిన్నరా. తిరుపతి వెళ్ళిన సందర్భంగా గుర్తుగా కంటిబొట్టాలు తగిలించుకుంది చూశావా!" అన్నాడు నవ్వుతూ.

"వాల్లేండి మీ మాటలు మరీనూ" అంది కోప్పడుతూ లలిత.

రామకృష్ణ ఇంట్లో వారందరూ ఎలా గడిచిపోయినాయో సత్యకే తెలియదు.

రోజూ తప్పనిసరిగా వచ్చి ప్రత్యేకంగా తనకు ట్రీట్‌మెంటు చేస్తున్న మోతీమీద అభిమానం పెరిగింది సత్యకు.

శరీరానికి తగిలిన గాయాలు మానుతున్నా, మనసుమాత్రం వెనకటి విషయాన్ని గురించి ఆలోచించటం మానలేదు సత్యకు.

అసలు హైదరాబాద్ రాకూడదని తను ఎంతో చెబ్తుగావుంటే, ఈ యాక్సిడెంటవటం, ఎవరో పిల్చినట్లుగా పసుయానికి క్రిష్ణమూర్తయ్య కావటం, తన నిర్బంధకు తేవటం అంతా చింతగావుంది సత్యకు.

"అట్లుకూడా వర్ణాయంటే బాగా పెద్ద గాయమే అయివుంటుంది. జయకు ఫోన్‌చెయ్యరా క్రిష్ణా" అని తమ్ముడిని పోరుతూనేవుంది సైదేహి.

అలాగే అంటూనే వున్నాడతను.

అమోదెక్స్ రాస్తాను కాలు ఛాపు అంటున్న భర్త దగ్గరకు వచ్చిన లలిత- "ఆ పని నేచేస్తాను కానీ మీరువెళ్ళి స్నానంచెయ్యండి" అంది అతన్నుంచి వీసా లాక్కుని.

"వద్దక్కా- నేరానుకుంటానిటివ్వు" అంది ముఖమాటంగా సత్య.

"అయితే ఇంద" అని వీసా సత్య చేతికిచ్చి హడావిడిగా వెళ్ళింది లలిత.

తను వచ్చినప్పటికి, ఇప్పటికి లలిత ప్రవర్తనలోని తేడాను సత్య గమనించకపోలేదు. ఒకటికి రెండుసార్లు పిల్లవాడిమీద పెట్టి విసుక్కోవటం, రామకృష్ణ తనతో మాట్లాడుతుంటే కావాలని ఏదో పని చెప్పటం.

ఒక్కముక్కలో చెప్పాలంటే సత్య ఎంత తొందరగా వెడుతుందా అని వుంది లలితకు, తన తర్వాత ఆమె విషయంలో శ్రద్ధ తీసుకోవటం, తను రూమ్‌లో వుంటటం, ప్రతీదానికి దగ్గరుండి చెయ్యటం, ఆఖరికి బాత్‌రూమ్‌లో స్నానానికి కూడా సిద్ధంచేయటం, ఇవన్నీ చూస్తుంటే అయిష్టంగా వుంది.

ఇంకా తుంటుతూ నడుస్తున్న సత్యని చూసి "నెప్పి పూర్తిగా తగ్గలేదు. అమోదెక్స్ వర్జనంచేస్తే నెప్పి త్వరగా పోతుంది" అనంటున్న లలిత మాటలకు "అబ్బే వద్దు" అంది బంగారుగా సత్య.

"నీముఖం, ఎందుకలా బెదిరిపోతావు. అసలు నేను ఎన్నిసార్లు రమ్మన్నా మావూరు వచ్చావా? ఆ తిరుపతి దేముడి దయవల్ల, ఆయన నాయందుండే నీకే దెబ్బలు తగిలాయి. లేకపోతే మా ముఖాలు చూడటం ఇష్టంలేదిప్పుడా మీ వూరు వదలవుకదా" అంటూ వసువుగా కారుమీద కుంటు రాస్తుంటే ఇంకేం అవలేకపోయింది.

(ఇంకావుంది)

సంచలనం సృష్టించిన నామినేషన్లు

ఇటీవలే కాంగ్రెసు-ఐ పార్టీవారు ఒక న్యాయమూర్తికీ, ఒక ఐ.ఎ.ఎస్. అధికారికీ రాజ్యసభ టిక్కెట్లు ఇచ్చారు. మహారాష్ట్రలో జడ్జీగా ఉంటున్న శ్రీ భాస్కర్ మసోద్‌కర్ రాజ్యసభ ఎన్నికలో గెలిచారు కూడా. న్యాయమూర్తులు రాజకీయాలలోకి వెళ్ళరాదన్న నిబంధన ఎక్కడా లేదుకాని ఈ వ్యవహారం కొంత సంచలనాన్ని సృష్టించింది. కాంగ్రెసు-ఐ ఎంపిక విమర్శలకి గురి అయింది. జడ్జీలుగా ఉన్నవారు శాసన సభలలోనూ, మంత్రివర్గాలలోనూ కనిపిస్తూనే ఉంటారు. వీరిలో కొందరు పదవీవిరమణ చేసిన తరువాత రాజకీయాలలోకి ప్రవేశిస్తే మరికొందరు తమ ఉద్యోగాలకి రాజీనామాలు ఇచ్చి మరీ రాజకీయాలలోకి దిగారు. శ్రీ మసోద్‌కర్‌కి రాజ్యసభలో సభ్యత్వం ఎందుకు ఇప్పించినట్లు? ఆయన ఈ దేశంలోని రాజకీయ రంగానికి అపరిచితులేకదా? మాజీ ముఖ్యమంత్రి శ్రీ అంతూలే జడ్జీలకి ఇళ్ళస్థలాలు ఇప్పించినందుకు తీవ్ర విమర్శలకి గురి అయ్యారు. శ్రీ మసోద్‌కర్‌కి లభించినట్లే ఇంకా ఇతరులు కొందరికి ఏవయినా అవకాశాలు లభిస్తాయా?

మధ్యప్రదేశ్‌లో శ్రీ జోగి అనే అధికారిమీద కొన్ని ఆరోపణలు రావటంతో ఆ ఆరోపణలని పరిశోధించవలసినదిగా విచారణలు జరిపే ఒక శాఖని రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది. దీనినిబట్టి ఈ అధికారి కళంకాలుఏవీ లేనివారుకారని ఊహించవచ్చు. చివరికి ఆయన నిర్దోషి అని ఋజువు అయినా ఆపనిందపాలు అయినవారిని శాసనసభలకి పోటీ చెయ్యమనటం బాగా ఉంటుందా? భారతదేశంలో నిష్కళంకమయిన రాజకీయ జీవితాలుకల రాజకీయవాదులు చాలా తక్కువమందే కనపడుతారు. కొందరు రాజకీయవాదులు ఇతర రాజకీయవాదుల విషయంలో ఉదారంగా ఉంటున్నారని అనుకుంటే వోటరులు మయితం ఎన్నోరకాల ఆరోపణలకి గురిఅయినవారినే గెలిపిస్తున్నారు. ఈ పరిస్థితినిగురించి ఆందోళన చెందేవారు ఎందరు కాము నిష్కళంకంగా ప్రవర్తిస్తున్నారు? వోటరులు అయోమయంలో పడిపోయినా ఆశ్చర్యం లేదు. ఈ మధ్యనే ఆస్ట్రియాలో యూదుల విషయంలో దారుణంగా ప్రవరించిన వారితో సన్నిహితంగా ఉన్నవారుగా గుర్తించబడినవారే ఆ దేశం అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు.

హయిడల్ కేంద్రాలపై మొగ్గు

కొంతకాలంకింద దేశంలో జలవిద్యుత్ కేంద్రాలసంఖ్య మితిమీరిందని, వీటివలన అశించిన ప్రయోజనాలు కలగటం లేదని కొందరు అనేవారు. కొన్ని ధర్మల్ కేంద్రాలని తొందరపడి మూసివెయ్యటంవంటి చానలు పడక పనిచెయ్యని జల విద్యుత్ కేంద్రాలకి బదులు ధర్మల్ కేంద్రాలని వాడే అవకాశాలు తగ్గిపోయాయని ఇటువంటివారు అనేవారు. ఇప్పుడు చక్రం మళ్ళీ తిరిగి హయిడెల్ కేంద్రాల కొరత వచ్చినదనేమాట అధికంగా వినపడుతోంది. ధర్మల్ కేంద్రాల ఉత్పాదనశక్తికి తగినట్లుగా వాటి ఉత్పత్తి జరగటంలేదుట. ఉత్పత్తి కర్చులు నియతం పెరుగుతున్నాయని తెలుస్తోంది. భారతదేశంలో ధర్మల్ విద్యుత్ కేంద్రాలు సమర్థవంతంగా పనిచెయ్యటంలేదనేమాట ఇప్పటికి చాలా కాలంగానే వినపడుతోంది. కొన్ని కేంద్రాలు ఉత్పాదనశక్తిలో 70-80శాతం ఉత్పత్తి చేసేవి కొన్ని ఉంటే 25-45శాతం చేసేవి ఎన్నో ఉన్నాయి ఈ రకం లోటు కాకుండా విద్యుచ్ఛక్తి ప్రసారంలో నష్టాలు చాలా ఉన్నాయి. ప్రపంచంలో ఇంకెక్కడా ఇంతగా ప్రసార నష్టాలు లేవని నిపుణులు అంటూ ఉంటారు.

ఉత్పత్తి విషయంలో వెనుకబడిఉన్న కేంద్రాలని బాగు చేసేందుకు రు 500 కోట్లు పథకం ఒకటి తయారయింది. దీనిని అమలు చేసేందుకు నిధులు లేవు. హయిడెల్ కేంద్రాలనే అభివృద్ధిచేసినట్లయితే ఇంధనం కర్చు అంత లేకుండా ఉత్పత్తి పెరుగుతుందనేవాదం బలపడుతోంది. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ- కాశ్మీరు, సిక్కిమ్, అరుణాచల్ ప్రదేశ్‌లలో జల విద్యుత్ కేంద్రాలని అభివృద్ధిచేసే అవకాశాలు అధికం కనుక ఈ రాష్ట్రాలలో అటువంటి కేంద్రాలని సత్వరంగా నెలకొల్పటానికి సన్నాహాలు జరుగుతున్నాయి. కేంద్ర విద్యుత్ అధికార వ్యవస్థవారు 7924 మె.వా.శక్తికల 37 హయిడెల్ పథకాలని ఆమోదించారుట. ప్రస్తుతం గిరాకీ-సరఫరాలమధ్య 10000 మె.వా. తేడా ఉందని అంచనాలు వెయ్యబడ్డాయి. కొత్త జల విద్యుత్ కేంద్రాలు ఈ లోటుని భర్తీచెయ్యటానికి తోడ్పడగలవు. ఇదంతా ఎలాగ ఉన్నప్పటికి భారతదేశంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు సమర్థవంతంగా పనిచెయ్యటంలేదని మాత్రం గట్టిగా చెప్పవచ్చు.

పొగాకు రైతుల కష్టాలు

పశ్చిమయా పొగాకు రైతు కోసం ప్రభుత్వం వారు 'బహిరంగ వేలం' ద్వారా పొగాకు కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేసినందున, పంట పండించిన రైతు గిట్టుబాటుధరకోసంతనపదుకునే వేలంలో పెట్టుకోవటం జరుగుతుంది. వేలంలో పెట్టుపాట దారుడు పడుకున్న కొనుగోలు చేసి పైకం నిర్ణయించబడిన కాలంలో ఇవ్వడం జరుగుతుంది. ఈ పద్ధతి గత సంవత్సరం (1985) ప్రభుత్వంవారు ప్రవేశపెట్టారు. ఈ పద్ధతి వల్ల అటు రైతులకు, ఇటు వర్తక వ్యాపారులకు క్రయ విక్రయాలయందు పేచీలు రావడం లేదు. డబ్బు రైతులకు సకాలంలో అందుతోంది.

ఈ "వేలం" పద్ధతి ప్రవేశ పెట్టక ముందు అనగా 1985 సం॥ పూర్వం రైతులవద్ద నుండి కంపెనీలు పొగాకును కొనుగోలు చేయడం జరిగింది, ముఖ్యంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ప్రైవేటు యజమానులు తమ కంపెనీల ద్వారా రైతుల వద్దనుండి లక్షలు కేజువలపే పొగాకును కొనుగోలు చేశారు. అయితే, అప్పటి నుండి ఇప్పటి వరకు రైతులకు డబ్బు కొన్ని కంపెనీలు ఇవ్వలేదు. పొగాకు కంపెనీ యజమానుల వద్ద నుండి పొగాకు తిరిగి రైతు తీసికోవాలంటే జరిగే పని కాదు. ఇటీవల కాలంలో కొన్ని కంపెనీల వారు తమ వద్ద నున్న పొగాకును పెచ్చుధరకు అమ్ముకొని, తాము ఏమీ లాభం పొందలేక పోయామని చెప్పుచూ రైతులకు ఇవ్వవలసిన అసలు బాకీలోనే 40 శాతం తగ్గించి ఇస్తామని, కావలిస్తే తీసికోండి లేకపోతే అదీ ఇచ్చేది లేదని దబాయించి రైతులను లొంగదీసుకోవడానికి చూస్తున్నారు. నిజంగా గత మూడు సంవత్సరాల పైబడి రావలసిన పైకం సకాలంలో రైతులకు అందక పోవడంవల్ల తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల్లో కొంతమంది పొగాకు రైతులు ఆత్మ హత్యలకు పాల్పడడం కొన్ని కుటుంబాలు ఆర్థిక దుస్థితిలో పడమరం కావడం జరిగింది. వడ్డీలు విపరీతంగా పెరిగి భార్యమెడలో బంగారం బాకట్టు పెట్టుకొన్న రైతు ఆ బంగారాన్ని తిరిగి చూడలేకపోయాడు రైతుల పరిస్థితులు ఇవి అని చెప్పడానికి వీలులేదు.

ప్రభుత్వంవారు తక్షణమే రైతులకు బాకీలు ఉన్న పొగాకు కంపెనీల వద్ద నుండి పొగాకు స్వాధీనం చేసుకోవాలి. రైతులకు ఇచ్చిన వోచర్లు, దోశెస్లు, ఇతర కొనుగోలు కాగితాలు పరిశీలించి, అక్రమాలకు, అన్యాయాలకు దిగజారిన కంపెనీ యజమానులకు కఠిన శిక్షలు విధించే విధంగాను, రైతులకు న్యాయం జరిగే విధంగాను ప్రభుత్వ అధికారులు వ్యవహరించాలి.

— వెంపాటి వెంకట్రామారావు
(రామచంద్రపురం)

లేఖలు

ఎ.పి.యస్.ఆర్.టి.సి.

అయ్యా, 20-6-86 తేదీనగల ఆంధ్రపత్రికలో ఏ.పి.యస్.ఆర్.టి.సికి సంబంధించిన 'ట్రాఫిక్ అప్రెంటీస్' ఉద్యోగాల నియామకం కోసం ప్రకటన వేసారు. అందులో దరఖాస్తుపారంకూడా వేసారు. బాగానేవుంది, కాని దరఖాస్తు పారంగూడా అంగీకరించవలసిందిగా పత్రికలకి ఇచ్చిన దరఖాస్తుపారాన్ని విడిగా తయారు చేసి పంపమని ఒక వరకు విడించారు. కాని ఆ వరకు ఏమంత సమంజసంగా లేదు. ఎందుకంటే అంతమంది పత్రికల కొని అందులోవున్న దరఖాస్తు పారాన్ని కత్తిరించి పంపాలంటే తప్పని సరిగా ఒక వార్తా పత్రికను కొనవలసిన పనే. మిగతా ఉద్యోగ ప్రకటనలకు ఇట్లాంటి వరకు ఎక్కడా విధించరు. కావున అధికారులు ఈ విషయాన్ని తిరిగి పరిశీలించి వార్తాపత్రికలకి ఇచ్చిన దరఖాస్తు పారాన్ని చేతితోగాని పైవుతేసినగాని పంపండి అని ఒక ప్రకటన వార్తాపత్రికలలో ప్రకటిస్తారని ఆశిస్తున్నాను.

బుద్ధేపు సత్యనారాయణ రెడ్డి, బెల్లంపల్లి ఇబ్రాహీంపురం, శ్రీరాజరాజేశ్వరి-582312.

అరిపోని అగ్నిగుండం

అయ్యా, మన పంజాబ్ రాష్ట్రంలో టెర్రరిస్టుల వల్ల అక్కడి అల్పసంఖ్యాకులు ముఖ్యంగా హిందువులు పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్ళవలసి వచ్చింది. పంజాబ్‌కు పంజాబీలే యిచ్చినా ఈ సామూహిక హిందూ హత్యాకాండ ఆగదు! దీనికి కారణం కేంద్ర ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వముల అసమర్థత అని వేరే చెప్పే పనిలేదు! మన దేశంలో ఔరంగజేబు పిల్లలు గొరిగినట్లు కమీషనులపై కమీషన్‌లు వేస్తే కేంద్రం బలహీనతేగా అవిస్తుంది గానీ! సమర్థతకాదు.

అసలు కారణం వారిగా రాష్ట్రాలు ఏర్పాటు కాకూడదు, మనమంతా భారతీయులం అనే భావన కల్పించాలంటే దేశాన్ని 5 ప్రాంతాలుగా విభజించి పాలన సాగించాలి. తుల, మధ, ప్రాంత భావనలు వర్ధనే రాజకీయ వాదులు పార్టీల వారీగా వెనుకబడ్డ జాతులు, కులాలుగా విడగొడుతూ ప్రజల్ని రెచ్చ గొట్టటము మానుకోవాలి.

డా. డి. ఎల్. నరసింహారెడ్డులు. చాత్రా, గుంటూరు 522 003

వింత రేట్లు

అయ్యా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థవారి దర 8.మి. 9 పైసలు ఉన్నది. రాయదుర్గం నుంచి బళ్ళారికి 62 కి.మి. అగును. ఈ 62 కి.మి.కు రు 5-25 పైసలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వపు దర ప్రకారం 62 కి.మి.లకు రు 4-66 పైసలు అగును.

రాయదుర్గం నుండి పోసలపురంనకు 26 కి.మి అగును. ఈ 26 కి.మి లకు రు 2-60 పైసలు వసూలు చేస్తారు. పోసలపురం నుండి బళ్ళారికి 26 కి. మి. అగును. ఈ 26 కి.మీకు రు 2-60 పైసలు వసూలు చేస్తారు. ఈ రెండు మొత్తంలు కలిపిన రు 5-00 అగును. కాని రాయదుర్గం నుండి బళ్ళారికి టికెట్టు తీసుకుంటే రు 5-25 పైసలు తీసుకొంటారు.

సగం సగం దూరానికి రెండుసార్లు తీసుకుంటే రు 5-00 అగును. అలా కాకుండా రెండుసార్లు తీసుకుంటే పైసాసిం అట్లకు 0-25 పైసలు మిగులు ఉన్నది

ఎస్. జరీల్, ఇంటినెంబరు 17/157 రాయదుర్గం. (అనంతపురం)

విశ్వనాథ్‌గార్కి ....

అయ్యా! నేటి సినిమాలలోని పాటలు ద్వంద్వార్థాలు కలిగి వుంటున్నాయి. కథ ఏమాత్రం ఉండటంలేదు. ప్రతీ సినిమాలోను నెక్సీ నటీనటులను మాత్రం చూపిస్తున్నారు. అందుకే ప్రేక్షకులు కుటుంబ సమేతంగా చూడటానికి సంకోచిస్తున్నారు. "మూడు పూవులు ఆరు కాయలు" అన్న సామెత ప్రకారం ఈ నాటి సినిమాలను మూడు పైట్స్ ఆరు పాటలతో ముగిస్తున్నారు.

ఇటువంటి ఈ సినిమా రంగంలో విశ్వనాథ్ వంటి మన్నన దర్శకులు ఉండటం మన అదృష్టం. ఈయన నిర్మించిన అనేక సినిమాలు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. నాడు స్వాతి ముత్యం నేడు సిరివెన్నెల చిత్రాలు కూడా ప్రజల మనస్సులో అజరామరంగా ముద్ర వేసుకొన్నాయి. వీరి ప్రతీ సినిమా కుటుంబ సమేతంగా చూడతగ్గది. అందుకే విశ్వనాథ్‌గార్కి నా అభినందనలు తెలుపుకొంటున్నాను.

వెల్దాటి సత్యనారాయణ, పెనుమర్రు, పోడూరు తాలూకా-534 268

నాగార్జున విశ్వవిద్యాలయ ఎమ్.ఎ. అప్లికేషన్ల గడువు

అయ్యా. నాగార్జున విశ్వవిద్యాలయము వారి బి. ఎ. పరీక్ష పరిణామ 26-6-86న కొన్ని పత్రికలలో ప్రకటించబడినది. కొన్ని పత్రికలలో ప్రకటించబడలేదు. విద్యార్థులు విచారించగా, కళాశాలకు మార్కుల లిస్టు రానేదని చెప్పబడుతున్నది. మార్కులు లిస్టులో ఉదహరించబడవలసి యున్నవి. కనుక అధికారులు మార్కుల లిస్టు కళాశాలకు పంపబడిన తేదీ లగాయతు ఒక వారం రోజులు విద్యార్థులు అర్జీలు పంపుకునే అవకాశమిచ్చుట న్యాయము. జూలై 15వ తేదీ వరకు, గడువును పొడిగించవలసినదిగా కోరుచున్నాను.

పైడిపాటి కుబ్బారావుగారు, పైడిపాటి నగర్, విజయవాడ - 520004.

సమస్యలు

అయ్యా! మార్గాపురం(పెనుమర్రు)లో రోడ్ గతుకులతోనూ, వెడల్పు తక్కువతోనూ ఉంటుంది. రవాణా ప్రయాణికులకు ఒకవైపు 'పంటకాల్వ' మరియొక వైపు 'కొలుపు' దేనిలోనైనా పడే అవకాశాలు ఉన్నాయి. ఇక బస్ సౌకర్యం లేని మాట చెప్పనవసరమే లేదు.

చాలామంది కార్మికులు పొడుగూడు వెళ్ళి పనిచేసుకుంటారు. చేనేత కార్మికులు 'నూలు'కోసం సమీపంలో ఉన్న పట్నానికి వెళ్ళవలసి ఉంది.

కె. వి. వి. సత్యప్రసాద్, (బి.పి.)III, పెనుమర్రు - 534 268 ఆత్మకూరు - 534184

నిటిబస్సులు పెంచాలి

అయ్యా. విజయవాడ గాంధీనగర్ సెంటర్‌నుండి "సున్న" వెళ్లే బస్సులు చాలక ప్రయాణీకులు అనేక యిబ్బందులకు గురవుతున్నారు. ఎప్పుడూ రద్దీగా వుండే యీ రూటు బస్సులు ఎంత కిక్కిరిసినవున్నా- ఆగవు. అట్లాలేకుండా మరింతగా కిక్కిరిసి ఎక్కిస్తున్నారు. పాయకాపురం, ప్రకాశనగరం, అమెరికన్ అప్లికేషన్లలో అసలు విపరీతంగా పెరగడం- బస్సులు పెంచకపోవడం తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. పైపుల రోడ్డునుండి నిలిచివేసే నెం. 16, 33 బస్సులను 'పాయకాపురం' వరకు పెంచితే కాస్త సౌలభ్యంగా వుంటుంది. అంతేగాక- అదనంగా మరో 4 సిటీ బస్సులన్నా పెంచవిదే ప్రయాణీకుల యిబ్బందులు గట్టెక్కవు. కలెక్టర్ సత్వరచర్య తీసుకోకపోతే, రవాణా ప్రజలు ఉద్యమించక మానరు. అలాగే 'బుడమేరు వంతెన' వెడల్పు గురించి తగు సరిదిలనలు జరపాలి.

వి. కాశన (పాయకాపురం స్థిర నివాసులు), బర్మా కాలనీ, విజయవాడ-15.

వ్యాసాలు

అయ్యా. మన పత్రికలో అందరికీ న్యాయం (స్థిరకలో జూన్ 12న కొత్తగా జర్నలిజం చేపట్టేవారికి ఉపయోగపడే "అవసరాలకు ఏవడు పరిచయగలదు", జూన్ 26న "మనిషి ప్రవర్తనలో ప్రతి ఏసీ నేరం కాదు" అనే వ్యాసాలు అందించిన పోతుకూచి సాంబశివరావు గారికీ, ప్రచురించిన మీకు నా కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజా మనుగడకు, దేశ ప్రగతికి ఉపయోగపడే మరిన్ని వ్యాసాలు ఆయా సెక్షన్లు ఉదహరించుతూ పాఠకులకానికి మన పత్రిక ద్వారా అందించుతారని ఆశిస్తాను.

తొన్నల జనేశ్వరరావు. బస్టాండు ఆత్మకూరు - 534184

ఉత్తరకాండ

-యమిశిల పద్మజాప్రసాద్

19వ సర్గ

ఉత్పత్త్యతే జలేహ్యస్మిన్ ఇక్ష్వాకూణాం మహాత్మనాం
రామో నాశరతి కృమధ్యే ప్రాణాన్ హాతిష్యతి 30

మహాత్ములైన యీ యిక్ష్వాకుల వంశమందు దశరథ నందనుడు రాముడు అనే పేరుగలవాడు ఉదయించి నీ ప్రాణాలు తీస్తాడు.

తతో జలధరోదగ్రః వాదితో దేవ దుందుభిః
తస్మిన్నుదాహృతే వాపే పుష్ప వృష్టిర్నిపాత్యతా 31

అలాగు అనరణ్య మహారాజు శాపవాక్కు పలకగా దానిని బలపడుస్తూన్నట్టు ఆ క్షణమందు వాన మేఘం ఉరిమినట్టు దేవ దుందుభి మ్రోగింది. మింటనుంచి పూవాన కురిసింది.

తస్య రాజా రాజేంద్ర! గతస్యాసనం త్రివిష్టపం
స్వర్గతే తస్మిన్ రాజర్షౌ తస్మిన్ రాక్షసపోషణపర్వత 32

తదుపరి ఆ రాజు తనువు చాలించి స్వర్గానికి వెళ్ళగా ఆ రాక్షసుడు అటు నుంచి మళ్ళాడు.

— : ఇది 19 వ సర్గ : —

(సశేషం)



దినఫలం

8-7-1986 మంగళవారం శకః సం 1908 . ఆషాఢం 17

మేషం: ఉదయాన్నే గ్రహిస్తారు సాయంకాలం ఏదో మేలు చేకూరుతుంది కుటుంబంలకు అవకాశమున్నది. బంధుప్రీతికి అవకాశమున్నది.

వృషభం: గ్రహించండి. మారిన మిత్రులవలన సహాయం లభిస్తుంది. ధనదాయమున్నది. మాటకు విలువ చేకూరుతుంది. స్థితియందు మేలైన మార్పురావచ్చు.

మిథునం: బాలమంది బిల్లు మారగలరు. కొందరు సొంత గృహనిర్మాణ యత్నాలకు దిగగలరు. గ్రహించండి. అన్ని వ్యవహారాలు ఆనందదాయకంగా జరుగుతాయి.

కర్కాటకం: వ్యవహారరీత్యా మేలైన దినం. ఉత్తముల స్నేహం లభ్యం కాగలదు. పోయిన వస్తువులు సేకరించుకొనుటకు అవకాశమున్నది.

సింహం: వస్తువులు, వాహనం సేకరించుకొనుటకు సదవకాశాలు లభ్యం కాగలవు. కాని వాటి సహకారం పన్నిపాతులు కాగలరు. గ్రహించండి.

కన్య: వ్యవహారరీత్యా అనుకూలం. వ్యాపారం సాంగంగా సాగిపోతుంది. వ్యాపారాన్ని యింకా వృద్ధిచేయుగల మార్గాలు ఏర్పడుతాయి.

తుల: ప్రయాణం చేయవలసిన అగత్యం కొందరకు. కుటుంబాన్ని గూర్చిన ప్రస్తావనలు కొందరకు. విలువగల వస్తువులు సాధించుట కొందరకు చెప్పవచ్చు.

వృశ్చికం: నూతనవ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. కొందరు నూతన వ్యాపారం చేయాలని ఆశించటం జరుగుతుంది. ఆదాయంకూడా చెప్పదగినదే. అప్పులవారి వత్తిడికూడా చెప్పవచ్చు.

ధనుస్సు: రాజకీయంగా అనుకూలంగాలదు. వృథాశ్రమతో కాలక్షేపం చేయరాదు. గ్రహానుకూలతలేని సమయాన మౌనంగా ఉండటం మేలుగాదు.

మకరం: ప్రతికరంగాన పె

విశాఖజిల్లా గిరిజన ప్రాంతాల ప్రగతికి కృషి

విశాఖజిల్లా అభివృద్ధి ప్రణాళికలో గిరిజన ప్రాంతాలకి ప్రత్యేక ప్రాధాన్యం వుంది. కారణం జిల్లాలో 56 శాతం ప్రాంతం గిరిజన ప్రాంతం. విశాఖజిల్లా మొత్తం వైశాల్యం 11,167 చ॥కి॥మీ॥ వుండగా అందులో 6,298 చ॥కి॥మీ॥ గిరిజన ప్రాంతం. విశాఖజిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు, 19 పంచాయతీ సమితులు, 42 రెవెన్యూ మండలాలు వున్నాయి. ఇందులో పాడేరు రెవెన్యూ డివిజన్ గిరిజన ప్రాంతాలకి పరిమితం అయివుంది. పాడేరు రెవెన్యూ డివిజన్‌లో 8 పంచాయతీ సమితులు 11 రెవెన్యూ మండలాలు వున్నాయి. 1981 సెన్సస్ ప్రకారం విశాఖజిల్లా జనాభా 35,16,474 ఇందులో ఏజన్సీ ప్రాంతంలో వున్న జనాభా 3,57,140 మాత్రమే. జిల్లా మిగిలిన ప్రాంతాలలో పరవరపు కిలో మీటరుకి జనాభా 230 వుండగా, ఏజన్సీ ప్రాంతంలో మాత్రం పరవరపు కిలో మీటరుకి 56 జనాభా వున్నారు.

తూర్పుకనుమలుగా దేశంలో పరిగణించబడుతున్న ప్రకాశం గిరిజన ప్రాంతం సముద్రమట్టానికి సగటున 2000 అడుగుల ఎత్తున తగిలివుంది. ప్రస్తుతానికి కొన్ని ప్రాంతాలలో మాత్రం 3600 వరకూ ఎత్తువుంది. విశాఖజిల్లా గిరిజన ప్రాంతాలలో మిక్కిలి ఎత్తయిన పర్వతశిఖరం కాకారం అనే పేరుకలిగిన పర్వతం. దీని ఎత్తు 4545 అడుగులు. గిరిజన డివిజన్‌లోవున్న పంచాయితీ సమితుల పేర్లు: పాడేరు, హుకుంపేట, పెదబయలు, ముంచింగిపుట్, గంగరాజుమాడుగుల, చింతపల్లి, అనంతగిరి, కొయ్యూరు, అరకు. జిల్లా ఇతర ప్రాంతంలో పదువుకున్నవారు 27 శాతం వుండగా, గిరిజనప్రాంతాలలో పదువుకున్నవారి శాతం 6 వుంది.

విశాఖజిల్లాలో గిరిజనుల సమగ్ర ప్రగతికి 4-12-1975 తేదీనుంచి సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ" పనిచేస్తున్నది. ఈ సంస్థలో గిరిజన సమితులలోని గిరిజనులేతరుల, పరిధరాలలోని సమతల ప్రాంతాలలోవున్న మరి 86 గ్రామాలలో వున్న గిరిజనుల ప్రగతికికూడ పరవరకాల పరవరకాలు రూపొందింది అమలు పరస్తున్నది. ఈ సంస్థ పరిధిలో 8 52 గ్రామాలువున్నాయి.

విశాఖ గిరిజన ప్రాంతాలలో 512 వేల హెక్టార్లభూమివుంది. ఇందులో 456 వేల హెక్టార్లభూమి అటవీశాఖ క్రింద వుంది. సాగుచేస్తున్నభూమి 60 వేల హెక్టార్లు. ఇందులో 22 వేల హెక్టార్ల భూమికి మాత్రమే నీటి అధారం వుంది. మిగతా భూమి వర్షాధారం మాత్రమే. మొత్తం సాగుచేస్తున్నభూమిలో 31,266 హెక్టార్లు వరి సాగుక్రింద, 12000 రాగిసాగుక్రింద 4500 జొన్న సాగుక్రింద, 3,500 గంటి సాగుక్రింద వుంది.

గిరిజన జనాభా 3,57,474 మాత్రమే అయినా ఈ జనాభాలో 28 తెగలవారు వున్నారు. ఇందులో ముఖ్యమయిన తెగల జనాభా:- ఒగతెగ (84,179). కొండదొరలు (66,710). గొండులు (36 366) కొండకాపులు (29,365) కాల్బీలులు (28 505). కోటియాలెంతో (18,700). కమ్మర (18,151) పోర్జాలు (14,588). గదబలు (14,463). ముఖదొరలు (12,866). వీరుకాక అయిదు వేలకి తక్కువ జనాభా కలిగిన తెగల పేరు:- చెంచులు, తులియాలు, మాలేలు, మన్నెదొరలు, జాతపులు, కొండరెడ్లు, కోయలు, నాయకులు, రెడ్డిదొరలు, సవరలు, యానాదులు, యిరకలవాళ్ళు వున్నారు. వీరుకాక, తమ తెగ ఏదో చెప్పలేని 2,666 మంది గిరిజనులుకూడా వున్నారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, గిరిజనుల సంక్షేమ పథకాలకి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది. 1980-86 సంవత్సర ప్రారంభంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రారంభనిలువ రు. 58.26 లక్షలు వుండగా రు. 77.70 లక్షలు సహాయం అందించబడింది. మొత్తం రు. 135.96 లక్షలలోనూ 1985-86లో వివిధ పథకాలకు రు. 127 లక్షలు ఖర్చుచేయడంజరిగింది.

-(ఆంధ్రపత్రిక విశాఖ ప్రతినిధి)



విశాఖజిల్లా గిరిజన ప్రాంతాలలో "ప్రగతిపథం" క్రింద అనేక పథకాలు చేపట్టబడుతున్నాయి ఒక గిరిజన గ్రామానికి వచ్చిన "ప్రగతిపథం" వ్యాను, వ్యానుముందు గిరిజన స్త్రీలు చిత్రంలో వున్నారు.

శిరగారపల్లిలో సుబ్బారావుకి సన్మానం

పాంకొల్లు, జులై 7: ఇక్కడకు సమీప శిరగారపల్లి గ్రామంలో మొగల్తూరు సమితి అధ్యక్షులు శ్రీ కొండవీటి సుబ్బారావును ఘనంగా సన్మానించారు. ఈ సభకు మాజీ శాసనసభ్యులు శ్రీ వర్తి నీడి సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు సర్పంచ్ శ్రీ చిలుకూరి బాపిరాజు స్వాగతం చెప్పారు. శ్రీ కొండవీటి తనకు జరిగిన సన్మానానికి జవాబిస్తూ, తన ప్రోత్సాహంతో వివిధ గ్రామాలలో 42 చెరువులు, 160 నూతులు, వంద బోరింగ్ పంపులు, 9 వంతెనలు విజయవంతంగా నిర్మించటం జరిగిందని చెబుతూ సమితిలో సర్పంచ్ శ్రీ బాపిరాజు ఎక్కువ పనులు చేయించుకొని ప్రథమ స్థానం పొందినందుకు అభినందనలు తెల్పారు.

శ్రీమతి పరకాల కాళికాంబ, బి. డి. ఓ శ్రీ దాలకృష్ణ, శ్రీ టి. రవీంద్రవర్మ, శ్రీ ఎ. బాబూరావు, శ్రీ యం. వెంకట నారాయణ శ్రీ హనుమంతరావు ఉపన్యసించారు. (క)

నల్లాకులవారిపాలెం చెరువు త్రవ్వకంపై ఆరోపణ

అన్నవరప్పాడు, జులై 7: పెరవలి మండలంలో గల నల్లాకులవారిపాలెంలో జిల్లా కలెక్టర్ అనుమతిలేకుండా ఏడు ఎకరాల 24 సెంట్లు విస్తీర్ణంలో చెరువులు త్రవ్వుతున్నారని, వీటివల్ల క్రింది రైతులకు నీరు సక్రమంగా అందదని ఈ విషయమై స్థానిక మండలాధికారికి తెలియపర్చగా, గ్రామస్థులు మండలాధికారి జిల్లా కలెక్టర్‌కి తెలియపర్చారని తెలుగుదేశం మండల కార్యదర్శి యం. పోతురాజు తెలిపారు. పై చెరువును త్రవ్వుతున్న పొలంను ఆ గ్రామప్రజలు సుమారు 140 మంది ఇండ్లస్థలాలైతే అరు మాసాలు క్రితమే దరఖాస్తులు పెట్టుకొన్నారని, ఆ కారణంగానే ఈ చెరువులను త్రవ్వుతున్నట్లు పోతురాజు ఆరోపించాడు.

సంబంధిత అధికారులు, కలెక్టర్ ఈ త్రవ్వకాలను నిలుపుదల చేయించాలని పోతురాజు కోరుతున్నారు. (క)

పెరవలిమండల కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు

అన్నవరప్పాడు, జులై 7: పెరవలి మండల కాంగ్రెసు (ఐ) అధ్యక్షులుగా శ్రీ కె. ఉదయభాస్కర్‌రావు, కార్యదర్శిగా శ్రీ వై. నాగరాజ్ యిటీవల ఏకగ్రీవంగా ఎన్నికైనారు. (క)

కనిగిరి రాజకీయాల్లో కొత్త మలుపు?

కనిగిరి, జులై 7: ప్రకాశంజిల్లాలో కనిగిరి ప్రాంతం అన్ని రంగాలలో వెనుకబడివున్నా ఒక్క రాజకీయరంగంలో మాత్రం ముందంజలో ఉంది. ఈ నియోజకవర్గానికి "తెలుగుదేశం" పార్టీ తరపున ఎన్నికైన శ్రీ ఎం. కాశిరెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం లభించింది. యింతకాలం ఆ పార్టీకి బలమైన ప్రత్యర్థిగా ఇండిపెండెంటుగా ఒక గ్రూపుకు నాయకత్వం వహిస్తూ సమితి అధ్యక్షుడుగా ఉన్న శ్రీ ఇరిగినేని తిరుపతి నాయుడు పదవి కాలం పూర్తయింది.

కాంగ్రెసు నాయకుడు యీ ప్రాంతానికి చెందిన శ్రీ పులి వెంకటరెడ్డికి కేంద్ర ఖాదీ కమీషన్ డైరెక్టరు పదవి లభించటవలన యిక్కడ రాజకీయాలు క్రొత్త వరవడి తొక్కుతున్నాయి, నిన్న మొన్నటి వరకు శ్రీ తిరుపతి నాయుడు ప్రక్కనవున్నవాడు మంత్రి శ్రీ కాశిరెడ్డి ప్రక్కనచేరటం, అదే విధంగా తెలుగుదేశంపార్టీకి సన్నిహితుడుగా కనపడుతున్న కొంతమంది కాంగ్రెసు ఎన్నికల సమయానికి అటు శ్రీ ఇరిగినేని గ్రూపుకుగాని, లేదా ఇటు కాంగ్రెసు ప్రక్కకుగాని వెళ్ళవాడుకూడావున్నాడు.

కాంగ్రెసుకు బలమైన ప్రాంతంగా వున్న చంద్రశేఖరపురం మండలంలో ఆ పార్టీకి సరియైన నాయకత్వ లోపం కారణంగా అక్కడ తెలుగుదేశం బలం పుంజుకుంటోంది. వెలిగండ్ల మండలంలో ఆ పార్టీని ఎదుర్కొనే స్థితి ఎవరికీ లేదు. కనిగిరి మండలంలో కాంగ్రెసు బలానికి శ్రీ ఇరిగినేని వర్గం చేయూతనిచ్చినా తెలుగుదేశం బలం తగ్గకపోవచ్చు. కారణం మార్క్సిస్టుపార్టీ బలం తెలుగుదేశానికి లభించటం, సమితి మాజీ అధ్యక్షులు శ్రీ పర్నా వెంకయ్యనాయుడు వర్గంకూడా తెలుగుదేశానికి మద్దతు నివ్వడం.

పామూరు, చెర్లోపల్లి మండలాలలో తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా ఇండిపెండెంటు గ్రూపు నాయకుడు శ్రీ ఇరిగినేని బలమైన వర్గాన్ని ప్రస్తుతం వరకు నిలబెట్టుకొని వున్నాడు. ఆయన కాంగ్రెసులో చేరవచ్చునని భావిస్తున్నారు. అంతేగాక ప్రస్తుత పరిస్థితులలో సి.పి.ఐ., సి. పి. ఎం. జనతా పార్టీల మద్దతు తెలుగుదేశానికి మైనస్‌పాయింటయింది.

హనుమంతునిపాడు మండలంలో కాంగ్రెసుకు అభ్యర్థి నియామకంపైనే గెలుపు ఆధారపడి వుంది.

తెలుగుదేశానికినాయకత్వంవహిస్తున్న వారిలో మంత్రి శ్రీ కాశిరెడ్డి, పర్నా వెంకయ్యనాయుడు, శ్రీ నూరా పాపిరెడ్డి (సి.పి.యం.మాజీఎం.ఎల్.ఏ)ముఖ్యులు. కాంగ్రెసు కేంద్ర మాజీ మంత్రి శ్రీ పి. వెంకటరెడ్డి, మాజీ యం. యల్. ఏ.శ్రీ వి. రామసుబ్బారెడ్డి శ్రీ వి. పిచ్చిరెడ్డి (సమితి మాజీ ప్రసిడెంటు) శ్రీ ఎం. ప్రభాకరరావు (అడ్వకేటు) మరియు శ్రీ ఇరిగినేని మద్దతు ఉన్నట్లు తెలుస్తోంది. (వి)

కొత్తపేట ఆస్పత్రికి ప్రసూతి భవనం

కొత్తపేట, జులై 7: స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి శ్రీల కొరకు నిర్మించిన ప్రసూతిభవనం (పురిటి వార్డు)కి రోటరీ అధ్యక్షులు శ్రీ బండారు బుచిసయ్యం (చైర్మన్) ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

నాటి సభలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డా॥ కె. ఆంజనేయులు, రోటరీ కార్యదర్శి శ్రీ రణికెళ్ళ సత్యనారాయణశాస్త్రి, మాజీ అధ్యక్షులు శ్రీ శ్రీమాకళ్ళపు సత్యనారాయణ మూర్తి (అడిటర్), రోటేరియన్స్ శ్రీ కోట్ల కృష్ణమూర్తి, శ్రీ కూచిమంచి కాత్యాయిని శర్మ, లేడీ డాక్టరు కాంతానాయుడు మున్నగువారు ప్రసంగించారు.

ఈ భవన నిర్మాణానికి అయిన రు. 45 వేలు రోటరీ క్లబ్ కార్యదర్శి శ్రీ రణికెళ్ళ సత్యనారాయణశాస్త్రి విరాళంగా ఇచ్చారు

స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి బదిలీ అవుతున్నట్లు విశ్వసనీయంగా తెలియడంతో ఈ ప్రాంత ప్రజలలో ముఖ్యంగా రోగులలో కలవరం బయలుదేరింది. డా॥ ఆంజనేయులు కొత్తపేటకు వచ్చిన తరువాత ఆసుపత్రి చుట్టు ప్రహరీగోడ, లోపలి భాగంలో కొబ్బరి మొక్కలు, తక్కువ ఫీదోట వీటన్నింటిని మించి ఆసుపత్రి అన్నివిధాల అభివృద్ధి చెందింది. ఇక్కడ రోగుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుటవలన రోగుల సంఖ్య విపరీతంగా పెరిగి ఆసుపత్రి సౌకర్యాలు పెంచవలసిన అవసరత ఏర్పడింది. దాదాపు వంద గ్రామాల ప్రజలు-ముఖ్యంగా కాకినాడకు వెళ్ళవలసిన రోగులనుకూడ ఇక్కడ అత్యంత సమర్థవంతంగా శస్త్రచికిత్సలు చేయుటవలన ఇక్కడ రద్దీ పెరిగింది. ప్రత్యేకించి సమర్థవంతంగాను విజయవంతంగాను శస్త్రచికిత్సలు చేసి రోగులను కాపాడుతున్నందువల్ల డా॥ ఆంజనేయులని దైవ సమానంగా ఇక్కడ ప్రజలు భావిస్తుంటారు. అటువంటి డాక్టరు బదిలీ అయారన్న వార్తను విని ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. (క)

చిన్న పత్రికల మహాసభ: కలహ చర్చకు పరిమితం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, జులై 7: రాష్ట్ర తెలుగు చిన్నపత్రికల సంఘంవారు ఇక్కడ ఏర్పాటుచేసిన "అఖిలభారత చిన్నపత్రికల మహాసభలు" రాష్ట్ర సంఘ అధ్యక్ష కార్యదర్శులమధ్య చెలరేగిన అంతర్గతకలహాలదర్శకి పరిమితం అయి ముగిశాయి. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఈ మహాసభలకి హాజరు అవలేదు. ఈ మహాసభలకి సభ్యులు ఎవరూ హాజరు అవరాదని, అధికారులు ఎవరూ సహకరించ రాదని చాలామందికి రాష్ట్రసంఘం అధ్యక్షులు వుత్తరాలు వ్రాశారని కార్యదర్శి శ్రీ కొంకేపూడి ప్రసాద్ తెలియచేశారు.

కార్యదర్శి శ్రీ కొంకేపూడిని పదవి నుంచి తొలగించినట్లు అధ్యక్షులు ఇటీవల పత్రికల్లో ప్రకటించిన ఒక ప్రకటనపై తర్కం ప్రారంభం అయింది. శ్రీ కొంకేపూడి ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, శేషలం అడుగుకు సభ్యులకనిని కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా వుంది. హైదరాబాద్‌లో జరిగిందని చెప్పబడుతున్న ఈ సమావేశ వివరాలు చిత్తూరు జిల్లా పుంగనూరునుంచి పత్రికలకి అందడం మరింత హాస్యాస్పదంగావుంది అని అన్నాడు. "ఇదంతా పదవీ వ్యామోహ సరులకుట్ర" అని కూడా శ్రీ కొంకేపూడి అన్నాడు.

మహాసభకి శ్రీ పుల్లాళ్ళ శ్రీరామమూర్తి(ఎడిటర్-టీచర్ పేపర్స్) అధ్యక్షత వహించాడు. ఆయన ప్రసంగిస్తూ, తాను ప్రతినిధిగా సభకి రాలేదని సంఘ అధ్యక్షులు ఈ సభకి తనని పరిశీలకుడుగా వెళ్ళమని కోరగా వచ్చానని ఇక్కడ సభ్యుల కోరిక మేరకు సభకి అధ్యక్షత వహిస్తున్నానని అన్నాడు.

"ఏదేమయినా, సంఘ శ్రేయస్సు దృష్ట్యా అంతర్గత కలహాల్ని నివారించి సామరస్య పరిస్థితుల్ని తీరిగి నెలకొల్పడానికి నా కాయశక్తులా కృషి చేశాను అనుకుంటున్నాను" అని శ్రీరామమూర్తి అన్నాడు.

శ్రీ కస్తూరి (సంపాదకుడు, వివంచి) ప్రసంగిస్తూ, సంఘ అధ్యక్షునికి, కార్యదర్శికి రాజీచేసి, సంఘ విచ్ఛిత్తిని నిలుపుచేయాలి అన్నాడు. శ్రీ 'మహాన' (సంపాదకుడు) "శుభోదయ") ప్రసంగిస్తూ, ఈ మహాసభలకి సహకరించవద్దని అధ్యక్షులు అందరికీ ఉత్తరాలు వ్రాయడం సమంజసంగాలేదని అన్నాడు శ్రీ వై.ఎస్.ఆర్. మూర్తి (సమాచారం) శ్రీ మట్టా సాంబమూర్తి (అపరాజిత), శ్రీ ఎమ్. రమణారావు (మన తెలుగు), శ్రీ ఎమ్. బెంజిమిన్ (అరణ్యవాణి) శ్రీ బంగారయ్య(సెట్టిబలిజ), శ్రీ గుండు అప్పలరాజు (నిరుద్యోగి). మొదలగువారుకూడా సంఘంలో ఏర్పడిన కీచులాటల గురించి తమ అభిప్రాయాలు వ్యక్తంచేశారు. ఎటువంటి తీర్మానాలు లేకుండానే మహాసభ ముగిసినట్లు సభాధ్యక్షులు శ్రీ రామమూర్తి ప్రకటించాడు.

ఈ సందర్భంలో ఏర్పాటుచేసిన చిన్న పత్రికల ప్రదర్శనకి విశాఖ డిప్యూటీ మేయర్ శ్రీ యెల్లాజీరావు ప్రారంభోత్సవం చేశారు. సాయంత్రం కీ॥శే॥ ముట్నూరి కృష్ణారావు స్మారకసభ జరిగింది.

పీలేరు మండల తె.దే. సమావేశం

పీలేరు జూలై 7: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పీలేరు మండల తెలుగుదేశం సమావేశం జరిగింది. మండల తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ వి.వి.పి.భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను గురించి స్థానిక సర్పంచ్ టి.డి.పి. పట్టణ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్.ఎ. షకూర్ సాహెబ్ వదిని వివరించారు.

పలు విషయాల గురించి చర్చించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచులు మండల కమిటీ సభ్యులు హాజరయ్యారు. శ్రీ వి.వి.పి. భాస్కరరెడ్డి కూడా ప్రసంగించారు. (క)

కనిగిరికి విద్యుత్ స్టేషన్

కందుకూరు, జులై 7: కందుకూరు డివిజనులోని కనిగిరి గ్రామానికి 7వ పంచవర్ష ప్రణాళికలో 132 కె.వి. విద్యుత్ స్టేషన్ ఒంగోలు నుండి లింక్ పద్ధతిపై మంజూరైందని రూపరేఖలు రూపొందించడానికి ఇంజనీరు శ్రీ ఇ.కె.కె. రెడ్డి తెలిపాడు.

ఈ సంవత్సరం ప్రకాశం జిల్లాలో నాలుగు 33 కె.వి. సబ్‌స్టేషన్‌లు పెడ అలవలపాడు, త్రిపురాంతకం, మద్దిపాడు, ఒంగోలులో మంజూరైనవని, గత ఏడాది మంజూరు అయిన అరు పూర్తి చేయబడినవని ఆయన తెలిపాడు.

ప్రకాశం జిల్లాలో ఇప్పటివరకు 985 గ్రామాలకు 664 గ్రామ శివార్లు, హరిజన వాడలకు విద్యుత్ సరఫరా ఇప్పటికే ప్రతిపాదించబడిందని శ్రీ రెడ్డి తెలిపాడు.

గత సంవత్సరం 8,000 వ్యవసాయ సంబంధిత విద్యుత్ కనెక్షన్లు ఇవ్వబడినవని, 86-87లో 8,100 ఇవ్వనుగా ప్రకాశం జిల్లాకు నిర్ణయించబడినట్లు శ్రీ రెడ్డి తెలిపాడు.

పామూర్లో విద్యుత్ కొరత

పామూరు, జులై 7: ఇక్కడ విద్యుత్ సరఫరా సక్రమంగా వుండుటలేదు. దీనివలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు అని పంచాయితీ అధ్యక్షులు శ్రీ ఉప్పలపాటి ఆంజనేయులు పేర్కొన్నారు. పామూరువంటి పెద్ద మండలకేంద్రంలో మూడు ట్రాన్స్‌ఫారంలుమాత్రం ఉండటంవలన విద్యుత్ సరిపోవటం లేదు. కావున వెంటనే వేరొక ట్రాన్స్‌ఫారంను ప్రారంభించాలి అని ఆయన అన్నాడు. సినిమా హాల్స్, మంచినీటి సరఫరా మున్నగువని అసౌకర్యాలకి గురిఅవుతున్నాయి అని ఆయన తెలిపాడు. (క)

గ్రంథసమీక్ష

శ్రీ బ్రహ్మముగారి కాలజ్ఞానములోని అద్భుత మహిమలు

ప్రకాశకులు - శ్రీ వీరబ్రహ్మేంద్ర మిషన్, ఆనందాశ్రమం (ఏలూరు) పైడికూడు, కడపజిల్లా; వెల - 10-00 రూపాయలు. వివరణకర్త - వి. వీరబ్రహ్మము, ఆనందాశ్రమము. శ్రీ పీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారు చెప్పిన (వ్రాసిన!) కాలజ్ఞానము ఆంధ్రలో విశేష ప్రచారం పొందినది. బ్రహ్మంగారు కాలజ్ఞానంలో పూహించిన సంఘటనల్లో అధికభాగం ఇప్పుడు సంభవించుతున్నవని కొందరి వాదనగా వున్నది. బ్రహ్మంగారు ప్రబోధించినట్టి భక్తిగా ప్రజలు మసలుకోవాలనడం తప్పుకాదు. 112 పుటల యీ పుస్తకంలోని పెక్కు అంశాలు చర్చనీయాలు, కాలజ్ఞాన మూలం అనే శీర్షిక కింద శ్లో॥ అస్మిన్ శ్రీశైల దేశం కంకణాకార ముత్తమే "శేషాద్రి గౌతమీ మధ్యే ఉదకోది విద్యుత్కరే" అనే సంస్కృత శ్లోకం బ్రహ్మంగారు వ్రాశారని వివరణకర్త అభిప్రాయమా? అవునుకుంటే మళ్ళీ కాలజ్ఞాన మూలం అనే వచన కవిత ఎందుకు ఇచ్చినట్టు'? గ్రహణ మనగానేమి (10వ పుట) అనే శీర్షిక కింద ఇచ్చిన వివరణ శాస్త్రీయ మయినదనగలమా? ఇక 46వ పుటలో రామధర్మజుల ఆశయము అనే శీర్షిక కింద 42వ పుటలో "మాంగళం" అనే పదానికి ఇచ్చిన వివరణ సరయినదేనా? ఎన్.టి. రామారావుగారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాగలరని బ్రహ్మంగారు మన్నెన్నదో ఊహించారనడం విడ్డూరం కాదా? బ్రహ్మంగారి "కాలజ్ఞానం" గొప్ప గ్రంథమే కావచ్చు, కాని అందులోనే అన్ని విషయాలూ కలవనడం సమంజసమా?

వి. ఎస్. అవధాని

కాదంబరీ కావ్య సుషమ

డా॥ కె. కవుల

వెల: రు. 16-00లు

ప్రతులకు:- కె. శారద: 16 శుక్లగూడా; మెజెంకాపా మార్కెట్; హైదరాబాద్-500 001.

సంస్కృత సాహిత్య ప్రపంచంలో కావ్య నిర్మాణంచేసిన మహాకవులకంటే సంస్కృత వచనంలో కథను నడిపిన బాణునికి కీర్తి అధికంగా లభించింది. ఆయన కాదంబరీ వచన కావ్యం అగర్భ్రష్టనిర్మాణం. దానిని గురించిన సమగ్రపరిశీలనే ఈ కాదంబరీ కావ్యసుషమ. రచయిత్రి 168 పేజీల ఈ పరిశీలనాత్మక గ్రంథంలో దాని అంశాలు తడిమాడు. "బాణునిపై గౌరవాన్ని ఇనుమడింపచేసేది నా దృష్టిలో కథాకథనదాతురికాదు. వర్ణనలు పాత్ర పోషణం- అంటే లోక వృత్త పరిశీలనం" అని తిరుమల రామచంద్ర గారు చెప్పినా కథాకథన శిల్పమే లేక పోతే వర్ణనలు, పాత్ర పోషణము మాత్రం విలువ ఎక్కుడుంటుంది.

ఒకరచన మహత్తరమైనదని భావించేటప్పుడు ఆ రచనలోని సత్యాంశాలు మహత్తరమైనవనే అర్థం. రచయిత్రి డా॥ కమలగారు తమ అనుశీలనలో ప్రత్యాంశ పరిశీలన చేశారు. "శ్రేయోకేళ శాలములకేకాక జనన మరణములకు కూడ అతీతమైనది ఈ బంధమును తెంచివేయగల శక్తిలేదని చెప్పబడే ఈ కథలోని ప్రధాన సిద్ధేశము" అని కథకురాలి దాటిని కాదంబరి కథన యొక్క పరమ ప్రయోజనాన్ని వివరీకరించారు. అద్భుత రసం కథకు అంగి రసంగాను, శృంగారం అంతర్లోనూ విప్రలంభం అంగరసంగాను రచయిత్రి పేర్కొన్నారు. పూర్వజన్మలు పునర్జన్మ మూడు జన్మలకు సంబంధించిన క్లిష్ట పాత్రలందరికీ అర్థంకాదు. కథలోని గూఢతను విడమరచి ముందుగా కథను పాఠకులకు స్పష్టం చెయ్యటానికి ఒక ప్రకరణాన్ని కేటాయించారు.

బాణుడి రచనల్లో ప్రతిఫలించిన సమకాలీన సమాజం, ఆ సమాజంలో వివిధ అంతరువులలో ఉండే సత్యత, వివిధ రకాలకు చెందిన ప్రేమలు, పాత్రల మనస్తత్వ పరిశీలన, కాదంబరి తెలుగు సాహిత్యంపై ఏవిధంగా తన ప్రభావాన్ని ప్రకటించింది మొదలైన అంశాలపై రచయిత్రి ప్రతిభావంతంగా తమ అభిప్రాయాలను వ్యక్త పరిచారు.

ఈ గ్రంథానికి ఆర్హులైన ముగ్గురు గొప్ప వ్యక్తులు మందు మాట రాసి అటు బాణుడి, ఇటు రచయిత్రి యొక్క ప్రతిభావిశేషాలను వేర్కొనటం ఎంతైనా బాగుంది. "ప్రతురణలో జరిగిన ఆలస్యమునకు నేనేకారణము" అని రచయిత్రి చెప్పుకొన్నట్లు ఈ సమీక్షఆలస్యమగుటకు నేనే కారణము.

-కార్తీక

సుస్వరాలు

అయ్యదేవర పుణుశోత్తమరావు, వైజయంతి ప్రచురణలు, హైదరాబాదు, పన్నెండు రూపాయలు.

ఈ నవలముందు వో పద్దెనిమిది పేజీల రచయిత శ్రేయోభిలాషులు నవలను గురించి వ్రాశారు. ఆ తరువాత రచయిత వో రెండుపేజీల కృతజ్ఞతలు చెప్పుకుని, ఆపైన వో పేజీ(లో) మాటూరి వెంకట మన్నారావుగారికి (యీ నవలను) అంకితమిచ్చి ఆపైన రెండొందల పేజీలలో నవలను పొందుపరిచారు. ఈ నవలలో అంతా మంచివారే! అందరివీ సుశీలాల హృదయాలే!! అంటలన్నీ ఎంచి సృష్టించినట్టుంది యువతులంతా తమకోసమే పుట్టిన యువకులను పెళ్ళాడేస్తారు. వారిని కన్నవారూ చాలా దార్శనికులే!

నవలలో వీరంతా కలిసి ఆ గ్రామాభ్యుదయం కోసం చేసిన పనులేవీటో చదువరికి అంతు చిక్కదు. కథలో ఎక్కువ భాగం సంభాషణలతోనే పోతుంది. కానీ కథనం తక్కువగా వుండడంవల్లా, కథావస్తువును రచయిత నేరుగా తీసుకుని వెళ్ళడంవల్లా చదివిన సంతసీపూ ఏదో మంచివారిమధ్య తిరుగుతున్నట్టుంటుంది. ఈ నాడిలను ఇటుగ చివి, ఇటుగ చేవిని చూస్తున్నట్టనిపిస్తుంది.

ఇది ఒక మంచి నవల!

-ఫాలాక్షుడు

అంతర్జాతీయ తెలుగు సంస్థ ప్రచురణలు

1) కొమర్రాజు వెంకటలక్ష్మణరావు రచన: శ్రీ టి. కృష్ణ

ప్రాప్తిస్థానం: అంతర్జాతీయ తెలుగు సంస్థ తెలుగు భవనం-హైదరాబాదు-7. పేలేరు.

లక్ష్మణరావుగారు నిజంగా యుగపురుషుడు. ఆయన చరిత్ర గ్రంథాలకు 'యుగం' అని పేరు పెట్టాడు.

ఆ చరిత్ర పురుషుని జీవిత చరిత్రను ప్రసిద్ధ పత్రికా రచయిత శ్రీ టి. కృష్ణ ఈ గ్రంథ రచయిత. భావ అంగ్లం.....

ఆనాడు ఇండియాలో పేర్కొదగు ఉద్యోగాలు చేస్తూన్న ఆంగ్లేయులు కొందరు ఈ దేశ భాషా చరిత్రకి సంబంధించి పొందుపరిచిన వారిలో బ్రౌన్-- ప్రథమగిణ్యుడు. మెకంజీదొర చెప్పదగ్గవారే గాని అతనికన్న మిన్న అనిపించుకున్నారు నిఘంటువుల సంకలనంలో- ఆనాటి చరిత్రలో చారిత్రక సమాచారానికి సంబంధించి చెప్పదగినవారు వి. కృష్ణ మాదాప్పులూ, కె. సుబ్బరాయలు నాయుడున్నూ, వారువారు చేసిన చారిత్రక సేవ గురజాడ శ్రీరామమూర్తికీ, కందుకూరి వారికి మార్గదర్శకమయింది. కానీ అది అనముగ్రగం. ఆ శోధం అన్ని విధాలా పూర్తిచేసే ఘనత శ్రీ కొమర్రాజువారికి దక్కింది.

శ్రీ చిలుకూరి వీరభద్రరావు, శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, శ్రీ లక్ష్మణరావు- అనే యీ ముమ్మూర్తులూ నిజంగా ఆంధ్రులకు చారిత్రక విజ్ఞానానికి సంబంధించి చిరస్మరణీయులు-

చిలుకూరి వారికి కొమర్రాజు వారికి వచ్చిన జీవితాభిప్రాయాలు గమనించదగినవి. ఈ గ్రంథంలో అక్షర రూపాన పాఠకులకు వాడ కలిగిస్తాయి. లక్ష్మణరావుగారు స్వతంత్రాభిప్రాయాలు గలవారు, అంతే కాదు, సూటికి సూటు పాట్లు అంధ్రుడుగా ఆంధ్రమూమినీ ఆంధ్రభాషనూ ఆంధ్రజాతినీ ప్రేమించి మన్నించి దరికి చేర్చుటనే పవిత్ర భావాలు గల వ్యక్తిగా దీనిలో దర్శనమిస్తాడు.

శ్రీ లక్ష్మణరావు నాగపూర్‌లో చిన్నపాపు ఎస్.వి. చదువుతూన్నప్పుడు నుంచీ భావలో గేయం వ్రాశాడట. అది ఒక పత్రికలో వెలువడిందట! అది చదివి చాలా మంది విచారిస్తూ సాగుమూతి లేఖలు వ్రాశారుట! అదేమిటంటే- భార్య మృతికి ఒక భర్త విచారించడం విషయం, లక్ష్మణ భార్య పోయిందను కున్నారట చదివినవారు. అప్పటికింకా లక్ష్మణరావుకి పెళ్లి కాలేదు. మరొక ఏడాది పోయాకే అయిందట.

వివిధ భాషల్లో ప్రవీణుడయి చరిత్రకు రాసనుడుగా ప్రసిద్ధుడయిన ఆ ఆంధ్ర చరిత్రకారుని జీవితకథ, గ్రంథ సంస్కరణ తీరు, రచనా నైపుణ్యం యీ గ్రంథమందు హృదయంగమమైన సుందర భాష అంతరంగా అంగ్లములో సామాన్య జ్ఞానం కలవారికి కూడా సుగమమైన భాషలో వ్రాసిన శ్రీ కృష్ణనూ, యీ ఉత్సవ చారిత్రక పురుషుని యీ విధంగా ఆంధ్రులకు తెలిసిన అంతర్జాతీయ తెలుగు సంస్థ వారినీ ఎల్లరూ అభినందిస్తారని నా అభినందనలు తెలుపుతున్నాను.

ఈ గ్రంథానికి పరిమితాక్షరంగా ఇచి పరిచయ వాక్యం లోపల వున్న విశిష్ట విషయ రత్నాలను ప్రదర్శించడంకన్న గ్రద్దగా పటిన తత్వం తెలుసుకోవలసిందే అని నా వుద్దేశం.

-లగామిశెట్టి పద్మనాభస్వామి

అంతర్జాతీయ తెలుగు సంస్థ ప్రచురణలు

1) కొమర



BOARD OF INTERMEDIATE EDUCATION : : ANDHRA PRADESH : : HYDERABAD

MEMORANDUM OF MARKS

Intermediate Second Year Public Examination, April / October 1986

VOCATIONAL COURSE — "RURAL ENGINEERING TECHNICIAN"

Name of the Candidate : Venugopal G

Father's Name : Bala Krishnaiah G Register No. 216168

Sl. No.	Subject	Maximum Marks I.A.	P.E.	Total	Marks Obtained I.A.	P.E.	Total	Result
1.	English	—	100	100	—	26	26	P
2.	Farm Machinery	12	38	50	15	36	26	P
3.	Motor Pumps & Domestic Appliances	25	75	100	21	31	52	P
4.	Corporative systems Credits & other facilities	—	50	50	—	12	12	F
5.	Practicals Practical-I	25	75	100	22	63	85	P
6.	Practical-II	25	75	100	22	64	86	P
	GRAND TOTAL			500			291	

In words : Two nine one

Signature of the Principal

Date of Publication

సంద్యాల, జూలై 7:

సంద్యాల నుంచి ఇంటర్మీడియట్‌లో రూరల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్ వృత్తి విద్యా కోర్సు చదివిన విద్యార్థుల మార్కుల జాబితాల్లో పొరపాట్లు దొర్లినట్టు ఆంధ్రపత్రిక''లో ప్రచురితమైన వార్త వాస్తవం కాదని ఇంటర్ బోర్డు ఒక ప్రకటనలో ఆరోపించింది. తమ కార్యాలయంలోని రికార్డు ప్రకారం విద్యార్థి వేణు గోపాల్ మార్కుల జాబితాలో ఎలాంటి తప్పులు లేవని బోర్డు ఆ ప్రకటనలో వివరించింది.

ఏదినిజం

కాని విద్యార్థి వేణుగోపాల్ మార్కుల జాబితాలో తప్పులు దొర్లినట్టు తమకు ఫిర్యాదు అందలేదని బోర్డు ప్రకటిస్తు పొరపాట్లను తమ దృష్టికి తెస్తే వెంటనే సవరించగలమని హామీ యిచ్చినందుకు మనమంతా సంతోషించాలి.

తప్పు రికార్డులో లేని పేరే మార్కుల మెమొరాండం సదరు విద్యార్థికి ఎలా అందిందో తమకు తెలియదని బోర్డు పేర్కొంది. ఎలా అందిందనే విషయమై బోర్డు అధికారులు పరిశీలించాల్సిన అవసరం వుంది. మార్కుల జాబితాలో తప్పులు దొర్లినట్టు తమకు ఫిర్యాదు అందలేదని బోర్డు ప్రకటిస్తు పొరపాట్లను తమ దృష్టికి తెస్తే వెంటనే సవరించగలమని హామీ యిచ్చినందుకు మనమంతా సంతోషించాలి.

ప్రత్యేకాధికారులనియామకానికినిరసనగా బి.జె.పి.ధర్నా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 7

పురపాలక సంఘాలకు ప్రత్యేకాధికారుల నియామకానికి నిరసనగా ఆగస్టు 2వ తేదీన అన్నిజిల్లా ప్రధాన కేంద్రాలలోనూ పట్టణాలలోనూ ధర్నా జరపడానికి రాష్ట్ర బి.జె.పి నిర్ణయించింది.

మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించాలని జిల్లాకలెక్టరేట్ల ముందు పట్టణాలలో మునిసిపల్ ఆఫీసుల ముందు ధర్నా జరుపుతామని పార్టీ అధ్యక్షుడు శ్రీ బంగారులక్ష్మణ్ నేడు విలేఖరులకు తెలియజేశాడు.

మునిసిపాలిటీలు పంచాయతీ సమితులు సహకార సంస్థలకు గడువు ముగిసిన వెంటనే ఎన్నికలు జరపకపోవడానికి గుంటూరులో తేదీలు 4,5,6 తేదీలలో జరిగిన కార్యవర్గ సమావేశం ఖండించినట్లు ఆయన పేర్కొన్నాడు. కార్యవర్గ సమావేశం తీర్మానాలను వివరిస్తూ తమ ఎన్నికలను వాయిదా వేయడంపై ప్రజాభిప్రాయాన్ని సేకరించి వెంటనే ఎన్నికలు జరపాలనికోరుతూ కార్యకర్తలకు ఆందోళన ప్రారంభించాలని పిలుపు ఇచ్చినట్లు తెలిపాడు.

రాష్ట్ర ప్రభుత్వం కడువు సహాయకార్యక్రమాలు గైకొనడంలో మొరంగా విఫలమైనట్లు కార్యవర్గం మరొక తీర్మానంలో విమర్శించింది. కనీసం వందకోట్లయినా కేటాయింపవలసి ఉండగా నిధులు లేవంటూ కేవలం 25 కోట్ల రూపాయలు మాత్రమే ప్రభుత్వం కేటాయించి మరొక వైపు తెలుగు జీవన పరిహాస ప్రాంగణం, వారుణ వాహినీ వంటి అభివృద్ధి యేతర పథకాలకు కేటాయిస్తున్నారని విమర్శించింది.

"క్యూ"లో లేరా? బస్సు గోవిందా!

న్యూఢిల్లీ, జూలై 7:

బస్ స్టాప్‌లలో ప్రయాణికులు క్యూలలో నిలబడకపోతే బస్సులు ఆపరాదని ఢిల్లీ రోడ్డు రవాణా సంస్థ నిర్ణయించింది. ఆగస్టు 15 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుంది.

''క్యూ'' లేకపోతే బస్సు ఆపవద్దని సిబ్బందిని ఆదేశిస్తున్నట్లు కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజేష్‌పైలట్ విలేకరుల గోష్ఠిలో చెప్పాడు. క్యూ పద్ధతి అలవాటు చేయడానికి తాను ఎంతో ప్రయత్నించానని, హోంగార్డులను, యస్.సి.సి కాడెట్‌లను కూడ వినియోగించి చూసినా ఫలితం లేకపోయిందని ఆయన అన్నాడు.

కండక్టర్ బస్ స్టాప్ పేరు తెలియచేసేందుకు ఇకముందు బస్సుల్లో మైకు పెడతారని కూడా ఆయన చెప్పాడు.

తమిళ కార్మికులు సింహళీయుల మధ్య తీవ్ర సంఘర్షణ

కొలంబో, జూలై 7:

శ్రీలంకలో శేయాకు పండిరచే ప్రాంతంలో ప్రత్యర్థివర్గాల మధ్య చెలరేగిన ఘర్షణ సందర్భంగా 48 యిళ్లు, దుకాణాలు తగలబడిపోయాయి. ప్రయాణీకుల వస్త్రాల లావాదేవీల వ్యవహారంలో స్థానిక సింహళీయులు, తమిళ శేయాకు కార్మికులు పరస్పర పడ్డారు. దాడి చేసిన వారిని అధికారులు శిక్షించాలని కోరుతూ పదివేల మంది తమిళ కార్మికులు సమ్మెకు దిగారు. ఇరు వర్గాల వారు రోడ్ల మీద అడ్డంకులు పెట్టి ఎదుటి వర్గాల యిళ్ళకు, దుకాణాలకు నిప్పంటించారు. ఘర్షణను నివారించడానికి పోలీసులు జరిపిన కాల్పులలో ఐదుగురు గాయపడ్డారు.

నర్సేగౌడ్‌పై ఆరోపణల పునరుద్ఘాటన

పెన్నఅహోబిలం కాంట్రాక్టులో అవకతవకలపై న్యాయాలు మంత్రి శ్రీ నర్సేగౌడ్‌పైన మరికొందరు తెలుగుదేశం శాసన సభ్యులపైన చేసిన ఆరోపణలను శ్రీ లక్ష్మణ్ పునరుద్ఘాటించాడు. ఈ ఆరోపణలకు సరైన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని శ్రీ నర్సేగౌడ్ తానా పేరుకోదలచుకుంటే పేరుకోవచ్చునని ఆయన అన్నాడు.

ఈ కాంట్రాక్టు వ్యవహారంపై లోకాయుక్త ద్వారా దర్యాప్తుజరిపించాలని ఆయన డిమాండు చేశాడు. ఈ కాంట్రాక్టు రద్దు చేయించడం ద్వారా ప్రభుత్వానికి కోటి రూ. లాభంచేకూర్చినట్లునర్సేగౌడ్ చెప్పడం అబద్ధమని జూలై ఒకటి నుంచి 20శాతం రేట్లు పెంచడంతో కాంట్రాక్టులో ప్రభుత్వంపై కోటిన్నర రూపాయలు అదనంగా భారం పడిందని చెప్పాడు.

కాంట్రాక్టు పొందిన నలుగురిలో ఒకరయిన మరిమప్పన్ అనే కాంట్రాక్టరును శ్రీ నర్సేగౌడ్ బలపడుతున్నారని ఆయన తెలిపాడు.

మరియప్పన్ 1979లో ఈ ప్రాజెక్టు కాంట్రాక్టును షెడ్యూలరేట్లకంటే 12 శాతం తక్కువరేట్లు కొటేషన్ ఇచ్చి గిట్టుబాటుకాదని మధ్యలో పనిఆపివేశాడని ఆయన తెలిపాడు. అందుకు సంబంధించిన కేసు ఇంకా కోర్టు పెండింగ్‌లో ఉందని, బ్యాంకు మోసానికి సంబంధించిన ఒక కేసు కూడా ఆయనపై ఉందని చెప్పాడు.

మరియప్పన్‌ను కొందరు కాంట్రాక్టర్లు కొట్టి తమతో కలుపుకొని పెండ్లి చేయించారని చెప్పడం అబద్ధమని అందుకు సంబంధించి పోలీసుకేసు కూడా నమోదు కాలేదని తెలిపాడు.

అసలు ఈ కంట్రాక్టును రద్దుచేసిన ముఖ్యమంత్రి ఎటువంటి వివరణ ఇవ్వకుండా మౌనంగా ఎందుకుంటున్నారని ఆయన ప్రశ్నించాడు. ఈ కంట్రాక్టు పొందిన వారిలో ఒకరైన కృష్ణారెడ్డి అనే కంట్రాక్టర్ ప్రభుత్వనిర్ణయానికి వ్యతిరేకంగా కోర్టునుంచి స్టేతెచ్చుకున్నారని ఈ మొత్తం వ్యవహారం వల్ల ప్రాజెక్టులో జాప్యం జరిగి అనంతపురం జిల్లా ప్రజలు తీరని ఇబ్బందులని గురయ్యే ప్రమాదం ఏర్పడిందకుచెప్పాడు.

చిత్తశుద్ధి అనుమానాస్పదం

వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం హడావుడిగా రిజర్వేషన్లను ప్రకటించడం అనుమానాస్పదంగా ఉందని ఆయన చెప్పాడు. రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వం పరిశీలించిందా అని ఆయన ప్రశ్నించాడు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లు కనపడడంలేదని మురళీధరరావుకమిషన్ సిఫారుసులను అసెంబ్లీలో పెట్టలేదని కనీసం రాజకీయ పార్టీలకు వెనుకబడిన తరగతుల వాయిదాలతోనైనా సంప్రదించలేదని చెప్పాడు.

రేపు ఈ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ ఎవరైనా కోర్టుకు వెళితే నేను పార్టీపరంగా వారు కోర్టుకు వెళ్ళాలని ఎన్.టి.ఆర్ సూచించారని అనే అవకాశం ఉందని ఆయన అన్నాడు. వెనుకబడిన తరగతుల వారు సమైక్యంగా కాకుండా చూసేందుకు ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను ప్రకటించినట్లు కనబడుతున్నదని ఆయన విమర్శించాడు.

తెలుగు వెలుగు ముఖ్యమంత్రి పోటోల అల్బమా?

హోంశాఖకు పంపబడనున్న తెలుగు వెలుగు పత్రిక ముఖ్యమంత్రి పోటోల అల్బం తప్ప మరేమీ కాదని ఆయన పేర్కొన్నాడు. ఈ పత్రికకు ప్రకటనలు సేకరించాలని డి.ఎ.ఆర్ హోలకు కోరాలని నిర్ణయించడాన్ని ఆయన విమర్శించాడు.

ఇష్టులు కాని అధికారులను బదిలీచేసి వంతపాట పాడేవారినే ప్రభుత్వం నియమిస్తున్నదని సమాచార శాఖ కమీషనర్ శ్రీ సైదులు నియామకం ఇందుకు నిదర్శనమని అన్నాడు. ఆయనకు శ్రీ ఎన్.టి.ఆర్.ను పొగడడం తప్ప మరేమీరాదని ఆయన విమర్శించాడు.

ఆయుర్వేదంపట్ల అలోపతి డాక్టర్లు సుముఖులే

హైదరాబాద్, జూలై 7:

ఆధునిక కాలానికి అనుగుణంగా పరిపూర్ణమైన డిపార్టుమెంటులతో ఆయుర్వేద పరిశోధన సంస్థను ఒక దానిని దేశంలో నెలకొల్పవలసిందిగా డాక్టర్ దేవ్ సూచించాడు. ఈయన గుజరాత్ పండేసారి బహుజాతి రసాయన పరిశోధన కేంద్రానికి సంబంధించిన ఉద్యోగి.

విశాలమైన ఆయుర్వేద మందులను, మూలికలను, ఔషధయోగాలను ఆధునిక వైజ్ఞానిక పద్ధతులతో పునఃపరిశోధన చెయ్యాలని ఆయన ఇక్కడ పి.టి.ఐతో అన్నాడు.

ముందరితరం డాక్టర్లకంటే ఈతరం డాక్టర్లు, వైజ్ఞానికి పేర్పుడు ఆయుర్వేదం పట్ల గౌరవ భావంతో ఉన్నారని ఆయన అన్నాడు.

ఇప్పటున్న ఆయుర్వేద మందులలో కొన్నిటి స్థాయిని నిర్ధారణ చేయాలని, ఆయుర్వేద విధానంలో కొన్ని మార్పులు తేవాలని ఆయన సూచించాడు. చైనాలో వారి దేశీయ వైద్యంపట్ల ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని ఆయన చెప్పాడు.

డా. దేవ్ ఇక్కడ ఆర్.ఆర్. లబోరేటరీలో జరిగిన 6వ సిద్ధసైన్స్ ఉపన్యాసం ఇచ్చాడు.

బలియాపాల్ మిసైల్ కేంద్రం వద్దు

హిందూపురం, జూలై 7:

గత ఆరు నెలలుగా బదిస్పాలో బలియాపాల్ ప్రాంత ప్రజలు తమ ప్రాంతంలో ''దితాచోర్డ్ పరీక్ష స్థావర'' నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం వారిని అక్కడ నుండి తొలగించటానికి ప్రయత్నించటం దురదృష్ట కరమని ఒ.పి.డి.ఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ ఎ. శ్రీనివాసులు విచారం వ్యక్తంచేశాడు.

సారవంతమైన ఆ భూమిలో సముద్ర తీరాన 80 కి.మీ పొడవు, 10 కి.మీ వెడల్పుకల ప్రాంతంలో యీ స్థావర నిర్మాణవలన 132 గ్రామాలకు చెందిన 12వేల కుటుంబాలలోని దాదాపు లక్ష మంది యిళ్ళు, భూములు కోల్పోతారని ఆయన తెలిపాడు. ప్రజలను నిరాశ్రయులను చేసి, దేశాన్ని అణుమారణ హోమం వైపు నడిపించే యీ స్థావర నిర్మాణాన్ని వెంటనే నిలిపి వేయాలని శ్రీ శ్రీనివాసులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశాడు.

సుప్రీంకోర్టులో కంప్యూటర్

నిజ్లా, జూలై 7:

సుప్రీంకోర్టులో యీ సంవత్సరం సెప్టెంబరులో కంప్యూటర్‌ను ఏర్పాటు చేస్తామని భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. ఎన్. భగవతి తెలిపాడు. కంప్యూటర్ వాడకంవలన వివిధ కేసులు శీఘ్ర పరిష్కారానికి సమగ్ర సమాచారం వెంటనే లభిస్తుందని అన్నాడు.

ప్రస్తుతం సుప్రీంకోర్టులో 40 వేల కేసులు అపరిష్కృతంగా వున్నాయని, రెండు సంవత్సరాలలో అన్ని కేసులు పరిష్కరిస్తామని ఆయన అన్నాడు. దేశంలోని అన్ని హైకోర్టులలోను సుప్రీంకోర్టుకు సెలవ్వే సంబంధాలు కల్పించి, ఆయా రాష్ట్రాలకు సంబంధించిన కేసులు, తీర్పుల సమగ్ర సమాచారం ఆలస్యం లేకుండా అందేలా ఏర్పాట్లు చేస్తామని అన్నాడు.

స్పెషల్ టీచర్ల పోస్టులకు 13న వ్రాత పరీక్షలు

హైదరాబాదు, జూలై 7:

రంగారెడ్డి జిల్లాలోని పంచాయతి సమితులలో స్పెషల్ టీచర్ల పోస్టులకు దరఖాస్తు చేసిన వారికి వ్రాత పరీక్షలు యీ నెల 13వ తేదీ ఉదయం 10 గంటల నుండి జరుగుతాయని జిల్లా కలెక్టరు శ్రీ జి. సుధీర్ ప్రకటించాడు. అభ్యర్థులందరికీ హాల్ టికెట్లు పోస్టు ద్వారా పంపించామని, జూలై 10 నాటికి హాల్ టికెట్లు అందని అభ్యర్థులు జిల్లాపరిషత్ ఆఫీసు, కొఠాపాడులో జిల్లాపరిషత్ విద్యాధికారిని సంప్రదించాలని తెలిపాడు.

వెట్టి కార్మికుల విముక్తి

హైదరాబాద్, జూలై 7:

నగరంలోని హుమాయిపేట ప్రాంతంలో కొన్ని సంవత్సరాలుగా కంట్రాక్టర్ల చేతుల్లో యిరుక్కొని వెట్టిచాకిరీ చేస్తున్న 137 మంది కార్మికులకు హైదరాబాద్ జిల్లా కలెక్టరు శ్రీమతి మిన్నీ మాథ్యూ విముక్తి కలిగించాడు. వారందరికీ తలా రు.500లు ఆర్థిక సహాయం అందించాడు. వీరి పునరావాసానికి రు 10 లక్షలు అప్పు తీసుకుంటామని, యీ వ్యయం వెట్టి విముక్తుల పునరావాస పథకం గ్రాంటులనుండి, జిల్లా వెనుక బడిన తరగతుల సేవాసహకార సంఘం నిధుల నుండి, బ్యాంకుల నుండి సహాయ రూపంలో అందుతుందని తెలిపాడు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీ బద్దం బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణక్రాంతి పథం క్రింద చెట్లునాటే కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 6:

పరిసరాల్లో స్వచ్ఛతను చేకూర్చేందుకూ పచ్చదనాన్ని పాదించేందుకూ చెట్లను విరివిగా పెంచాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ఏలుపు నిచ్చాడు. మానవ జీవితంలో అత్యంత కీలకపాత్రను వహిస్తున్న వృక్షాల ప్రాముఖ్యతను ప్రజలు గుర్తించాలని ఆయన అన్నాడు.

రంగారెడ్డి జిల్లా దూలపల్లి అడవుల్లో నేటి ఉదయం 7గంటలకు 37వ వనమహోత్సవానికి ఆయన ప్రారంభోత్సవంచేస్తూ పరిసరాల సమతుల్యాన్ని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీఎత్తున చెట్లు నాటే కార్యక్రమాలను చేపడుతుందనిఅన్నాడు.

సమాజంలో నాగరికత, విజ్ఞానం పెరిగే కొద్దీ మానవుడు చెట్లను హరిస్తూ వస్తున్నాడనీ, వాటి ప్రాముఖ్యతను గుర్తించడంలో దాటా వెనుకబడి వున్నారని ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు.

మానవాళి మనుగడకు గాలీ, నీరూ ఎంత ముఖ్యమో వృక్షాలు కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నారు.పరిసరాల్లోని మాలిన్యాన్నితొలగించిస్వచ్ఛతను వృక్షాలు ప్రసాదిస్తాయని ఆయన అన్నాడు.

అడవుల్లోని వృక్షసంపదను భూస్వాములు, దళారీలు, తెలివిపరులు హరించి వేస్తున్నారని అతలుకుతలం తెలియని ఆటవిక ప్రజలతోనే ఆ పనిని చేయించి తాము స్వలాభాలను పొందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అటవీ సంపదను పరిరక్షించే విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నదనీ క్రమబద్ధంగా చెట్లుపెంచే కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుందనీ ఆయన అన్నాడు.

గ్రామీణ ప్రాంతాల్లో వృక్షాలు పెంచడానికి ముందుకువస్తే వారికి అటవీశాఖ ఉచితంగా మొక్కలను సరఫరా చేస్తుందనీ మొక్కకు 50పైసల చొప్పున ప్రతిఫలం కూడా చెల్లిస్తామని ముఖ్యమంత్రి అన్నాడు.

గ్రామీణ మండలస్థాయిలో గ్రామీణ క్రాంతిపథం క్రింద చెట్లునాటే కార్యక్రమం అమలు జరుపుతామనీ ఈ సంవత్సరంలో 6కోట్ల మొక్కలు రాష్ట్ర వ్యాపితంగా ఉచితంగా పంపిణీ చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమనీ ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరాడు.

వెయ్యిఎకరాల విస్తీర్ణంలో దూలపల్లిలో ప్రారంభించిన నర్సరీని ఆయన ప్రస్తావిస్తూ అటవీశాఖకు సంబంధించిన ఒక పరిశోధన కేంద్రాన్ని అక్కడ నెలకొల్పాలని సూచించాడు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరాడు.

సర్‌సిల్క్ వెంటనే తెరవాలి

హైదరాబాదు, జూలై 7:

సర్‌సిల్క్ ఫాక్టరీని వెంటనే తిరిగి తెరవాలని, ఆకలి దాడితో అల్లాడుతున్న 4 వేల కార్మిక కుటుంబాలకు రక్షణ కల్పించాలని భారతీయ మజ్దూర్ సంఘ నాయకుడు శ్రీ వి. ఆనంద సూర్య ఒక ప్రకటనలో కోరాడు. బి. ఎం. ఎస్. నాయకులు శ్రీ సరేంద్ర, శ్రీ ఎల్. ఎస్. రాజు శ్రీ టి. ఎస్. రామారావు కృషి పరితంగా ప్రభుత్వం రు 451 లక్షలు సహాయ ఋణంగా ఎం. డి. శ్రీ హరినారాయణ ద్వారా యిస్తున్నట్లు ప్రకటించిందని తెలిపాడు. బి. ఎం. ఎస్. నాయకులు, ఎం. డి, చేసుకున్న వప్పందాన్ని ప్రభుత్వం అమలు చేయడానికి యిష్ట పడడం లేదని ఆరోపించాడు.

వంద వసంతాల "స్వేచ్ఛాతరుణి"

న్యూయార్క్, జూలై 7:

అమెరికాలో స్వాతంత్ర్య ప్రతీకగా నిలిచిన ''లేడీ లిబర్టీ'' విగ్రహ శత వార్షికోత్సవాలను అమెరికా అధ్యక్షుడు శ్రీ రోనాల్డు రీగన్ ప్రారంభించాడు.

వంద వసంతాలు చూసిన యీ ''స్వేచ్ఛా తరుణి'' విగ్రహాన్ని ఆ విక్టరించి, ఆమె చేతిలోని జ్యోతిని శ్రీరీగన్ లేజర్ కిరణంతో తిరిగి వెలిగించాడు. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన వార్షికోత్సవం కూడా దీనితో పాటే ప్రారంభమైంది. ఈ ఉత్సవాల ఖర్చు 500 లక్షల డాలర్లు :

305 అడుగుల ఎత్తుకల యీ విగ్రహం ఆస్మదిన శత వార్షికోత్సవాలలో లక్షలాది మంది పాల్గొంటున్నారు. భారతనుండి కూడా వీటిలో పాల్గొనటానికి ప్రతినిధులు వెళ్ళారు.

తాము అమెరికా చేరుకుని వంద వసంతాలు గడచినందుకు సంకేతంగా న్యూయార్క్ హార్బర్‌లో 100 లక్షల మంది శరణార్థులు హాజరైనారు. ఒక భారతీయుడు, 10 దేశాల నుండి వచ్చిన 300 మంది యితరులచే అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవారెన్ బెర్గర్ అమెరికా పౌర సత్య ప్రమాణ స్వీకారం చేయించాడు. ఈ ప్రమాణ స్వీకారం న్యూయార్క్ తీరంలో గల ఎల్లిస్ దీవిలో జరిగింది. అమెరికాలోని ప్రవేశించిన శరణార్థుల సంఖ్య 120 లక్షలని అంచనా.

గాంధీ భవన్‌లో సోమవారం జరిగిన జగ్‌జీవన్‌రాం సంతాప సభలో మాట్లాడుతున్న మాజీ కేంద్రమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, పి. సి. సి. అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావును, బాగారెడ్డిని, శ్రీ మదన్‌మోహన్‌ను, శ్రీ విజయ భాస్కర్ రెడ్డిని కూడా చూడవచ్చు.

"క్యూ"లో లేరా? బస్సు గోవిందా!

న్యూఢిల్లీ, జూలై 7:

బస్ స్టాప్‌లలో ప్రయాణికులు క్యూలలో నిలబడకపోతే బస్సులు ఆపరాదని ఢిల్లీ రోడ్డు రవాణా సంస్థ నిర్ణయించింది. ఆగస్టు 15 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుంది.

''క్యూ'' లేకపోతే బస్సు ఆపవద్దని సిబ్బందిని ఆదేశిస్తున్నట్లు కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజేష్‌పైలట్ విలేకరుల గోష్ఠిలో చెప్పాడు. క్యూ పద్ధతి అలవాటు చేయడానికి తాను ఎంతో ప్రయత్నించానని, హోంగార్డులను, యస్.సి.సి కాడెట్‌లను కూడ వినియోగించి చూసినా ఫలితం లేకపోయిందని ఆయన అన్నాడు.

కండక్టర్ బస్ స్టాప్ పేరు తెలియచేసేందుకు ఇకముందు బస్సుల్లో మైకు పెడతారని కూడా ఆయన చెప్పాడు.

ఆగ్నేయ రైల్వేకు రికార్డుస్థాయి లాభం

పూరీ, జూలై 7

పైసంవత్సరంతో వార్షికోత్సవంజరుపుకోనున్న ఆగ్నేయరైల్వేకు 1985-86 సంవత్సరంలో రు 217కోట్ల ఆదాయం లాభించింది. గత సంవత్సరంకన్నా ఇది రు 73కోట్లు ఎక్కువ. ఇంతే కాకుండా రికార్డు కూడాను.

700 మంది ఇరాక్ సైనికుల వధ

టెహరాన్, జూలై 7:

ఇరాన్‌లోని రమ దళాలు చొచ్చుకుని పోతున్నాయని, పోరయుద్ధంసాగుతోందని ఇరాన్ ప్రకటించింది. తాము రెండు పెటాలియన్ల ఇరాక్ సైన్యాన్ని నాశనం చేశామని కూడా ఇరాన్ తెలిపింది. 700 మంది ఇరాక్ సైనికులు మరణించారని, 49 మంది బందీలైనారని ఇరాన్ తెలిపింది.

బస్సు ప్రమాదంలో ఇద్దరి మృతి

కర్నూలు, జూలై 7:

పెద్దపడుకు గ్రామంవద్ద ఆర్టీసీ బస్సు ఒక తూము గోడను ఢీకొనడంతో ఒక మహిళతో సహా యిద్దరు మరణించారు. 10 మంది గాయపడ్డారు. శలవుఅనంతరం డ్యూటీలో చేరటానికి కర్నూలు వస్తున్న ఆర్టీసీ డ్రైవర్ ఒకడు మృతులలో వున్నాడు.

ధ్రువకోణాలు బంద్

సందికొట్కూరు, జూలై 7

ఆహారపదార్థాల కల్తీ నిరోధకశాఖ అధికారులు యిటీవల సంధ్యాలలో జరిపిన దాడులకు నిరసనగా స్థానిక కిరాణా వర్తక వ్యాపారులు శనివారం దుకాణాలు మూసేశారు.

నిజామాబాద్ బోధన్ తాలూకాల్లో కామెర్ల వ్యాధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 7

కలుషితమయిన నీటి సరఫరా వల్ల నిజామాబాద్ జిల్లా బోధన్ బాన్సువాడలలో వర్షాలు కామెర్ల వ్యాధికి గురవుతున్నారని కాంగ్రెస్ (ఐ)పార్లమెంటు సభ్యుడు శ్రీ టి.జాలాగౌడ్ నేడుతెలిపాడు.

మంచినీటి సరఫరా చేసే బావులను శుభ్రం చేయకపోవడమే కాక పరిశుద్ధమైన నీటి సరఫరాకు చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు ఈ వ్యాధికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నాడు. తక్షణమే నివారణ చర్యలు గైకొని ప్రజలను వ్యాధినుంచి కాపాడాలని పంచాయితీ రాజ్ మంత్రికి, పురపాలక మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.

కోర్టుల బహిష్కరణ

అనంతపురం, జూలై 7:

ధర్మవరం బార్ అసోసియేషన్ న్యాయవాది శ్రీరవీంద్రరెడ్డిపట్ల ప్రదర్శించిన తీరుకు నిరసనగా న్యాయవాదుల సంఘం కోర్టులను బహిష్కరించింది. ఈ నివేదికను రాష్ట్ర న్యాయవాదుల సంఘం, హైకోర్టు, జిల్లా సెషన్సు న్యాయమూర్తులకు కూడా తెలిపాడు. (ప)

అడవుల నరికి వేతపై నిషేధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 7

అడవులను నరికివేసే ఉద్దేశంతో కొంతకాలంపాటు అడవులనరికి వేతపై నిషేధం విధించాలని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నదని రాష్ట్ర అటవీ శాఖామంత్రి శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి చెప్పాడు.

నేటి ఉదయం రంగారెడ్డిజిల్లా దూలపల్లి అడవుల్లో జరిగిన వనమహోత్సవ సభలో శ్రీ మహీపాల్‌రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలోని 64వేల చదరపు కిలోమీటర్ల అడవుల సాంద్రతను పుష్కిగా కోల్పోయి కీలంగా యనీ వాటిని మళ్ళీ దట్టమైన అడవులుగా రూపొందించడమే ప్రభుత్వ లక్ష్యమనీ అన్నాడు.

అడవుల నరికివేతపై నిషేధం మూడు సంవత్సరాలా? లేక ఐదు సంవత్సరాలు విధించాలా? అన్న విషయం అధికారులు పరిశీలిస్తున్నారనీ, ఈ నూతనపు తొలుత ముఖ్యమంత్రే చేశారని ఆయన చెప్పాడు. అయితే అడవుల్లో చెట్లు నరకడానికి ప్రస్తుతం ఇచ్చిన పర్మిట్లు మాత్రం కొనసాగుతాయనీ, కొన్ని పరిశ్రమలకు ఇచ్చిన పర్మిట్లు కూడా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశాడు.

మాతనంగా ఎట్టి పర్మిట్లు ఇవ్వబోమని అంటూ అదిలాబాద్ జిల్లా అడవుల్లో నరికి వేతపై గత సంవత్సర కాలంగా నిషేధం ఉన్నదని అన్నాడు.

వృక్ష సంపద దినదినానికి తరుగుతూ పోతుండడంతో వాతావరణంలో క్రమేపీ మార్పులు సంభవిస్తున్నాయని అందువల్ల చెట్లు నాటే కార్యక్రమాన్ని మహోద్యమంగా ముందుతీసుకెళ్ళుతామని ఆయన అన్నాడు.

అడవుల నరికివేతపై నిషేధం మూడు సంవత్సరాలా? లేక ఐదు సంవత్సరాలు విధించాలా? అన్న విషయం అధికారులు పరిశీలిస్తున్నారనీ, ఈ నూతనపు తొలుత ఇలాంటి కార్యక్రమం చేపట్టడం దేశంలో ఇదే మొదటిసారని ఆయన అన్నాడు.

వనమహోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు, అటవీ శాఖమంత్రి శ్రీ మహీపాల్‌రెడ్డి నర్సరీలో చెట్లకు నాటారు. ముందుగా అటవీశాఖ కార్యదర్శి శ్రీ కె.జయధీర్‌రెడ్డి స్వాగతం పలికారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ శ్రీ బాబు కందన సమర్పణ చేశారు. వనమహోత్సవాల సందర్భంగా అటవీశాఖ వారు నిర్వహించిన వక్తృత్వ వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో బహుమతులు పొందిన విద్యార్థులకు ముఖ్యమంత్రిబహుమతులు అందజేశారు.

నర ప్రారంభానికి తొలుత బాబూ జగ్‌జీవన్‌రాం మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాల మౌనం పాటించారు.

ఎన్టీఆర్ కొత్త పథకం

(1 వ పేజీ తరువాయి)

తనం, అవినీతిలో వ్యవహరించినందుననే, రాజకీయ కాలుష్యాన్ని అంతమొందించడానికి, సమాజంలో స్వచ్ఛతను కలుగజేయడానికి 1983లో తెలుగుదేశం పార్టికి ప్రజలు అధికారాన్ని అప్పజెప్పారని ముఖ్యమంత్రి గుర్తు చేశాడు.

దబ్బుకోసం పార్టీ సిద్ధాంతాలను అమ్ముకోని వత్యళంచుడు తెలుగుదేశం పార్టీలో ఎందరో ఉన్నారని శ్రీ రామారావు అంటూ, తెలుగునాడు స్టేట్ యూనియన్‌కు చెందిన ఇద్దరు నాయకులు పర్వశ్రీ శ్రీహరి, భాస్కర్‌లకు ఒక ఫాక్టరీ యాజమాన్యం ఈ రోజు రు. 20 వేలు లంచం యివ్వబోగా, ఆ నాయకులు యాజమాన్యం ప్రతినిధులను హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లో పోలీసులకుపట్టియిచ్చిన సంఘటనను ఉదహరించాడు.

దేశానికి స్వాతంత్ర్యం రావాలని ఎంతగానో ఆశించారు. ఆ స్వాతంత్ర్య పరమార్థం అంతగా రాలేదనీ సమసమాజ స్థాపనకోసం ఎందరో గొంతులు చించుకొన్నప్పటికీ ఈ

ప్రపంచానికి అమెరికా కానుక "ఎయిడ్స్"

ప్రపంచప్రజానీకానికి 'ఎయిడ్స్' సు ఈ దశాబ్దపు విశేష కానుకగా అమెరికా ప్రసాదించింది. యిది చరిత్ర పుటల్లో చెరగని ముద్ర వేయాల్సిన అంశమే. అది పీటర్స్‌బర్గ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ యువాయిన్ కుల్లర్ లారెన్స్ కింగ్స్లీలు అభిప్రాయపడ్డారు.

నేడు ప్రపంచమంతా ప్రాణభీతి, భయోత్పాతం కలిగించి, ఏకోటిమూల ప్రపంచంలోని అన్ని పత్రికల్లోనూ చోటు చేసుకుంటున్నది. ముచ్చటైన మూడక్షరాల 'ఎయిడ్స్' వ్యాధి. దీని పుట్టుపూర్వోత్తరాల గురించి అనేక మీమాంసలు, తర్జనభర్జనలు ఎన్నో రకాలు జరుగుతూవున్నప్పటికీ, మొట్టమొదటిగా వెలుగులోకి వచ్చింది అమెరికాలో నవ్వుది విర్విపాదాంశం. అమెరికాలో కార్చిచ్చులా వ్యాపించిన యీ మహా భయంకర వ్యాధి నేడు మహమ్మారిలా అలిఖితమంతా చొచ్చుకుపోయి అబాల్యగోపాలం అహర్నిశలూ తలుచుకొనే విధంగా ప్రబలిపోయింది.

నీతి నియమ రహితమయిన విచ్చలవిడితనం, అమెరికాసమాజంలో ప్రబలి, మారకద్రవ్య వ్యసనం, అనుచితమయిన లైంగిక సంబంధాలు పెచ్చుపెరిగి ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందింది. స్వలింగ సంపర్కం వల్ల కలిగే లైంగిక వ్యాధుల రోధించడంలో అమెరికన్ ప్రజారోగ్య సంస్థ విఫలమవడంతో, ప్రస్తుత యీ అంటు వ్యాధి వ్యాప్తి చెందుతున్నదనిఆయన అన్నాడు.

నేడు ప్రపంచ వ్యాప్తంగాదాదాపు 30 లక్షల మంది ప్రాణాపాయస్థితుల్లో మరణ శయ్యపై విశ్రమించడానికి కూడా అమెరికన్ ప్రజారోగ్య పంథు పైవల్యమే కారణమని, వాడు విమర్శించాడు.

అమెరికన్ ప్రభుత్వ రికార్డులలో యిప్పటికి 21,517 మందికి ఎయిడ్స్ వ్యాధిసోకి బాధపడుతూంటే, 11,713 మంది మరణించినట్లు నమోదయింది. ఇవి సరైన లెక్కలు కావని తగ్గించి చెప్పబడినవి అని నిపుణుల అభిప్రాయం. 15 లక్షల అమెరికన్ వాసులకు యిప్పటికే యీ ఎయిడ్స్ వైరస్ సోకడమేకాక, వారందరివల్ల యితరులకు సోకే ప్రమాదం కూడా వుంది. 1919 సంవత్సరాంతానికి 2 లక్షల డెబ్బయివేల మందికి ఈవ్యాధి సోకితే లక్షడెబ్బయి తొమ్మిదివేలమంది నిర్జీవులవుతారని ప్రజారోగ్య సేవా సంస్థ అంచనా, ఈ సంవత్సరంలోని 9000 మంది మృతుల సంఖ్యా 1991 నాటికి 54వేలకు చేరుతుందని కూడా అంచనా వేయబడింది. ఈ సంఖ్య సాధారణంగా మోటారు వాహనాలవల్ల ఏటా సంభవించే 45 వేల మరణాలకన్న అధికం.

కర్నూలుజిల్లా ఎమ్మిగనూర్‌లోని ఉన్నత పాఠశాల ఆదనపు గదులకు ప్రారంభోత్సవం చేస్తున్న రాష్ట్ర అటవీ శాఖామంత్రి శ్రీ ఎ మహీపాల్‌రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ జె. సత్యనారాయణ ఎమ్మిగనూరు శాసన సభ్యుడు శ్రీ బి. వి. మోహనరెడ్డి కోడుమూరు శాసన సభ్యుడు శ్రీ యం. శిఖామణి తదితరులు చిత్రంలో వున్నారు.

శివరాంపల్లిలో బాలనికేతన్‌కు శంకుస్థాపన

హైదరాబాద్, జూలై 7:

శివరాంపల్లి గ్రామ సేవా కేంద్రంలో ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు గవర్నర్ శ్రీమతి కుముదాబెన్ జోషి కస్తూర్‌బా స్త్రీ వికాస్ చికిత్సాలయంలో అవిష్కరణ భవనానికి, లలిత్ కపాడియా బాలనికేతన్‌కి శంకుస్థాపన చేస్తారు. శ్రీ అక్బర్ అలీఖాన్ అధ్యక్షత వహిస్తారు.

ఉమ్మెత్తల అవార్డుకు ఆహ్వానం

వనపర్తి, జూలై 7:

వనపర్తిలోని సాహిత్యవేదిక 1986 సంవత్సరానికి కవితాసంపుటాలపోటీ నిర్వహిస్తుంది. 1981నుండి 1986లోగా ముద్రితమైనవచన కవితా సంపుటాలను సెప్టెంబరు 30 వ తేదీలోగా రచయిత(త్రు)లు శ్రీఉమ్మెత్తల, సాహిత్యవేదిక, బ్రాహ్మణవీధి, వనపర్తి- 509103 మహబూబ్ నగర్‌జిల్లా అనే చిరునామాకు పంపాలి. ఉత్తమ కవితా సంపుటి రచయితకురూ 116, ఉమ్మెత్తల అవార్డు బహూకరిస్తాడు. రచయితలు తమతమ కవితాసంపుటాలను మూడేసి ప్రతులు పంపాలి.

ఆర్.సి. నం. టిఎన్. 9 1004/86 తేది 22 6-86

భూసేకరణల చట్టములోని సెక్షన్ 4(1) ముసాయిదా నోటిఫికేషన్

దిగువన షెడ్యూల్‌లో చెప్పబడిన భూమి అనంతపురం జిల్లా కాడిపత్రి మండలం, తలారిచెర్వు గ్రామములో వున్నటువంటిది. ప్రజోపయోగము కార్యక్రమములకు అనగా వీధులకు యిండ్ల నిర్మాణమునకుగాను పట్టా భూమిగా వున్నందున 1923 భూ సేకరణల సవరణ చట్టము క్రింద సవరింపబడ్డ 1894 భూసేకరణ 1 సెక్షను 4 (1) ప్రకారము సంబంధిత అందరికి నోటీసు ఇవ్వబడినది మరియు అంధ్ర ప్రదేశ్ గవర్నరు యందు నిమిత్తమై కాడిపత్రి మండల రెవెన్యూ అధికారి మరియు ఆయన నిర్ణయించిన, పనివారిని పదడు చట్టము సెక్షన 4(2) లో చెప్పబడ్డ అధికారులను వినియోగించుకోవలసిందిగా ఆదేశించాడు.

ఈ నోటీసుకు అవసరకరమ గుర్తించుతూ ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు పదడు చట్టము సెక్షనులో ఉపసెక్షను (4) (1) క్రింద షెడ్యూలులో నిర్దేశించబడిన, వృదాగావున్న (బంజరు) 17 లేదా నేద్యపు భూముల సేకరణకు చట్టము (5) ఎలోని అంశాలు వర్తించవని నిర్దేశించాడు.

షెడ్యూలు

జిల్లా: అనంతపురం గ్రామము: తలారిచెర్వు మండలం: కాడిపత్రి

భూమి వివరణ పల్లపు భూమి లేక మెట్ట భూమి ఇనాము లేక పోరంబోకు పీరియల్ నం. లేక సర్వేనెం.	పట్టా నెం. భుక్తదారుడి పట్టాదారు పేరు	సేకరించవలసిన స్థలము కుమారుగా ఎ. సెం.	పాగుభూమి లేక బంజరు
433 ప్రభుత్వ పంజి	ఆర్. రంగారెడ్డి	0.49	సాగుబడి
434 "	ఆర్. రంగారెడ్డి	0.23	"
435-బి "	ఆర్. రంగారెడ్డి	0.02	"
436-ఎ "	జి. పెద్ద గుర్విరెడ్డి	0.28	"
435-ఎ "	జి. పెద్ద గుర్విరెడ్డి	0.33	"
436-బి "	ఆర్. రంగారెడ్డి	0.54	"
437-ఎ ప్రభుత్వ పంజి	ఆర్. రంగారెడ్డి	0.57	"
436-బి "	కె. పెద్ద రంగారెడ్డి	0.73	"
		3.19	

(సం) బి.వి. సుబ్బారావు
కలెక్టర్

భూసేకరణల చట్టములోని సెక్షన్ 6 ముసాయిదా డిక్లరేషన్

భూసేకరణల చట్టము సెక్షను 6 క్రింద ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ఈ విధంగా తెలియజేస్తున్న దిగువ చెప్పబడిన కాడిపత్రి మండలము, తలారిచెర్వు గ్రామములో గల భూమి ప్రజోపయోగ కార్యాలకు అనగా వీధులకు యిండ్లు నిర్మాణమునకుగాను యోగ్యమైన భూములుగా వున్నవి మరియు అదే చట్టము సెక్షన 3, 7ఎ క్రింద కాడిపత్రి మండల రెవెన్యూ అధికారి భూసేకరణ అధికారిగా నియామకము జరిగింది. ఆయన పదడు చట్టం క్రింద కలెక్టరు నిధులను నిర్వహిస్తూ అదే చట్టము సెక్షను 17 లోని ఉప సెక్షను 1 క్రింద పదడు భూమి సేకరణకు అధికారము చేపట్టవలసినదిగా ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్‌చే ఆదేశితులైనారు మరియు చట్టము లోని సెక్షను (9) 1 వ ప్రకారం ఈ నోటీసు ప్రకటించబడిన 15 రోజుల తరువాత పదడు భూమిని స్వాధీన పరచుకోవలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఆదేశిస్తున్నారు. పదడు భూమికి సంబంధించిన ప్లాను కాడిపత్రి మండల రెవెన్యూ అధికారి వారి కార్యాలయములో వున్నది. ఆసక్తుల వేళలో ఎవ్వరైనా దీనిని తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: అనంతపురం గ్రామము: తలారిచెర్వు మండలము: కాడిపత్రి

భూమి వివరణ పల్లపు భూమి లేక మెట్టభూమి ఇనాం లేక పోరంబోకు పీరియల్ నెం. లేక సర్వేనెం.	పట్టా నంబరు పట్టాదారుని పేరు	భుక్తదారుని పేరు	సేకరించవలసిన స్థలము కుమారుగా	పాగుభూమి లేక బంజరు
433 ప్రభుత్వ పంజి	ఆర్. రంగారెడ్డి		0.49	సాగుబడి
434 "	ఆర్. రంగారెడ్డి		0.23	"
435-బి "	ఆర్. రంగారెడ్డి		0.02	"
436-ఎ "	జి. పెద్ద గురివిరెడ్డి		0-28	"
435-ఎ "	జి. పెద్ద గురివిరెడ్డి		0-33	"
436-బి "	ఆర్. రంగారెడ్డి		0-54	"
437-ఎ ప్రభుత్వ పంజి	ఆర్. రంగారెడ్డి		0.57	"
437-బి "	కె. పెద్ద రంగారెడ్డి		0-73	"
			3.19	

[సం] బి.వి. సుబ్బారావు
కలెక్టరు

తె.దే. పాలనలోనే త్వరిత అభివృద్ధి: మహీపాల్

ఎమ్మిగనూరు, జూలై 7:

తె.దే. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, కాని కొందరు స్వార్థపూరిత రాజకీయనాయకులు అభివృద్ధి కుంటుపడిందని అసత్య ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ మహీపాల్ రెడ్డి అన్నాడు.

ఎమ్మిగనూరులో రు. 1.50 లక్షలతో నిర్మించిన జిల్లా పరిషదున్నత పాఠశాల అదనపు గదులకు ఆయనప్రారంభోత్సవం చేశారు. మరొక 2 గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

స్థానిక ఎం. ఎల్. ఎ శ్రీ బి. వి. మోహనరెడ్డి అదనంగా నాలుగు గదులు నిర్మించాలని కోరగా మంత్రి అధికారులను ఆమేరకు ఆదేశించాడు. ప్రతివిద్యార్థి పాఠశాల ఆవరణలో ఒక్కొక్కమొక్క నాటాలని, యీ కృషిలో ఉపాధ్యాయులు సహకరించాలని మంత్రి కోరాడు.

తరువాత పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో 270 బలహీన వర్గాల గృహాలకు శంకుస్థాపన చేశారు. ఈ కాలనీ నిర్మాణానికిదాదాపు రు 2కోటి లక్షలు వ్యయమవుతాయని శ్రీ మహీపాల్‌రెడ్డి తెలిపాడు. ఈ కాలనీ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ తీసుకున్న శ్రద్ధను ఎం.ఎల్.ఎ, శ్రీ మోహన్‌రెడ్డి ప్రశంసించాడు. మార్చిలోగా యీ గృహాల నిర్మాణం పూర్తి కాగలదని ఆయన ప్రకటిస్తుండగా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని యీ ఏడాది అక్టోబర్ నాటికే పూర్తి కాగలదని హామీ యిచ్చాడు.

పట్టణంలోనే రు.3.97 లక్షలతో నిర్మించుకున్న దోభీఘాట్‌కు మంత్రి శ్రీ మహీపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశాడు. దీనివలన పట్టణంలోని 105 రజక కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుంది. ఈ పథకానికి వె.బి.త. సహకార సంస్థ రు. 50 వేలు సబ్సిడీగా అందిస్తుందని శ్రీ మోహనరెడ్డి తెలిపాడు.

తరువాత శ్రీ మహీపాల్ రెడ్డి సమితి కార్యాలయ ఆవరణలో జరిగిన సభలో ఎమ్మిగనూరు, పత్తికొండ సమితులకు చెందిన 8 గ్రామాలలోని వె.బి.త. వారికి 21 విద్యుత్తు మోటార్లు, 10 అయిలు ఇంజన్లు 15 జతల ఎడ్లు పంచిపెట్టాడు. జిల్లాలోని ప్రతిగ్రామంలోనూ తాను పర్యటించి సమస్యా పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ యిచ్చాడు.

ఎమ్మిగనూరు, కోడుమూరు, ఆదోని, పత్తికొండ నియోజక వర్గాలలోని దాదాపు 80 వేల ఎకరాలకు నీరు అందించగలగడం రాఘవేంద్రస్వామి కాలువ నిర్మాణానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎం.ఎల్.ఎ. శ్రీ మోహనరెడ్డి మంత్రిని కోరాడు.

తరువాత మంత్రి కుమ్మరి పనివారి కాంప్లెక్స్‌కు, బోడిబండ గ్రామంలో వె.బి.త. వారి గృహ సముదాయానికి ప్రారంభోత్సవం జరిపాడు. 60కుటుంబాల వారికి పోగంలోకు భూమిని పంచిపెట్టి చేశారు.

మంజూరైనకొలాయిలుఏమైపోయాయి?

ఆదోని, జూలై 7:

ఆదోని మున్సిపాలిటీగరంలో మంజూరు చేసిన కొళాయిలను వేయకుండానే, కొత్త బాటికి మంజూరు కోరటంలో కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ శ్రీ హిందుమల్ షా ప్రశ్నించాడు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వివిధ వార్డులలో అదనంగా 9 కొళాయిలకు మంజూరు కోరగా ఆయన యీ విధంగా ప్రశ్నించాడు ప్రభుత్వం కేటాయించిన కొళాయిలు వేశామని, కోటా పెంచినప్పుడు మిగిలిన వాటి విషయంలో తర్వ తీసుకుంటామని కమీషనర్ శ్రీ గిడ్డయ్య చెప్పాడు.

103 అంశాల ఎజెండాపై సుదీర్ఘ చర్చ జరిగింది. చర్చనీయాంశాలు ఎక్కువగా వున్నప్పుడు రెండు సమావేశాలు జరిపితే బాగుండేదని ఎజెండా ప్రతిలనకు పకాలంలో అందనందున యీ సమావేశం అక్రమమని శ్రీ షా విమర్శించాడు.

పాత బస్టాండులో బస్సులు రాకపోకలు ప్రారంభమైనాయని, కమిషనర్ అక్కడ బంకులు అనుమతించరాదని, ఎక్కువ దుకాణాలు నిర్మించరాదని ఎం.ఎల్.ఎ. శ్రీ రామయ్య సూచించాడు. బస్టాండు మూత పడినప్పుడు పట్టపోయిన కంట్రాక్టర్లకు పరిహారం చెల్లించే విషయం డి. ఎం. ఎ తో చర్చించాలని సభ్యులు సూచించారు.

పెండరు ప్రకారం వస్తువులు సరఫరా చేయనివారిని పెండర్లు రద్దు చేయాలని శ్రీ షా కోరాడు. మునిసిపల్ పాఠ్యపుస్తకాల నిర్వహణ లయన్స్ క్లబ్‌కు ఒప్పగించటానికి శ్రీ షా వ్యతిరేకించినా, సభ్యులలో అధిక సంఖ్యాకుల అభిప్రాయాన్ని అనుసరించి 2 సంవత్సరాలపాటు లయన్స్ క్లబ్‌కు యివ్వటానికి తీర్మానించాడు.

ప్రాథమిక పాఠశాలకు మంచినీటి సౌకర్యం కోసం రు.10 వేలు మంజూరు పాఠశాల భవనం తుల్చి వేరలపై తర్వన భర్తనకు పాగాయి. మండిగిరి ప్రాథమిక పాఠశాల అతి పురాతనమైనదని, భద్రత లేదని, పిల్లలకు ప్రమాదమని, దానిని పడగొట్టాలని వచ్చిన ప్రతిపాదనలను సభ్యులు విమర్శించాడు.

పాఠశాల వెనుక స్థలాన్ని కొన్న వ్యాపారులు కాంప్లెక్స్ నిర్మాణానికి యీ పాఠశాల ఆటంకమని భావించి నందున పడగొట్టటానికి పూనుకున్నారని పలువురు ఆరోపించారు. కౌన్సిలర్లు శ్రీ గట్టు అబ్దుల్ షుకూర్, శ్రీ జి. వి. గాడెన్న, శ్రీ హిందుమల్ షా, శ్రీమతి హనుమంతమ్మ యీ విషయంలో తమ డిసెంబరుకు సమాధానం చేయాలని కోరారు.



ఆంధ్రప్రదేశ్ ఫిలిం కౌన్సిల్ నూతన కార్యవర్గంలో కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ సి.హెచ్. గోపికృష్ణ

97 గురు వ్యాపారుల అరెస్ట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 7

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నిత్యావసర వస్తువులను పెట్రోలియం రసాయనాలను పల్లపుబజారులోకి తరలించి అమ్ముతున్న 97గురు వ్యాపారస్తులను పౌరసరఫరాల నిఘావిభాగం అరెస్టుచేసి రు 50లక్షల పైచిలుకు వస్తువులను స్వాధీనం చేసికున్నది.

పౌరసరఫరాల నిఘావిభాగం డి.ఐ.జి. శ్రీ వి.అప్పారావు ఈ విషయాన్ని తెలుపుతూ జూన్ చివారివారంలో జరిపిన మెరుపుదాడులలో వీరంతా పట్టుబడినారని చెప్పారు. కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు అక్రమంగా 6లారీలలో తరలి వస్తున్న 549 సంచులవడ్లనూ వంద క్వింటాళ్ళ బియ్యాన్ని చిత్తూరు, నెల్లూరు అనంతపురం, ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాలలో పట్టుకున్నామని ఆయన పేర్కొన్నాడు.

పర్షియన్‌లో వేదాలు ఉర్దూలో భగవద్గీత: త్వరలో దారా అనువాదం ప్రచురణ

హైదరాబాదు, జూలై 7

అంధ్రప్రదేశ్ ప్రాచ్య లిఖిత గ్రంథాలయం పరిశోధనాసంస్థ వారు త్వరలో ఉర్దూలో భగవద్గీతను పర్షియన్‌భాషలో నాలుగువేదాలనూ ప్రచురించగలరు,

షాజహాన్‌చక్రవర్తి కుమారుడు 17వ శతాబ్దికి చెందిన సంస్కృత పండితులలో ప్రముఖుడు అయిన దారాషికో వేదాలను పర్షియన్‌లోకి భగవద్గీతను ఉర్దూలోకి అనువదించారని ఆ అనువాదాలను యిప్పుడు ప్రచురించనున్నామని విద్యామంత్రి శ్రీ ఎం.కె.నాయుడు వెల్లడించాడు.

కేరళ సిపిఎంలో బహిష్కరణల పర్వం

త్రిచూర్, జూలై 7

కేరళ సి.పి.ఎం. అగ్ర నాయకులలో ఒకరైన శ్రీ ఎం. వి. రాఘవన్‌ను పార్టీ నుంచి బహిష్కరించబడటంతో పార్టీలో బయటపడ్డ విబేదాలు యింకా కొనసాగుతున్నాయి.

శ్రీ రాఘవన్ బహిష్కరణను పటాలు చేసిన దాదాపు డజనుమంది కన్నూరు జిల్లా ప్రముఖులను గతవారం పార్టీనుంచి బహిష్కరించగా త్రిచూర్ జిల్లాకుచెందిన 7 గురు ప్రముఖులను కూడా బహిష్కరించినట్లు జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీపద్మనాభన్ శుక్రవారంనాడు ప్రకటించాడు.

వ్యవసాయ బావులకు విద్యుత్తు సరఫరా

హరిజనుల ప్రయోజనం కోసం త్రవ్వించిన సామూహిక వ్యవసాయ బావులకు అత్మకూరులో 76, కోడుమూరులో 109, ఎమ్మిగనూరులో 40, అళ్లగడ్డలో 44, ఆదోనిలో 12 విద్యుత్తు అయిల్ ఇంజన్లు సరఫరా చేశారు. వీటిని ఆటవీ మంత్రి శ్రీ మహీపాల్‌రెడ్డి పంపిణీ చేశారు.

ఆదోని సమితిలోని గవిగట్టులో 4, సాంబగల్లులో 4, దొడ్డనకారి, సుల్తానాపురం, వాలిమించిలలో ఒక్కొక్కటి విద్యుత్తు యింజన్లు యిచ్చారు. వీటికి విద్యుద్బావి సరఫరా చేస్తాంది.

బలహీన వర్గాలవారికి ఒక్కొక్కటి రు. 1,32,000 ఖరీదైన 3 అల్విన్ విస్సాన్ క్యాబ్‌లు యిచ్చారు. (కం)

37 పరిశ్రమలకు కేంద్ర సబ్సిడీ

హైదరాబాదు, జూలై 7:

పారిశ్రామిక ప్రోత్సాహకర్యలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సంఘం 2వ తేదీన పరిశ్రమలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీల్‌కుమార్ అధ్యక్షతన సమావేశమయింది. 37 పరిశ్రమలకు కేంద్ర సబ్సిడీని కేటాయించాడు. మొత్తం రు. 86 లక్షలు. ఈ పరిశ్రమలలో పెద్ద మధ్య తరహాకు చెందినవి 8 వున్నాయి. వడ్డీలేని అమ్మకపు పన్ను ఋణం 82 యూనిట్లకు రూ. 320 లక్షలుగా నిర్ణయించాడు.

ప్రాంతాల వారీగా విభజన యిలా వున్నది: తెలంగాణ 25 రాయలసీమ 6 కోస్తా 6 వీటిలో 19 ఆహారం-రసాయనాలకు, 3 ఇంజనీరింగు, 2 మందుల తయారీకి, చెందినవి కాగా 5 వనరుల ప్రాతిపదిక గలవి. 8 కలగలుపుగా వున్నవి.

1985-86లో 1085 యూనిట్లకు కేంద్ర సబ్సిడీ రు 950 లక్షలు చెల్లించబడింది. 1986-87లో రు 312 లక్షలు 123 పరిశ్రమలకు విడుదల చేశారు.

అద్వానీ విమర్శ: హైకోర్టు ఖండన

న్యూఢిల్లీ, జూలై 7:

కేంద్రానికి, మిజోనేషనల్ ఫ్రంటుకు మధ్య ఇటీవల జరిగిన ఒప్పందం క్రింద రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా మిజోరంకు ప్రత్యేక హోదాను కల్పించబడిందని బి.జె.పి. అధ్యక్షుడు అద్వానీ చేసిన ఆరోపణలో నిజం లేదని హోం యాంగ శాఖ ఒక ప్రకటనలో వివరించింది.

పరిష్కారానికి దారితీసిన చర్చను రాజ్యాంగ పరిధిలో జరిగాయని ఒప్పందపు పీఠికలోనే స్పష్టం చేయబడిందనీ, భారతరాజ్యాంగానికి, సమైక్య భారత్‌కూ మిజోనేషనల్ ఫ్రంట్ కట్టుబడివుండగలదని ఫ్రంట్‌నాయకుడు శ్రీ లాల్‌డెంగా ప్రకటించారని ఈ ప్రకటన పేర్కొన్నది.

సంఘాలు - ఎన్నికలు

హైదరాబాదు, జూలై 7:

యాఖుత్‌పురం నియోజకవర్గంలోని మాదన్నపేట్ కూరగాయలమండి కార్యవర్గానికి ఈకింది వారుఎన్నికయినారు; అధ్యక్షుడు శ్రీ. బి. ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు: శ్రీ మాదవరెడ్డి. కార్యదర్శి: శ్రీ, నర్సిరెడ్డి. అదనపు కార్యదర్శి: శ్రీ. కె. రాంరెడ్డి. కోశాధికారి: శ్రీ. యమ్. రాంరెడ్డి, ప్రచార కార్యదర్శి: శ్రీ. యస్. జంగారెడ్డి. కార్యనిర్వహణాధికారి: శ్రీ జి. భీమాచారిరెడ్డి.



యాఖుత్‌పురా నియోజకవర్గంలోని మాదన్నపేట్ కూరగాయల మండి కమిటీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు.

అంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

ఫారం నెం. 2 ఎ

జి.ఓ.ఆర్. టి. నం. 217 బి (పి డబ్ల్యు) డిపార్టుమెంట్ తేది: 25-2-86

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన కరీంనగరజిల్లా జమ్మికుంట మండలం రాచపల్లి గ్రామములోవున్న భూమి ప్రకటిత కార్యాలకు అంటే 2L-7L of DBM 16 KM. 0.00 నుండి 1.050 విస్తీర్ణం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 1923 భూసేకరణ సవరణ చట్టం (1923లో 38వ చట్టం)1 ద్వారా సవరించిన విధంగా ఉండే 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1) ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరికి ఎదుట విస్తృతము ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 4వ విభాగములోని (2) ఉప విభాగము ద్వారా అర్హమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక ఉపకలెక్టర్ హుజూరాబాద్‌గారికి అయన నియోగించి, పనివారికి ఇందుమూలముగా ఆదేశాలిస్తున్నారు.

(ఎ)ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉప విభాగంక్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ప్రత్యేక ఉపకలెక్టరుగా హుజూరాబాద్‌గారిని ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలముగా నియమిస్తున్నారు.

(బి) ఆ చట్టంలోని 17వ విభాగములోని (4)వ ఉప విభాగము క్రింద ఈ విషయంలో సత్వరమే తర్వ తీసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయమునకు వర్తించరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: కరీంనగర్ మండలము: జమ్మికుంట గ్రామము: రాచపల్లి

భూమి యొక్క వివరము మాగాణి/ మెట్ట/తరి, ఖుష్కి	సర్వే నెంబరు	పట్టాదారు/అనుభవదారు	విస్తీర్ణం	సాగుభూమి లేక/బంజరు భూమి
1	2	3	4	5
ఖుష్కి	219	కె. శ్రీరాంరెడ్డి	0 24	సాగు భూమి
పట్టా ఖుష్కి	220	కె. తిరుపతిరెడ్డి, గంజిలక్ష్మారెడ్డి క. గోపాల్, అయిన శంకరయ్య, గండి రామస్వామి, వ. చంద్రారెడ్డి	0_14	సాగు భూమి
" "	217	కె. పెద్ది నర్సింహారెడ్డి. చిన్న నర్సింహారెడ్డి, కె. చంద్రారెడ్డి బొద్దినిన్న చేరాలు, చిన్ననర్సింహారెడ్డి కె.నారాయణరెడ్డి, కె.మహేందర్‌రెడ్డి మొటలసత్తయ్య, మర్రిపల్లిపోచయ్య మంగల పోచయ్య, మంగలరామయ్య ర్యాపాల లక్ష్మయ్య, మంటుమలయ్య	0_15	"
" "	275	కె. తిరుపతిరెడ్డి, బార్ల లింగయ్య కర్రెసాయిలు, S/o బార్లకొమరయ్య రామయ్య, ఒదేలు, గట్టయ్య ఉమ్మనేనిగోపాలు, ముత్తంచంద్రయ్య వ. సింగయ్య. ముత్తం దుర్గయ్య వ, రాజమల్లు, డి, గుడులింగు, వ, చిన్నసామ్మయ్య, చెంబు కొమరయ్య, వ. వీరం, మ మిడి గట్టయ్య, మామిడి స్యామి	0_27	"
" "	276	మాదకుల ఒదేలు కొమరయ్య గంజి గోపాల్, లింగయ్య,కమలమ్మ భర్త లింగయ్య, రాయసమ్మయ్య, వ. రాయలింగు, వీరమల్లు, రామస్వామి, అరెల్ల నల్లరామయ్య అయిలయ్య	0_33	"
" "	269	బార్లకొమరయ్య. ఎక్క-అళయ్య, అరెల్ల రాంచంద్రం, కంచెర్ల చేరాలు, వ. ఆగయ్య, కంచర్ల లింగయ్య ఎక్క రాజయ్య	0_04	"
" "	270	మేటులరాజయ్య, చెర్నకొమరయ్య, లింగయ్య, పోచమ్మ, భర్త రామయ్య మారెల్ల మల్లయ్య, వ. కొమరయ్య, గట్టయ్య, బాలపల్లిపోచాలు, వ.చంద్రు కంచెర్ల మల్లయ్య, ఒదేలు, అరెల్ల రాయమల్లు, వ: మల్లయ్య, బార్ల చిన్నరాజయ్య, కాల్లపల్లి రాయమల్లు వ, చంద్రయ్య	0_24	"
" "	296	మోతురి బాలకొమరయ్య, రాజేరం వ. మల్లయ్య, చిన్నరాజయ్య, మచ్చయ్య, శంకరి, అరెల్లకనకయ్య అరెల్ల పైనరాములు రాజయ్య, లింగయ్య	0_11	"
" "	216	కె. పెద్దనర్సింహారెడ్డి,నారాయణరెడ్డి కె, చిన్ననర్సింహారెడ్డి. జగన్నాథరెడ్డి, వెంకట్‌రెడ్డి. వ. నర్సింహారెడ్డి కె. పుల్లారెడ్డి, వ. నారాయణరెడ్డి. కె,రహోత్తమరెడ్డి, మర్రిపల్లిపోచయ్య, చీరగుంట బాలయ్య, చుంచి వీరం, మేటుల సత్తయ్య, ఉమ్మనేనిమల్లయ్య వ. కొమరయ్య, ఉమ్మనేని గోపాల్	0_13	"
" "	297	కనుకురాజయ్య, రాజిరెడ్డి. రాజయ్య, మల్లయ్య, కలారిరామయ్య శ్రీనివాస్‌రెడ్డి, కనుకుల చంద్రయ్య కె. సంజీవరెడ్డి, వ. మల్లారెడ్డి, కె. అనంతరెడ్డి, వ. రాజిరెడ్డి	0_07	"

మొత్తము 4_09 ఎకరములు

స్పెషల్ డిప్యూటి కలెక్టర్
యల్. ఎ. యూనిట్ హుజూరాబాద్

తెలుగు సమాచారం CIPR No. 2151/Ad.1/12/86

ఎక్కడున్నా వచ్చేస్తా! ఎన్నికైన కౌన్సిలరా!

హైదరాబాద్, జూలై 1:

ఎన్నికలు జరిగి నాలుగు నెలలు అయినా మా బంజారాహిల్స్ నుండి ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్‌గాడు ఇంతవరకు నియోజక వర్గంలో వున్న మురికివాడ సమస్యల గురించి, ఇక్కడి ప్రజలను కలవడంలేదని బంజారాహిల్స్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ జి. ఎస్. రత్నం తెలిపాడు.

ఈ బంజారాహిల్స్ నందు పొద్ద పెద్ద మేడం ప్రక్కన ఎన్నో మురికివాడలలో సరైన సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. చెత్తను మురికి కాలువలు శుభ్రపరచుటకు మున్సిపల్ వారు రావడం లేదు. వీటి వలన ప్రజలు ఎన్నో రోగాలకు గురి అవుతున్నారు. అక్కడ ప్రభుత్వ వైద్యశాల లేదు. తమ పిల్లలకు చదువుకొనుటకు ఉన్నత విద్యాలయాలు లేక ఇతర చోటకు వంపడము జరుగుతున్నది. ఈ వాడలయందు కమ్యూనిటీ హాలులేక చాలా బాధిస్తున్నామని ఆయన ప్రకటనలో తెలిపాడు.

వైర్లేజ్ లేక మురికివీడు అంతయు రోడ్లపై పాడుతోంది. మరుగుదొడ్లు లేక ప్రజలు నడిచే దారినే మరుగుదొడ్డిగా ఉపయోగిస్తున్నారు. బస్తీల యందు నరి అయిన వీధి దీపాలు లేక రాత్రిపూట యిండ్లకు చేరేటందుకు చాలా భయపడుతున్నారు. వీటి సమస్యతో ప్రతిదినము తమ బిందెలు తీసుకొని మేడంవారి వద్దకు వెళ్ళడం జరుగుతున్నది. ప్రతి మురికివాడలవారికి ఇండ్లస్థలాలు తొందరగా యివ్వించవలసిన కోరుతున్నామని ఆయన విజ్ఞప్తి జేశారు.

ఇండియన్ మెడిసిన్ మాజీ డైరెక్టరు మృతికి సంతాపం

హైదరాబాద్, జూలై 1:

రాష్ట్రంలో ఆయుర్వేద వైద్యుల సంక్షేమానికి విశేషకృషి సల్పిన, భారతీయ వైద్య శేహోమియోపతిశాఖ మాజీ డైరెక్టరు స్వర్గీయ శ్రీ బి.ఎల్.నరింహులు మృతికి ఇండియన్ మెడిసిన్ అకాడమీ సంతాపసభ జరిపింది. డా. కె.సత్యనారాయణస్వామి స్వర్గీయనరింహులు సేవలను కొనియాడారు.

సెటిల్‌మెంట్ ఆఫీస్ టి.ఎన్.జి.ఓ. కొత్త కార్యవర్గం

హైదరాబాద్, జూలై 1:

సెటిల్‌మెంటు, లాండ్ రికార్డుల డైరెక్టరు కార్యాలయాల టి.ఎన్.జి.ఓ. సంఘంకొత్త కార్యవర్గం, ప్రెసిడెంట్ శ్రీ సయ్యద్దిన్, వైస్ ప్రెసిడెంటులు, శ్రీ పి. విశ్వనాథన్, శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, సెక్రటరీ శ్రీ కె. వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీలు శ్రీ సయ్యద్ హాబీర్, సయ్యద్ అబ్దుల్ ఖలీల్ కోశాధికారి : శ్రీ అమాదుల్లా ఖాన్

సౌకర్యాలు లేని రాయదుర్గం లైబ్రరీ

రాయదుర్గం, జూలై 1:

స్థానిక జిల్లా గ్రంథాలయంలో సౌకర్యాలు కొరవడినాయని ప్రజలు విమర్శిస్తున్నారు.

ఈ గ్రంథాలయంలో పత్రికల విభాగం మాత్రమే పనిచేస్తోందని, పుస్తకాల విభాగం ఎప్పుడూ శాశంచేసే వుంటుందని వారు ఆరోపిస్తున్నారు.

గత లైబ్రరేరియన్ తిరుపతికి బదిలీ అయిమూడు నెలలు కావస్తున్నా కొత్త వారిని నియమించక పోవటమే దానికి కారణం. రికార్డు అసిస్టెంటు కూడా శలవులో వున్నాడు. దీనికి తోడు తగినంత ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం కూడా లేవు.

ఈ గ్రంథాలయాన్ని విశాలంచేసి, తగిన సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

విశ్వసాహితిరజతోత్సవాలు

హైదరాబాద్, జూలై 7

విశ్వసాహితి రజతోత్సవాలు ఆగస్టు 16, 17 తేదీలలో జరుగుతాయి. ఈ ఉత్సవాల సందర్భంగా ఒకరోజు పూర్తిగా కవితోత్సవం ఏర్పాటైంది. ఆంధ్రప్రదేశ్ నుంచి అనేక మంది కవులు ఈ ఉత్సవాలలో పాల్గొంటారు. పుస్తక ప్రదర్శన కొత్తపుస్తకాల ఆవిష్కరణకూడా జరుగుతాయి.

కవితలపోటీలు

విశ్వసాహితి ఆధ్వర్యంలో కవిత పోటీలు జరుగును. కవిత వచన కవితగా 20 పంక్తులు మించరాదు. ఇతివృత్తం ఏదైనా సరే కవితలు జూలై 10 వ తారీకులోగా విశ్వసాహితి కార్యాలయానికి అందాలి. ప్రతి కవితతో రూ॥ 3. ప్రవేశ రుసుము కూడా ఉండాలి. ఒక రచయిత 3 కవితలదాకా పంపవచ్చు. జూలై 15 వ తేదిన, స్థానం నరసింహారావు కళావేదికలో సంగం టాకీస్, అశోక్‌నగర్ రోడ్, హైదరాబాద్ లో కవిసమ్మేళన సభ జరుగును. పోటీలో పాల్గొనే వారందరు కూడ సభకు రమ్మని మనవి. ఆ సభలో కవిసమ్మేళనం బహుమతి ప్రధానం కూడా జరుగును. ఉత్తమ కవితలకు బహుమతులు రూ. 50, 30, 20. నగరం బైటవుండేవారు పోటికి తమరచన పంపిన సభకు రాలేని పక్షంలో వారికవితలు కవిసమ్మేళనంలో చదవబడును.



రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ కృష్ణారెడ్డి "కాంగ్రెస్ సందేశయాత్రా పతాకా"న్ని నల్గొండజిల్లా కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ చెకిలం శ్రీనివాసరావుకు అందజేస్తున్న దృశ్యం.

తె.దే. పాలనలో తారస్థాయికి చేరిన రాజకీయ అవినీతి: లక్ష్మణ్ విమర్శ

గుంటూరు, జూలై 7 :

తెలుగుదేశం పాలనలో రాజకీయ అవినీతి తారస్థాయికి చేరుకుందని రాష్ట్ర బి.జె.పి. కార్యవర్గ సమావేశాల సందర్భంగా ఇక్కడ ఏర్పాటయిన బహిరంగ సభలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ బంగారు లక్ష్మణ్ విమర్శించారు. తెలుగు దేశం వారు పార్టీ డైరీలలో అధికారులకు వ్యతిరేకంగా రిపోర్టులు రాస్తూ వారిని బెదిరిస్తున్నారని, పార్టీ డైరీలను అవినీతికి లైసెన్సులుగా ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు.

పెన్నఅహోబిలం ప్రాజెక్టు పెండర్ల కుంభకోణాన్ని తాను బయటపెడితే పడవున్నట్టం దావా వేస్తామని ప్రకటనలు గుప్పించిన తెలుగుదేశం ఎమ్మెల్యేలపై లోకాయుక్త ద్వారా విచారణ జరిపించాలని శ్రీ లక్ష్మణ్ డిమాండు చేశారు. తెలుగుదేశం ఎమ్మెల్యేలు ప్రభుత్వాదాయం పెంచేందుకు పలు పథకం చేపట్టి ప్రజలలో సారా వ్యతిరేక ఉద్యమాన్ని రగిలించారని, ఆరోగ్యదశలో రాష్ట్రప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు.

దేశసమైక్యతానినాదంతో అధికారంలోకి వచ్చిన శ్రీ రాజీవ్‌గాంధీ పరిపాలనలో పంజాబులో ఉగ్రవాదులు రాజ్యమేలుతున్నారని శ్రీ లక్ష్మణ్ అన్నారు. దేశ ఆర్థిక విధానాలు తిరోగమన దిశలో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. మన రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అనేదే లేదని వ్యాఖ్యానించారు. ఆపార్టీ పేరుతో కొన్నిముఠాలు పని చేస్తున్నాయన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అమలుపరుస్తోందని పార్లమెంటు సభ్యుడు శ్రీ సి.జంగారెడ్డి ఆరోపించారు. క్రాంతిపథం గొట్టపువావుల తవ్వకం పనులలో పెద్దఎత్తున ప్రజాధనం దుర్వినియోగమవుతోందన్నారు. తెలుగుదేశం ఎమ్మెల్యేలు అవినీతి మరుతోందన్నారు.

కాంగ్రెసు పంథాలోనే వ్యవహరిస్తూ అడుగడుగునా వారు చేసిన తప్పులనే తానూ చేస్తున్నారని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకయ్యనాయుడు విమర్శించారు. ప్రజాసమస్యల విషయంలో మౌలిక సూత్రాలను సరకుగొనకుండా ముఖ్యమంత్రి బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అధికారుల ద్వారానే పరిపాలన సాగించాలనేది శ్రీ రామారావు ఆశయమన్నారు.

రాష్ట్రంపట్ల కేంద్రం ప్రదర్శించే సవతితల్లి ప్రేమకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ప్రారంభించడానికి ఎన్‌టిఆర్ వెనుకాడటం దురదృష్టకరమని శ్రీ నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ తప్పిదాలవల్ల కాంగ్రెస్ తిరిగి బలపడకుండా తమ పార్టీని ద్వితీయశక్తిగా రూపొందించగలమన్నారు.

పాలుగొన్నారు పార్టీ శాసన సభ్యులు, నాయకులు మాట్లాడారు.

రాజధాని శివార్లలో పెచ్చరిల్లిన దోపిడీలు

హైదరాబాదు, జూలై 7:

నగర శివారు ప్రాంతంలో దొంగతనాలు దోపిడీలు తరచుగా జరుగుతున్నాయి. వీటిని అరికట్టటంలో రంగారెడ్డిజిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమైందని చెప్పక తప్పదు. దొంగలు కేవలం డబ్బు దోచుకునేదేకాక ప్రాణాలను సైతం నిర్దాక్షిణ్యంగా బలిగొంటున్నారు. నగరపొలిమేర ప్రాంతంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న కాలనీల్లో అధిక భాగం ఈ దోపిడీలు జరుగుతున్నాయి. నగర శివార్లలో ఇటీవల బందిపోట్ల దోపిడీలు జరిగి 24 గంటలైనా కాకముందే దోపిడీలు జరగటం శివార్లలోని ప్రజలను భయభ్రాంతుల్ని చేస్తోంది. ఈ ప్రాంతంలో బందిపోట్లు చేలికందినది దోచుకొని తమ పనులను కేవలం నిమిషాల్లో ముగించుకొని పారిపోయిన సంఘటనలు కోకొల్లలు. నగర పొలిమేర ప్రాంతంలో పోలీసు గస్తీ దళం ఉన్నప్పటికీ బందిపోటు దొంగల ముఠాలకు మాత్రం అవి ఏమంత అడ్డుగా ఉన్నట్లు అనిపించుటలేదు. పోలీసు గస్తీ దళం జీపు దాటిపోయిన తరువాత బందిపోటు దొంగల ముఠాలు విజృంభించి, వారి పనులను యథావిధిగా చేసుకొని పోవుచున్నారని కుకట్‌పల్లి కాలనీకి చెందిన ఒకరు చెప్పారు. నగర శివారుల్లోని గుళ్ళ పోచంపల్లిలో బందిపోటు దొంగలు ఇటీవల దాడుణంగా హత్య చేసి ఇంట్లో చిందరవందర చేసి దోచుకుపోయిన సంఘటన పాఠకులకు విదితమే. దీని ప్రభావం శివార్లలోని ప్రజలు అధిక భాగం భయభ్రాంతులై, రోజుల వంతులవారీగా వారి ప్రాంతాలను రక్షణదళం ఏర్పాటు చేసుకొన్నారు. ఈ ప్రాంతంలో నివసించేవారికి ఆత్మరక్షణకొరకై తుపాకుల లైసెన్సులు ఇచ్చి ప్రతి శివారు ప్రాంతంలో ఒక హోమ్‌గార్డును నియమించి ఆ ప్రాంతంవారి అభిస్థయిర్యం దెబ్బతినకుండా నగర పౌర సంబంధ రక్షణదళ సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం కృషిచేయాలని వనస్థలిపురం కాలనీకి చెందిన శ్రీ కె. సత్యనారాయణ చెప్పారు. ఇదివరకు దొంగతనాలు జరిగిన తీరు పరిశీలిస్తే ఆత్మరక్షణకొరకు తుపాకుల లైసెన్సులు కల్గివున్న వ్యక్తుల ఇంటిలో దొంగతనాలు జరిగిన సంఘటనలు బహు అరుదు. ఇట్టి పరిస్థితుల్లో శివారు ప్రాంతంలోనివారికి బందిపోటు దొంగలబెడద నుండి కాపాడుకోవలసిన ప్రభుత్వం తుపాకి లైసెన్సులు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని కొంతమంది శివారు ప్రాంతంలోని వారు చెప్పారు. శివారు ప్రాంతంలోని పుట్టగొడుగుల్లా వెలుస్తున్న కాలనీ ప్రజల ప్రయోజనసంరక్షణార్థం ఈ ప్రాంతంలో పోలీసుల గస్తీ ఉధృతం చేయాలి. ఇక్కడ అధికంగా పోలీసులు మఫ్టీ దుస్తులలో కూడ సంచరించి అక్కడ నివసించే ప్రజలలో సహకరించి అనుమానాస్పదమైన వ్యక్తులను నిర్దారించాలి. నగరశివారుల్లోని ప్రజల ప్రాణాలు కాపాడుకునేందుకు బందిపోటు దొంగలను పట్టుకోవటంలో రాజకీయ ప్రమేయం లేకుండా కృషి చేయవలసిన అవసరం పోలీసు ఉన్నతాధికారులమీదవున్నది.

(రం)

రైతులచేమిగులు భూమి ఆక్రమణ

సిద్దిపేట, జూలై : 6

కొంపాక మండలం అంకిరెడ్డి పల్లి గ్రామంలో తనఆధ్వర్యంలో 140 మంది రైతులు ఒక భూస్వామికి చెందిన 46 ఎకరాల మిగులు భూమిని ఆక్రమించినట్లు మండల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ టి. సంజీవ రెడ్డి ప్రకటించారు.

ఆ భూమిని దున్ని వారు జొన్న పంట వేశారు. ఈ భూమిని రెండేళ్ల నుండి నిరు పేదలకు పంచకుండా పరిశ్రమలకు కేటాయించినందుకు నిరసనగా, తాము యీ ఆక్రమణ జరిపామని రైతులకు వెంటనే పట్టాలు యివ్వించవలసినదిగా శ్రీ సంజీవరెడ్డి దామ్మాట శాసన సభ్యుడు శ్రీ రామచంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు.

సిద్దిపేట మండలంలోని వెంకటాపూర్‌లో భూమి తగాదా సందర్భంగా శ్రీ వెంటరెడ్డిపై ఎర్రజొన్నయ్య 10 మందితో కలసి కర్రలతో దాడిచేశారని, వారిని అరెస్టు చేశామని సిద్దిపేట రూరల్ సబ్‌ఇన్స్‌పెక్టర్ బి.ఎస్. రావు చెప్పారు.

నిజాంసాగర్ అభివృద్ధికి ప్రభుత్వం ముగ్గురు శాసన సభ్యులతో ఏర్పాటు చేసిన సంఘం భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తికి తాత్కాలిక నివేదిక అందజేస్తున్న దృశ్యం.

మలయాళ చిత్రం "చిదంబరం"

పేనోరమా 86 ఉత్సవంలో ప్రారంభ చిత్రంగా కాంతిదియేటరులో ప్రదర్శించబడిన 'చిదంబరం' మలయాళ భాషా చిత్రం.

కేరళలో అటవీ ప్రాంతంలో ఒక ప్రభుత్వ క్షేత్రానికి అధికారి శంకరన్, అక్కడ పనిచేసే కార్మికుడు మునియాండితో అతనికి బాగా సాన్నిహిత్యం వున్నది. మునియాండి ఒక తమిళ యువతిని పెండ్లి చేసుకుని భార్యతో తిరిగి వచ్చాడు. ఆమెకు చాలా సిగ్గు, భయం, శంకరన్ ఆమెకు ఒకరోజు అంగ్లంలో కవరుపై అడ్రసు వ్రాసియిస్తాడు. ఆ పరిచయంతో ఆమెకు భయం, బెదురు తగ్గాయి.

పై అధికారి తాకబ్ చాలా కరకు మనిషి. అతను మునియాండి నైట్ డ్యూటీ వేస్తాడు. మునియాండి డ్యూటీలో వుండగా రాత్రివేళ తాకబ్ మోటారు సైకిల్‌పై మునియాండి ఇంటి వైపుగా అమమానించిన మునియాండి ఖంగారుగా పరుగెత్తి కొచ్చి తలుపు బాదాడు. దీపక్లో చాటునుంచి శంకరన్ పరుగెత్తి పోవడం చూశాడు.

మరునాడు మునియాండి శవం రైల్వేగేటు వుండటం అంతా చూశాడు. భార్య శివకామి ఏమయిందో ఎవరికీ తెలియదు. అ ఘోరం కళ్లారా చూసిన కమీషనర్ శ్రీ అహ్మద్‌కాంతో వెళ్ల శంకరన్ తన తప్పు తెలుసుకుని మన్నించారు.

రు. 2 కోట్ల హషీస్ పట్టివేత

న్యూఢిల్లీ, జూలై 7:

అంతర్జాతీయ మార్కెట్‌లో రు. 2 కోట్ల విలువ 302 కె. జి. ల హషీస్‌ను ఢిల్లీ పోలీసులు పట్టుకున్నారని, ఈ సందర్భంగా జగ్‌తార్ సింగ్ అనేహర్యానా వాస్తవ్యుణ్ణి అరెస్టు చేశారని డిప్యూటీ కమీషనర్ శ్రీ అహ్మద్‌కాంతో వెల్లడించారు.

నేడే చూడండి! నేడే చూడండి!

గమనిక : ఈ చిత్రంపై ప్రత్యేక రేడియో కార్యక్రమాన్ని ఈ రోజు ఉదయం వివిధ భారతి వాణిజ్య ప్రసార విభాగంనుండి విని ఆనందించగలరు.

ప్రేక్షకులకు ముఖ్యగమనిక

పురజనుల కోరికపై రామకృష్ణ 70 ఎంఎంలో

ఉదయం 11 గంటల ఆటలు ప్రదర్శించబడును.

సంధ్యామూవీస్ బయర్కృష్ణ సమర్పణ రామకృష్ణ సినీ స్టూడియోస్

అనసూయమ్మ గారి అల్లుడు

రామకృష్ణ సినీ స్టూడియోస్ నిర్మాణం

కథ, మాటలు, పాటలు, దర్శకత్వం, నిర్మాత నందమూరి హరికృష్ణ

ఎ.కోదండరామిరెడ్డి

సంగీతం సత్యం

తారకరామ హైదరాబాద్ 2-15 | మనోహర్ సికింద్రాబాద్ 6.00 | మీరాడిలక్స్ కైరతాబాద్ 9-00 | శోభన బాలానగర్

సురేష్ సీతాఫల్‌మండి 3-00 | శీష్‌మహల్ అమీర్‌పేట 6-45 | శ్రీరమణ అంబర్‌పేట 9-45

కోణార్క్ దిల్‌సుఖ్‌నగర్ 3.00 6-45 9.45

మేనక లాల్‌దర్వాజ 2-15 6-00 9-00 | జ్యోతి రామచంద్రాపురం రోజు 3 ఆటలు

రామయ్య చిత్రమందిర్ వరంగల్ | అశోక్ హన్మకొండ | కిన్నెరసాని ఖమ్మం

శకుంతల మిర్యాలగూడ | నటరాజ్ విశాఖపట్నం

అడ్వాన్స్ బుకింగ్ : తారకరామ థియేటరులో ప్రతిరోజు ఉదయం ఉ. 11 గం. నుండి మ. 12 గం. వరకు & సా. 4 గం. నుండి 5 గం. వరకు, ఇవ్వబడును.

హెచ్చరిక : ఈ చిత్రమునై పూర్తి వీడియో హక్కులన్నియు నిర్మాతలవే.

ఈ చిత్రమును ఎవరైనా ఎక్కడైనా వీడియోలలో ప్రదర్శించిన ఎడల వారు సెక్షన్ 52 ఎ 64 ప్రకారం క్రిమినల్‌గా శిక్షింపబడుదురు. — రామకృష్ణ రిలీజు

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

త్వరలో ప్రారంభం!

డా. కొత్త రవీందబాబు

సరికొత్త సీరియల్

సంకెళ్ళెవరికి?

(1)

విజయవంతమైన 3వ వారం!

"ఆదిదంపతులు" ప్రత్యేక బహుమతి !!

సంధ్య 35ఎంఎంలో "ఆది దంపతులు" ప్రేక్షకులకు ప్రతి ఆదివారంతో అంతమయ్యే వారములోని టిక్కెట్ల నుండి డ్రా తీసి ఆ డ్రాలో గెలుపొందిన టిక్కెట్టు గల ప్రేక్షకులకు ప్రఖ్యాత దర్శకులు, దర్శకరత్న శ్రీ దాసరి నారాయణరావు గారిచే జత "పంగారు గాజులు" బహుమతి ప్రదానము చేయబడును. ఈ డ్రా ప్రతివారం జరుగును ప్రేక్షకులు తమ టిక్కెట్ కౌంటర్లు జాగ్రత్త చేసుకొనగలరు.

ఆదిదంపతులు

సంధ్య 35 ఎంఎం ఎ/సి హైదరాబాద్ 2-15 6-00 9-00 | ప్రశాంత్ ఎ/సి సికింద్రాబాద్ ఉదయం 11-30 గం.లకు

సీతారామ సుందర్ ఎ/సి వరంగల్లు | దుర్గారాజ్ కళామందిర్ ఎ/సి ఖమ్మం | జగిత్యాల

రేపటి నుండి నటరాజ్ మిర్యాలగూడ

—సీలిడు పిరింట్

10-7-86 గురువారంబ్రహ్మాండమైనవిడుదల

ఉదయం ఆటతో ప్రారంభం

జాతీయ ఉత్తమ నటి బహుమతి విజేత "సుహాసినీ" మరొక మరపురాని పాత్రలో నటించిన కుటుంబ కథా చిత్రం

మురళీమోహన్ సమర్పించే జయభేరి ఆర్ట్ ప్రొడక్షన్స్



కర్పూరదీపం

గురువారం నుండి ఆదివారం వరకు రోజు 4 ఆటలు

దీపక్ ఎ/సి హైదరాబాద్ | చిత్రాణి సికింద్రాబాద్ | మీరా ఎ/సి-కైరతాబాద్ | సత్యం అమీర్‌పేట

తిరుమల 70 ఎంఎం ఎ/సి (దాదర్‌ఘాట్) | శ్రీదేవి ఎ/సి చిలకలగూడా | నవరంగ్ ఎ/సి జాంబాగ్ (వారమంతా రోజు 4ఆటలు)

11 వ తేదీ శుక్రవారం నుండి మేనక ఎ/సి లాల్‌దర్వాజా

రామా టాకీస్ వరంగల్ | శ్రీదేవి హనుమకొండ

??? ఖమ్మం

—చిత్రమా పిలింస్ రిలీజ్